
శుక్రవారం 8 మే 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




మహానాడు నిర్వహణకు

## 19 కమిటీలు

సమన్వయ కన్వీనర్‌గా లోకేష్

- వివరాలు 10 లో..





బెంచ్ మార్క్ సెట్ చేసేలా

# ఏపీ అభివృద్ధి

- రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ... వారానికో శంకుస్థాపన
- వేగంగా పని... అంతే వేగంగా అభివృద్ధి లక్ష్యం
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగనే కాకూడదు
- పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... డెలివరీ అంతే ముఖ్యం

2

- వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరత అధిగమించొచ్చు
- జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి..
- కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా... ఇప్పుడు ఆ సంస్థనే తెచ్చాం
- జిల్లా కలెక్టర్ల 7వ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

నేను కాదు...

## మనం!



- క్షేత్రస్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి
- సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం
- టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం
- 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

4

100 శాతం కృషి...

## 100 శాతం ఫలితాలు!

- 23 నెలల్లో ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివరించిన సీఎం చంద్రబాబు

3



# సీఎంకి స్టాండింగ్ ఓవేషన్

*బిజినెస్ రిఫార్మర్ అవార్డు సాధించిన చంద్రబాబుకు కలెక్టర్ల శుభాకాంక్షలు*

4



పెట్టుబడుల ఆకర్షణతో


## అభివృద్ధి బాటలు

9

- 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర విజన్ సాకారం
- సానుకూల దృక్పథంతో ముందుకుసాగాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎస్ సాయిప్రసాద్

## బెస్ట్ ప్రాక్టీసెస్‌కు ప్రాధాన్యం!

- కలెక్టర్లు అమలు చేసిన ఉత్తమ విధానాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు
- పాలనలో కొత్త పంథాకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- 9 బెస్ట్ విధానాలను అమలు చేసే బాధ్యతను 10మంది కలెక్టర్లకు అప్పగింత



- వివరాలు 6 లో..

## సింగపూర్ మోడల్‌తో అత్యుత్తమ పౌరసేవలు

- 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- జిల్లాల సమగ్రపాలన, రియల్‌టైమ్ మానిటరింగ్,
- ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం
- కలెక్టర్ల సదస్సులో మంత్రి సత్యకుమార్



- వివరాలు 8 లో..


## ప్రజలకు మెరుగైన జీవనం..

- ప్రతి పైసా వారి కోసమే ఖర్చు
- లోపాలు సరిచేసుకుంటూ ఆదాయం పెంచుకోవాలి
- డిజిటల్ ఇన్‌ఫ్రాను వినియోగించుకోవాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి పయ్యావుల



- వివరాలు 9 లో..

## సైడ్‌లెట్స్



*గత పాలకులనుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి. 94 కేంద్ర పథకాలనుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. రూ.1.3 లక్షల కోట్ల చెల్లించాల్సిన బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు.*

*టీం ఏపీ స్పిరిట్‌తోనే బిజినెస్ రిఫార్మర్ అవార్డు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి ఉద్యోగులు, మంత్రులకు ఈఅవార్డు అంకితం.*

*వెల్ఫేర్, డెవలప్మెంట్, వెల్త్ క్రియేషన్ (డబ్ల్యు.డి.డబ్ల్యుసి) అనేది ఓ సైకిల్. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.*

*రాష్ట్రంల పెట్టుబడులు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయి.. రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను డ్రైవ్ చేయడం ఒకప్పుడు గర్వంగా భావించేవాళ్లం. నా కాలేజ్ రోజుల్లో కూడా ఎన్‌ఫీల్డ్ నడపడం ఎంతో గొప్పగా ఫీల్ అయ్యేవాళ్లం.. అలాంటి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థను ఇప్పుడు ఏపీకి తీసుకొచ్చాం.*

*బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" పురస్కారం మనందరి సమిష్టి కృషికి వచ్చిన గుర్తింపు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు... ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ.*

*విశాఖపట్నం, అమరావతి, తిరుపతిని కేంద్రాలుగా చేసుకుని మూడు రీజియన్ల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. కేంద్రంతో సమన్వయం సాధిస్తూ దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది.*

*సీఎస్ స్థాయినుంచి గ్రామ స్థాయివరకు అందరూసమష్టిగా పనిచేయాలి. మంత్రినుంచి లాస్ట్ మైల్‌లో ఉన్న ప్రజా ప్రతినిధి వరకు ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీతనంతో ఉండాలి. ప్రజా సమస్యలు 100 శాతం పరిష్కారం కావాల్సిందే.*

*విద్యా రంగంలో మార్పులు తెచ్చాం. పదవ తరగతిలో ఫలితాలు బాగావస్తే -రాజకీయ నాయకులు క్రెడిట్ తీసుకుంటారు. కానీ రియల్ హీరోస్ అయిన స్టూడెంట్స్ ఫోటోలతో ప్రకటనలు ఇచ్చాం. కార్పొరేట్ సెక్టార్ చేసే పనిని ప్రభుత్వం చేసింది. దేశంలోనే ఇదొక నూతన ఒరవడి.*






## బెంచ్ మార్క్ సెట్ చేసేలా

# ఏపీ అభివృద్ధి

- రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ... వారానికో శంకుస్థాపన
- వేగంగా పని... అంతే వేగంగా అభివృద్ధి లక్ష్యం
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగనే కాకూడదు
- పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... డెలివరీ అంతే ముఖ్యం
- వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరత అధిగమించొచ్చు
- జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి..
- కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా... ఇప్పుడు ఆ సంస్థనే తెచ్చాం
- జిల్లా కలెక్టర్ల 7వ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): అభివృద్ధి సహా వివిధ రంగాల్లో బెంచ్ మార్క్ సెట్ చేసేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడుకునేవారో... ఇప్పుడేం మాట్లాడుకుంటున్నారో ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామస్థాయి ఉద్యోగులను మోటివేట్ చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లే తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో రెండు రోజులపాటుజరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గత పాలకులనుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాలనుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. రూ.1.3 లక్షల కోట్ల బిల్లులు గత పాలకులు మనపై రుద్దారు. గత పాలకుల నిర్వాకంవల్ల రాష్ట్రం గుంతలు పడిన రోడ్లతో విధ్వంసమైంది. అందరి సహకారంతో అలాంటి పరిస్థితినుంచి గట్టెక్కి... వ్యవస్థలను గాడిలో పెట్టగలిగాం. ప్రజా ప్రతినిధులు- అధికారుల కలయికే ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత. ఇప్పుడు సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తున్నాం. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. ప్రజల సంతృప్తిస్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### డబ్ల్యు-డి-డబ్ల్యుసీ.. ఇదో సైకిల్

"అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజలనుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. మంత్రులనుంచి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధి, ఉద్యోగి వరకూ అంతా బాధ్యతగా ఉండాలి. వచ్చిన ఫిర్యాదులు వందశాతం పరిష్కారం కావాల్సిందే. ఆర్థికేతర ఫిర్యాదులను పరిష్కరించకుండా.. కొందరు పైకి కిందకు ఫైళ్లు తిప్పుతున్నారు. వాటిని తక్షణం పరిష్కరించాలి. ఆర్థికపరమైన ఫిర్యాదుల గురించి కూడా విచారణ చేసి సరైన వాటిని పరిష్కరించాలి. 2027 మార్చి నాటికల్లా రెవెన్యూ రికార్డులు పూర్తిగా ప్రక్షాళన కావాలి. సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచనలు చేస్తే సుపరిపాలన అందించినట్టే. డబ్బులు లేవనడం కాదు... సంపద సృష్టికి పని చేయాలి, చేద్దాం. వెల్ఫేర్, డెవలప్మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఓ సైకిల్. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో భద్రత, భరోసా కల్పించాం. పీ-4తో ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం. 26 కొత్త పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ అంటే నమ్మకాన్ని కల్పించాం. కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేయడాన్ని గొప్పగా ఫీలయ్యేవాళ్లం. అలాంటి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థను ఏపీకి తెచ్చాం. రూ.23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షలమేర ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ ఎనర్జీతోపాటు గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నాం. డేటా, ఏఐ, క్వాంటంలాంటి టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుంది. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్‌లాంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకోగలుగుతున్నాం. వేసవిలో దేశ ప్రజలను చల్లబరిచే ఏసీలు మన రాష్ట్రంనుంచే సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

### బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేసే కలెక్టర్లే నోడల్ ఆఫీసర్లు

"గత ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో పెట్టేసింది. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోతున్న పరిస్థితి ఉంది. భూముల విషయంలో జీరో ఎర్రర్ రికార్డులు తయారు చేయాలి. రోడ్లు, వంతెనలు, ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి. ప్రతీ మూడు నెలలకూ నిర్వహించే కలెక్టర్ల సదస్సు మంత్రులు, అధికారులకు క్వార్టర్లీ పరీక్షలు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరికీ భయపడాల్సిన అవసరమే లేదు. పబ్లిక్ రిలేషన్స్ ఎంతో ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యం. లాస్ట్ మైల్‌లో ఉండే ఉద్యోగిని కూడా మోటివేట్ చేస్తే అద్భుతంగా పని చేయగలరు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి 0.30 పైసల మేర కొనుగోలు వ్యయం తగ్గించాం. మరో 0.30 పైసలు త్వరలోనే తగ్గిస్తాం. తొలిసారి ట్రూ డౌన్ చేయగలిగాం. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాం. ఆన్‌లైన్‌లో పన్నులు కట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి టాపర్ల ఫోటోలతో యాడ్ ఇచ్చాం. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని చాటి చెప్పాం. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ దిశగా అడుగులు వేస్తున్నాం. అన్ని రంగాల్లో... అన్ని వ్యవస్థల్లో ఏపీ పనితీరు బెంచ్ మార్క్‌గా మారాలి. జిల్లాలు, కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి. జిల్లాల్లో అమలు చేసే ఉత్తమ పద్ధతులను బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేస్తాం. ఆ కలెక్టర్లనే వాటికి నోడల్ ఆఫీసరుగా పెడతాం. సీయింగ్ ఈజ్ బిలీఫ్ అనే విధానంలో 3 రోజుల కార్యదర్శులు, 6 రోజులు హెచ్వోడీలు, 8 రోజులు కలెక్టర్లు ఫీల్డ్‌కు వెళ్లాలి. సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించుకోవాలి. రిజల్ట్ ఓరియేంటేషనుతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. 'ఆఫీస్ టెల్స్ యూ డేటా. ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్'. దీన్ని గుర్తు పెట్టుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఈజ్ నాట్ స్లోగన్... గవర్నెన్స్ డిసైడ్స్ ద స్పీడ్ ఆఫ్ గ్రోత్. ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్.. అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందుతాయి" అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



# 100 శాతం కృషి... 100 శాతం ఫలితాలు!

**23 నెలల్లో ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు - కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివరించిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సచివాలయంలో జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రారంభోపన్యాసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు.. అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఎంత కష్టపడి పథకాలను.. కార్యక్రమాలను అమలు చేస్తున్నామనే విషయాన్ని ముఖ్యమంత్రి వివరించారు. జరుగుతోన్న పరిణామాలను గమనిస్తూ.. రాష్ట్రంలోని పరిస్థితులను అంచనా వేసుకుంటూ ప్రభుత్వం పాలన ఏవిధంగా సాగిస్తుందోననే అంశాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. ఈ క్రమంలో 23నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దాదాపు 100 పథకాలు, కార్యక్రమాలను సీఎం వివరించారు.




*తల్లికి వందనం:* రూ.10,090కోట్లు చెల్లింపు. 67.27 లక్షల విద్యార్థులకు సాయం.

*స్త్రీ శక్తి:* ఆగస్ట్ 15నుంచి పథకం ప్రారంభం. మహిళలు 63.61 కోట్ల ప్రయాణాలు (మే 6వరకు)

- విభిన్న ప్రతిభావంతుల కోసం దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం. 20.51 లక్షల ప్రయాణాలు.
- దీపం-2 పథకం కింద 4 కోట్ల సిలిండర్లు.
- 269 అన్న క్యాంటీన్‌లు. 9.15 కోట్ల భోజనాలు (మే 6నాటికి)

*అన్నదాత సుఖీభవ:* 46 లక్షల రైతులకు 3 విడతలు కలిపి రూ.8,985 కోట్లు జమ.

*ఎన్టీఆర్ భరోసా:* ఇప్పటివరకు రూ.63 వేలకోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం.

*మత్స్యకార సేవలో:* ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షలమందికి రూ.250 కోట్లు.

- మత్స్యకారుల కోసం జీవో 217 రద్దు. నీటి వనరులపై హక్కు.

*ఆటో డ్రైవర్ల సేవలో:* ఏడాదికి రూ.15,000. రూ.436 కోట్లు జమ. 2.90 లక్షలమందికి లబ్ధి.

- గీత కార్మికులకు 10శాతం మద్యం షాపుల కేటాయింపు.
- వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ.
- స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు.
- ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు వ్యయం.
- 8,427మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనానికి రూ.51 కోట్లు.
- ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు.
- వక్ఫ్ బోర్డు పునరుద్ధరణ. అన్ని వర్గాలకు ప్రాధాన్యం.
- పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు.
- నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు.
- మగ్గాలున్న చేనేతలకు 200, మరమగ్గాలున్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు.




- జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
- మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ.
- 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. రూ.4,500నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు.
- 10 వేలకుపైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల.
- భవిష్యత్ నగరంగా అమరావతి నిర్మాణం. శాశ్వత, ఏకైక రాజధానిగా కేంద్రం గెజిట్.
- ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగానికి ఊతం.
- జె బ్రాండ్స్ రద్దు. నాణ్యమైన మద్యం సరఫరా, బెల్ట్ షాపుల నియంత్రణ.
- అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు.
- బాలింతలకు మళ్లీ ఎన్టీఆర్ బేబీ కిట్లు.
- చెత్త పన్ను రద్దు. దాదాపు 84 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ తొలగింపు.
- ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్. స్వచ్ఛ రథాలు.
- రూ.861 కోట్లతో 20,060కి.మీ పాత్ హోల్ ఫ్రీ రోడ్లు. రూ.2500 కోట్లతో రహదారుల నిర్మాణం.
- విజయవాడ-మచిలీపట్నం 6 లైన్ రోడ్డుకు ఆమోదం.
- మూలపేట-వైజాగ్-కాకినాడ బీచ్ రోడ్, నాగపూర్-అమరావతి హైవే నిర్మాణం.




- హైదరాబాద్-అమరావతి-చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు పచ్చజెండా.
- రికార్డుస్థాయిలో బెంగుళూరు - అమరావతి హైవే పనులు.
- గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం.
- అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం. శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్.
- కొత్తగా 28 పాలసీలు. పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు.
- దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి. బిజినెస్ రిఫార్మర్ అవార్డు.
- సీఐఐ సమ్మిట్ 538 ఒప్పందాలు. రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు. 13.95 లక్షల ఉద్యోగాలు.
- 17 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.11,37,222 పెట్టుబడులు. 10,01,147 లక్షల ఉద్యోగాలు.
- 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్.
- విశాఖ ఐటీ హబ్. టీసీఎస్ ప్రారంభం. కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన.
- తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు. 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల. 90కిపైగా సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ.
- ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు.
- 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ.
- రాయలసీమలో అన్ని చెరువులు, ప్రాజెక్టులు నింపి సాగు, తాగునీరు.




- సాగునీటి ప్రాజెక్టులకు 23 నెలల్లో రూ.24 వేల కోట్లు ఖర్చు.
- శరవేగంగా పోలవరం నిర్మాణం. డయాఫ్రం వాల్ పూర్తి. విశాఖకు నీళ్లు.
- రూ.2 వేల కోట్లతో పోలవరం నిర్వాసితులకు పునరావాసం.
- వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం. జులైనాటికి తొలి దశ పూర్తి.
- తుంగభద్ర గేట్ల మరమ్మతులు పూర్తి. ఏపీ వాటాగా రూ.55 కోట్ల కేటాయింపు.
- చింతలపూడి ఎత్తిపోతల అనుమతుల్లో పురోగతి.
- సాగు నీటి ప్రాజెక్టులకు రూ.610 కోట్లతో మరమ్మతులు.
- రాష్ట్రవ్యాప్తంగా కాలువల నిర్వహణ. పూడికలతీత, లాకుల మరమ్మతులకు నిధులు
- మళ్లీ సాగునీటి సంఘాల కీలక పాత్ర. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
- రాజధానిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన.
- క్వాంటమ్ రిఫరెన్స్ ఫెలిసిటీ సెంటర్ ప్రారంభం.
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియాకు శంకుస్థాపన.. రెండేళ్లలో గ్రీన్ అమోనియా ఎగుమతి.
- రికార్డ్‌స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో డబ్బులు జమ.
- మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి పంటలకు రూ.1,100 కోట్లు.
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం.
- రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు. నాలా చట్టం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు.




- గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ.
- విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్.
- పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాల సాధన. ముస్తాబువంటి వినూత్న కార్యక్రమాలు.
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం. సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు.
- గాడిన పడిన విద్యుత్ రంగం. ట్రూ డౌన్‌కు అంకురార్పణ.
- యూనిట్ కాస్ట్ 0.30 పైసలు తగ్గింపు. మరో 0.30 పైసలు తగ్గింపునకు లక్ష్యం
- ఈవీలకు ప్రోత్సాహం. వాహనాలకు గ్రీన్ టాక్స్ తగ్గింపు.




- 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందాలు.
- 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
- సోలార్ రూఫ్ టాప్‌లో బీసీలకు రూ.20 వేల అదనపు సాయం.
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ,
- పీ4 ద్వారా పేదరిక నిర్మూలన. 2 లక్షల కుటుంబాలకు చేయూత
- మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1035 సేవలు.
- విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి.
- కేంద్రంతో సమన్వయం. దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ.
- రుణాల రీ షెడ్యూల్‌తో వడ్డీ తగ్గింపు.
- రాష్ట్రానికి సెమీ కండక్టర్, డిఫెన్స్ పరిశ్రమలు.
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్లతో కేంద్ర సాయం.
- వేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం.
- జూలైనాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి.
- లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు గెజిట్.
- ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు.
- లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలు. మరో 5 లక్షలమంది లక్ష్యం.
- శ్రీ సిటీలో రూ.5 వేల కోట్లతో ఎల్‌జీ, రూ.1000 కోట్లతో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన.




- రూ.5,400కోట్లతో రెన్యూ ఎనర్జీ సంస్థకు శంకుస్థాపన.
- అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన.
- విశాఖపట్నంలో రూ.1.35 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన
- రూ.లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు.
- 23 నెలల్లో 5.5 లక్షల ఇళ్లు పేదలకు అందజేత. మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి సంకల్పం.
- 50 వేలమంది కాంట్రాక్టర్లకు రూ.2 వేల కోట్లు చెల్లింపులు.
- ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21వేల కోట్ల బకాయిలు చెల్లింపులు.
- అగ్నిమాపక శాఖ బలోపేతం. రూ.34 కోట్లతో కొత్త పరికరాలు, వాహనాలు.
- తగ్గిన క్రైమ్ రేట్. మహిళల భద్రతకు ప్రాధాన్యత.
- గంజాయి-డ్రగ్స్‌పై ఉక్కుపాదం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు



చైతన్యరథం

## సైడ్‌లెట్స్



*23 నెలల్లో 5.5లక్షల ఇళ్లను పేదలకు అందజేసి,మరో 5లక్షల ఇళ్లనిర్మాణానికి ప్రభుత్వంసంకల్పంతో ముందుకు సాగుతోంది.*

*స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది స్లోగన్ మాత్రమే కాదు. రాష్ట్ర వృద్ధిలో వేగం చూపించేలా ఉండాలి. అందుకే చెప్తున్నా.. ఫైల్స్‌లో కాదు, ఫలితాల్లో మార్పు కనిపించాలి.*

*ప్రతీ అధికారి, ప్రతీ కలెక్టర్‌కు ఫీల్డ్ విజిట్ తప్పని సరి. క్షేత్రస్థాయి పర్యటనతోనే వాస్తవాలు తెలుస్తాయి. మనం మాటల్లో చెప్పడం కాదు... ప్రజలకు మార్పు స్పష్టంగా కనబడాలి*

*బెస్ట్ ప్రాక్టీసెస్‌లో రాష్ట్రమే ఒక బెంచ్ మార్క్‌గా కనబడాలి. పెట్టుబడులు, వృద్ధిలో కలెక్టర్లు మధ్య పోటీ పడాలి. ఒకరికొకరు సహకరించుకోవాలి*

*కుర్రాళ్లకు కిర్రెక్కించే 'రాయల్ ఎన్‌ఫీల్డ్' సంస్థ ఏపీలో రూ.2,508 కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీనిద్వారా దాదాపు 3వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను డ్రైవ్ చేయడమనేది గర్వంగా ఉండేది. నా కాలేజీ రోజుల్లో కూడా ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేయడం చాలా గొప్పగా ఫీలయ్యేవాళ్లం. అలాంటి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థను ఇప్పుడు ఏపీకి తెచ్చాం.*




*మగ్గాలపై ఆధారపడిన చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర వర్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నాం.*

*ప్రతి జిల్లాకు ఒక క్రియేటివ్, ఇన్నోవేటివ్ ఆలోచన ఉండాలి. ప్రతి కలెక్టర్ తన జిల్లాను ఒక బెస్ట్ ప్రాక్టీస్ మోడల్‌గా మార్చి, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలి.*

*విశాఖపట్నంలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. శ్రీసిటీలో రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఎల్‌జీ, రూ.1,000 కోట్లతో క్యారియర్ ఏసీ పరిశ్రమలకు శంకుస్థాపన జరిగింది..*




# నేను కాదు... మనం!

- **క్షేత్రస్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి**
- **సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం**
- **టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం**
- **7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి జరుగుతుంది. నేను అని కాకుండా.. మనం అనే ఆలోచన విధానం అందరిలో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఇకనుంచి తాను కూడా నేను అనే పదాన్ని పక్కన పెట్టి.. మనం అనే పదాన్ని ఉపయోగిస్తానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివిధ అంశాలపై చర్చ జరిగింది. దీంట్లో భాగంగా జీఎస్డీపీ గ్రోత్, జిల్లాల వారీగా జీఎస్డీపీ అంచనాలు, సింగపూర్ దేశంలో మంత్రులకు ట్రైనింగ్‌వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. సింగపూర్ దేశంలో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయి. సింగపూర్ అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దాం. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేపట్టాలి. సింగపూర్ దేశంలో నేను కాదు.. మనం అనే విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో కూడా నేను కాదు మనం అనే విధానాన్నే అవలంభిద్దాం. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చినా... సంక్షేమ, అభివృద్ధి జరగుతున్నా.. అందరి కృషివల్లే సాధ్యమైంది. కలిసి కట్టుగా పనిచేస్తే... ప్రతి కార్యక్రమాన్నీ ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకుంటే ప్రభుత్వం మరింత విజయవంతంగా సేవలు అందించగలదు. నేను కాదు మనం అనే విధానాన్ని నాతో ప్రారంభిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో ఆలోచన చేయాలి. జీఎస్డీపీ విషయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రజలపై ప్రభావం చూపిస్తాయి. గిరిజన ప్రాంతంలో ఉంటూనే పార్వతీపురం, అల్లూరి జిల్లాల్లో అభివృద్ధి వేర్వేరుగా ఉంది. అల్లూరి జిల్లాలో కాఫీ పంటకు విలువ జోడింపుతో జీఎస్డీపీ ఎక్కువగా ఉంది. అభివృద్ధిపై దృష్టి సారించాలి. ప్రగతి సాధనలో కీలకంగా వ్యవహరించాలి. సర్వీస్ సెక్టార్ మరింతగా పెరగాలి. దేశ జీడీపీలో ఏపీ 10 శాతంమేర వ్యవసాయ ఉత్పత్తుల వాటాను కలిగి ఉంది. కొన్ని జిల్లాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్లాంట్లు వస్తే మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంది. జీఎస్డీపీ గ్రోత్ విషయంలో కలెక్టర్లు ఎలా పని చేస్తున్నారనే అంశంపై అధ్యయనం చేస్తున్నాం. నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి ఎలా సాధించాలన్న దానిపై జిల్లా కలెక్టర్లు ఆలోచనలు చేయండి. అన్నమయ్య జిల్లా కలెక్టర్రే దీనికి ఉదాహరణ. బెస్ట్ పాలసీల అమల్లో కలెక్టర్లు పోటీలు పడాలి. రాష్ట్రస్థాయిలో కలెక్టర్లకు పోటీ పెట్టినట్టే... జిల్లాస్థాయిలో నియోజకవర్గాల మధ్య పోటీ పెట్టండి. ఫీల్డ్ లెవల్ ఆఫీసర్లకు చాలా అనుభవం ఉంటుంది. వాళ్ల దగ్గర చాలా సమాచారం ఉంటుంది. క్షేత్రస్థాయి అధికారులను సమర్థంగా వినియోగించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. సంక్షేమం చక్కగా అందుతుంది. వినూత్నమైన ఆలోచనలను అమలు చేసేందుకు అవకాశం దక్కుతుంది. సూర్యలంక, మంగినపూడి, విశాఖ, శ్రీకాకుళం, మైపాడు తదితర ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్లు అభివృద్ధి చేస్తే స్థానికులకు అవకాశాలు పెరుగుతాయి. కొత్త జాతీయ రహదారులు కొత్త అవకాశాల్ని సృష్టిస్తాయి. లాజిస్టిక్స్ హబ్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. విజన్ యూనిట్లను జిల్లా కలెక్టర్లు సమర్థంగా వినియోగించుకోవాలి. గతంలో పెద్ద జిల్లాల్లో 21 నియోజకవర్గాలను పర్యవేక్షించాల్సి వచ్చేది. కలెక్టర్లు జిల్లా పర్యటనకు వెళ్తే ప్రయాణానికే పూట పట్టేది. ఇప్పుడు ప్రతీ జిల్లా కలెక్టర్ పరిధిలో కేవలం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. గతంతో పోల్చుకుంటే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. గతానికంటే మెరుగైన పనితీరు కనబర్చడానికి... అభివృద్ధి చేయడానికి, సంక్షేమం అందించడానికి ఇప్పుడు కలెక్టర్లకు అవకాశాలు ఎక్కువ" అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.



# సీఎంకి స్టాండింగ్ ఓవేషన్

- **బిజినెస్ రిఫార్మర్ అవార్డు సాధించిన చంద్రబాబుకు కలెక్టర్ల శుభాకాంక్షలు**
- **మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు ఇలాంటి అవార్డులు రావాలి: సీఎం చంద్రబాబు**
- **ఈ అవార్డును టీమ్ ఏపీకి అంకితమిస్తున్నట్టు ప్రకటన**

అమరావతి (చైతన్య రథం): బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ -2025 అవార్డు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ అభినందనలు తెలిపింది. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు పని చేయడంవల్లే ఈ అవార్డు దక్కింది. బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం మనందరి సమష్టి కృషి. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు... ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. గతంలో ఇలాంటి అవార్డులు తీసుకోవడానికి ఇష్టపడేవాడిని కాదు. కానీ ఇప్పుడు ఇలాంటి అవార్డులు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను. ఎన్ని అవార్డులు వస్తే, రాష్ట్రానికి అంత గుర్తింపు దక్కుతుంది. మరిన్ని పెట్టుబడులు వస్తాయి. అందుకే మరిన్ని




అవార్డులను మనం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ అవార్డును టీమ్ ఏపీకి అంకితమిస్తున్నాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

చైతన్యరథం

సైడ్‌లైట్స్

## పథకాలు.. విజయాలు




*తల్లికి వందనం:* రూ. 10,090 కోట్లు చెల్లింపు. 67.27 లక్షల విద్యార్థులకు సాయం.




*స్త్రీ శక్తి:* మహిళలకు ఉచితంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణం. 63.61 కోట్ల ప్రయాణాలు (మే 6వరకు)



*దివ్యాంగ శక్తి:* దివ్యాంగులకు ఉచితంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణం. 20.51 లక్షల ప్రయాణాలు.



*దీపం-2 పథకం:* ఏటా ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 4 కోట్ల సిలిండర్లు.




*అన్న క్యాంటీన్:* రాష్ట్రంలో 269 ఏర్పాటు. 9.15 కోట్ల భోజనాలు (మే 6నాటికి)




*అన్నదాత సుఖీభవ:* 46 లక్షల రైతులకు 3 విడతలు కలిపి రూ. 8,985 కోట్లు జమ.




*ఎన్టీఆర్ భరోసా:* ఇప్పటివరకు సామాజిక భద్రతా పెన్షన్లకు రూ. 63వేల కోట్లకు పైగా వ్యయం.




*మత్స్యకార సేవలో:* ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షలమందికి రూ. 250 కోట్లు.




*ఆటో డ్రైవర్ల సేవలో:* ఏడాదికి రూ. 15,000. రూ. 436 కోట్లు జమ. 2.9 లక్షలమందికి లబ్ధి.

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం..

- మత్స్యకారుల కోసం జీ.వో 217 రద్దు. నీటి వనరులపై హక్కు.
- గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు.
- వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ.
- స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు.
- ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు.
- 8,427మంది పాస్టర్లకు నెలకు రూ. 5,000 చొప్పున గౌరవ వేతనానికి రూ. 51 కోట్లు.
- ఇమామ్‌లకు నెలకు రూ. 10,000 మౌజన్లకు రూ. 5,000 చొప్పున ఏడాదికి రూ. 90 కోట్లు.
- వక్ఫ్ బోర్డు పునరుద్ధరణ. అన్ని వర్గాలకు ప్రాధాన్యం.
- పురోహితులకు నెలకు రూ. 15,000కు వేతనాల పెంపు
- నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ. 25,000కు వేతనాల పెంపు.
- చేనేతలకు ఉచిత విద్యుత్: నెలకు మగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు.
- జూనియర్ లాయర్లకు రూ. 10,000 గౌరవ వేతనం.



# భారీ కంపెనీలకు అనుబంధ పరిశ్రమలుగా ఎంఎస్ఎంఈలు






- పారిశ్రామికాభివృద్ధి ఎకో సిస్టంలో ఎంఎస్ఎంఈలు కీలకం
- వైద్య ఖర్చులు తగ్గాలి... విద్యుత్ భారం తగ్గాలి
- అసంఘటిత కార్మికులకూ నైపుణ్య శిక్షణ
- బెస్ట్ పాలసీలకు మెంటార్లుగా జిల్లా కలెక్టర్లు
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఏర్పడే భారీ పరిశ్రమలకు అనుబంధ రంగాల్లో పెద్దఎత్తున పరిశ్రమలకు అవకాశం ఉందని... వీటికి ఎంఎస్ఎంఈ రంగంలో ప్రోత్సాహం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తున్న సందర్భంలో ఏర్పడే ఎకో సిస్టంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషించేలా చూడాలని ఆదేశించారు. రెండు రోజులపాటు రాష్ట్ర సచివాలయంలో జరిగే 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా తొలి రోజైన గురువారం వివిధ శాఖల పనితీరు మీద.. క్షేత్రస్థాయిలో అమలు విధానంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. దీంట్లో భాగంగా విద్య, వైద్యం, పెట్టుబడుల గ్రౌండింగ్‌వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన సంస్థలకు భూకేటాయింపులువంటి విషయాల్లో ఏమైనా ఇబ్బందులుంటే వాటిని వెంటనే పరిష్కరించాలి. 22ఏ పరిధిలో ఉన్న ఏపీఐఐసీ భూములను నిషేధిత జాబితానుంచి తప్పించాలి. రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీల ద్వారా నిషేధిత భూములను క్లియర్ చేయాలి. జిల్లాల్లోని వివిధ ఉత్పత్తులు పాన్ ఇండియా, గ్లోబల్ బ్రాండ్స్ కావాలి. అరకు కాఫీలాంటి బ్రాండింగ్ ఏపీ ఉత్పత్తులకు రావాలి. మనం రోజూవారీగా వినియోగించే చాలా ఉత్పత్తుల కొనుగోలు ద్వారా విదేశాలకు డబ్బులు చెల్లిస్తున్నాం. ఏపీ ఉత్పత్తులకు క్వాలిటీ, బ్రాండింగ్ వంటివి వస్తే ఆ ఆదాయం మనకే వస్తుంది. పారిశ్రామిక పార్కులు, ఉత్పత్తి యూనిట్లవద్ద ఎంఎస్ఎంఈ ఎకోసిస్టమ్ అభివృద్ధి కావాలి. భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలుగా ఎంఎస్ఎంఈలు అభివృద్ధి కావాలి. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏపీకి రావడంతో క్యారియర్ ఏసీ సంస్థ రాష్ట్రానికి వచ్చింది. డేటా సెంటర్లకు, క్వాంటం కంప్యూటింగ్ వంటి వ్యవస్థలకు బల్క్ చిల్లర్స్ ను ఏపీకి వచ్చిన ఏసీ సంస్థలే సరఫరా చేస్తాయి. అమరావతిలో క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ ఏర్పాటు అయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పని చేయటం ప్రారంభిస్తే వాటికి కావాల్సిన పరికరాల ఉత్పత్తి కూడా చేసేలా ఎకోసిస్టమ్ వస్తుంది. ఈ విధంగా అభివృద్ధి చెందే ఎకో సిస్టంలో ఎంఎస్ఎంఈలు కీలకంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించేలా ప్రణాళికలు

"రాష్ట్రంలో 15 లేబర్ అడ్డాలు నిర్మిస్తున్నాం. కార్మికులు పనికోసం రోడ్లమీద వేచి ఉండకుండా... లేబర్ అడ్డాల్లో కూర్చొంటారు. పని లేని సమయంలో కార్మికులకు స్కిల్ డెవలప్మెంటులో శిక్షణ ఇస్తాం. ఇక ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారికి ఆరోగ్య అవగాహన కల్పించాలి. ప్రివెంటివ్ హెల్త్ సక్సెస్ అయితే ప్రజలకు వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయి. జిల్లాల వారీగా హెల్త్ స్కోర్ లు తయారు చేయాలి. సోలార్ రూఫ్ టాప్, కుసుమ్ స్కీంలను ఇంటిగ్రేట్ చేసి ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, పాఠశాలలు, కళాశాలలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలి. రానున్న కాలంలో విద్యుత్ నిమిత్తం ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం రానంతగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సోలార్ పవర్ ఉత్పత్తి జరగాలి. 22 లక్షల పంపు సెట్లకు పీఎం కుసుమ్ ద్వారా సోలార్ పవర్ పెట్టుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది. బెస్ట్ ప్రాక్టీసెస్ కు మెంటార్లుగా జిల్లాల కలెక్టర్లను నియమిస్తాం. స్కూళ్లల్లో స్మార్ట్ కిచెన్ మెంటార్ గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఉంటారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించాలి... అప్పుడు మరింతగా అభివృద్ధి సాధించగలం.

రైలు మార్గం ద్వారా ప్రతీ కిలోమీటరుకు రూ. 1.83 వ్యయం అవుతోంది. రహదారి మార్గంలో జరిగే రవాణాపై రూ. 3.40 ఖర్చు చేయాల్సి వస్తోంది. రవాణా వ్యయం గణనీయంగా తగ్గితేనే ఏపీకి గరిష్టంగా ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ పెరగాలి. రాష్ట్రానికి రూ. 1 లక్ష కోట్లకు పైగా విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు వస్తున్నాయి. రూ. 64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వీటితో పాటు.. రూ. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయి. ఎక్స్ ప్రెస్, లోకల్ ట్రైన్స్ లాంటి ప్రాజెక్టులు వస్తాయి. 4 లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోంది. ఆర్వోబీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలి. లాజిస్టిక్స్ పార్కులు వస్తే పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ వస్తుంది. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంది... దీనికి తగ్గట్టు కలెక్టర్లు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాధార పంటలు, మెట్ట పంటలు, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు చేసుకోవాలి. పశువులకు దాణాకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రీన్ కవర్ పెరగాలి.. అటవీ శాఖ దీనిపై చర్యలు తీసుకోవాలి. స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ... స్వచ్ఛ పథాల రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టాలి. స్థానిక సంస్థల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## విద్యా శాఖ మొత్తానికి ఒకే డ్యాష్‌బోర్డు: లోకేష్



అమరావతి (చైతన్య రథం): విద్యకు సంబంధించి కేపీఐ డాష్ బోర్డు రూపొందించామని, పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యలకు సంబంధించి ఈ డాష్ బోర్డు తయారు చేసినట్టు విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో కొనసాగుతోన్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడారు. స్కూళ్లల్లో స్మార్ట్ కిచెన్ మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేసినపుడు.. లోకేష్ మాట్లాడుతూ.. "విద్యార్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం ఇలా వేర్వేరు అంశాలు డ్యాష్ బోర్డుల్లో పొందుపరిచాం. ఫలితాలను సాధించేలా ఈ డాష్ బోర్డు కలెక్టర్లకు ఉపయోగపడుతుంది. త్వరలో ప్రజలందరికీ ఈ డ్యాష్ బోర్డును అందుబాటులో తీసుకువస్తాం. డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా అనేది మా లక్ష్యం" అని వెల్లడించారు.

## సైడ్‌లెట్స్



### కొత్త నియామకాలు, ఉద్యోగుల సంక్షేమం

- *మెగా డీఎస్సీ రిక్రూట్మెంట్. ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ.*
- *5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి. రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు.*
- *10 వేలకు పైగా పోస్టులతో కొత్తగా జాబ్ కేలండర్ విడుదల.*
- *ప్రభుత్వ ఉద్యోగులకు 23నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లింపులు.*
- *మహిళా ఉద్యోగులకు ఇద్దరుకన్నా ఎక్కువమంది పిల్లలున్నా మెటర్నిటీ లీవ్.*


**23 నెలల్లో గాడిలో పడిన**

### పంచాయతీ రాజ్ వ్యవస్థ..

- పల్లె పండుగ కింద గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం.
- అడవితల్లి బాటలో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, 4జీ నెట్వర్క్ సౌకర్యం.
- ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరిట మంచినీటి కుళాయి కనెక్షన్లు.
- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల. 90కి పైగా సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ.
- తిరుమల సహా దేవాలయాల్లో సంస్కరణలు. 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.

### సమర్థ నీటి నిర్వహణపై కూటమి ప్రభుత్వ ముద్ర..

- 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ. కుప్పానికి సాగు నీరు.
- రాయలసీమలో అన్ని చెరువులు, ప్రాజెక్టులు నింపి సాగు, తాగునీరు.
- సాగునీటి ప్రాజెక్టులకు 23 నెలల్లో రూ.24 వేల కోట్ల వ్యయం.
- శరవేగంగా పోలవరం నిర్మాణం. డయాఫ్రం వాల్ పూర్తి.
- రూ.2 వేల కోట్లతో పోలవరం నిర్వాసితులకు పునరావాసం.
- వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం. జులైనాటికి తొలి దశ పూర్తి.
- తుంగభద్ర గేట్ల మరమ్మతులు పూర్తి. ఏపీ వాటాగా రూ.55 కోట్ల కేటాయింపు.
- శ్రీకాకుళం జిల్లాలో నేరడి బ్యారేజీ నిర్మాణానికి గెజిట్ నోటిఫికేషన్.
- చింతలపూడి ఎత్తిపోతల అనుమతుల్లో పురోగతి.
- సాగు నీటి ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.610 కోట్లతో మరమ్మతులు.
- రాష్ట్రవ్యాప్తంగా కాలువల నిర్వహణ, పూడికలతీత, లాకుల మరమ్మతులకు నిధులు.
- మళ్లీ సాగునీటి సంఘాల కీలక పాత్ర. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.



# బెస్ట్ ప్రాక్టీసెస్‌కు ప్రాధాన్యం!

- **కలెక్టర్లు అమలు చేసిన ఉత్తమ విధానాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు**
- **పాలనలో కొత్త పంథాకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు**
- **9 బెస్ట్ విధానాలను అమలు చేసే బాధ్యతను 10మంది కలెక్టర్లకు అప్పగింత**
- **7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో మెంటార్లను ప్రకటించిన సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్యరథం): కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఉత్తమ విధానాలను ప్రజెంట్ చేయించడం ద్వారా కలెక్టర్లు వినూత్నంగా ఆలోచిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ విధానం ద్వారా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తుండడంతో కలెక్టర్లు వినూత్నంగా ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల తొలి రోజు సమావేశంలో నాలుగు జిల్లాల కలెక్టర్లు వారు అవలంభించిన ఉత్తమ పద్ధతులను ప్రజెంట్ చేశారు. స్వాభిమాన్ పేరిట దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ప్రజెంట్ చేశారు.వ్యవసాయం,అక్వాకల్చర్ వ్యర్థాలను హై వ్యాల్యూ బయో ప్రాడెక్ట్సుగా మలిచే సర్క్యులర్ ఎకానమీ బ్లూ ప్రింట్ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. అలాగే కోకో ద్వారా చాక్లెట్ తయారీలో మహిళల భాగస్వామ్యంపై మరో ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శిని పేరుతో గ్రామ స్థాయిలో ఆరోగ్య పరిరక్షణా కార్యక్రమంపై పలనాడు జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా శెట్టిపల్లి మోడల్ టౌన్ షిప్ రూపకల్పనపై తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రజెంట్ చేశారు. గతంలోకూడా వివిధజిల్లాల కలెక్టర్లు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ప్రజెంట్ చేశారు. దీంతో మొత్తంగా తొమ్మిది బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పద్ధతులను అమలు జరిగేలా మానిటర్‌చేసే బాధ్యతలను వారికే అప్పగించారు. ఈ మేరకు సదురు జిల్లా కలెక్టర్లనే మెంటార్లుగా సీఎం ప్రకటించారు. అలాగే జలధార సహా వివిధఅంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఉత్తమ పద్ధతుల విధానాన్ని ప్రవేశపెట్టడంతో మూసపద్ధతి ఆలోచనల నుంచి కలెక్టర్లు బయటకు వస్తున్నారు. ఇలాంటివి అమలు చేస్తే ప్రజలకు చక్కటి సేవలు అందుతాయి. వినూత్న ఆలోచనలద్వారా తక్కువఖర్చుతో మెరుగైన ఫలితాలు వస్తాయి. కలెక్టర్లు అమలుచేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ ద్వారా ప్రజల్లో అవగాహన కూడా కలుగుతోంది. ప్రజలకు మేలు జరిగేలా..లబ్ధి చేకూరేలా ఉత్తమ పద్ధతులను అమలు చేస్తే ప్రజల నుంచి ఆదరణ కూడా లభిస్తుంది. బెస్ట్ ప్రాక్టీసెస్ ద్వారా జిల్లాల్లో అత్యుత్తమ విధానాలు రాష్ట్రంలో అమలు అయ్యేందుకు అవకాశం ఏర్పడింది. ల్యాండ్ పూలింగ్ లాంటి వినూత్న ప్రక్రియ ద్వారా తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో ప్రజలకు, ప్రభుత్వానికి ఆస్తి చేకూరింది. రాష్ట్రంలో లిటిగేషన్లు అన్ లాక్ కావాలి. అప్పుడే వివాదాలు పరిష్కారమై సంతోషంగా ఉంటారు. సింగపూర్‌లో అనుసరించిన అత్యుత్తమ విధానాలను అమలు చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఉత్తమ పద్ధతుల పర్యవేక్షణకు ఏర్పాటైన మెంటార్లు**

స్మార్ట్ కిచెన్స్ –కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సంజీవని ప్రాజెక్టు –చిత్తూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సుమిత్, కృతికా శుక్లా, జలధార ప్రాజెక్టు –అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా ఫోర్ విజిట్స్ ఏ విలేజ్ కాన్సెప్ట్ –నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ముస్తాబు –పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నెట్ జీరో కాన్సెప్ట్ – అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్, దివ్యాంగులకు ఆసరాగా ఉండే స్వాభిమాన్ –శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఆక్వా, వ్యవసాయ వ్యర్థాల సమర్థ వినియోగం–సర్కులర్ ఎకానమీ –పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి, అన్ లాకింగ్ వెల్త్ కాన్సెప్ట్ –తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.

**జలధారతో విద్యుత్ ఆదా...**

"జలధార–జలహారతి కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి. నీటి వనరులను కాపాడుకోవాలి. భూగర్భ జలాలు పెంచాలి... వర్షపు నీటిని ఒడిసి పట్టేలా కాల్వలను,చెరువులను బాగుచేసుకోవాలి. జలధారతో భూగర్భ జలాలు పెరిగితే.. బోర్ల వినియోగం తగ్గుతుంది.. విద్యుత్ ఆదా అవుతుంది. ఇది తక్షణం జరగకున్నా.. భవిష్యత్తులో ఈ కార్యక్రమంతో ఎంతో మేలు జరుగుతుంది. ఇక ప్రతీ జిల్లాలోనూ ఆర్టీఐహెచ్ స్పోక్ మోడళ్లను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వానికి కావాల్సిన ఏఐ సొల్యూషన్లను ఆర్టీఐహెచ్ ద్వారా పొందే అవకాశం ఉంటుంది. 8, 9, 10తరగతుల విద్యార్థులకు స్టూడెంట్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ త్వరలో నిర్వహిద్దాం. జిల్లా కలెక్టర్లు డీపీఐసీ సమావేశాన్ని నిర్వహించాల్సిందే. వన్ ఫ్యామిలీ–వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి ఊతమిచ్చేలా పరిశ్రమలు పెద్ద ఎత్తున వచ్చేలా చూడాలి. ఎలాంటి వివాదాలు లేకుండా ఏపీలో భూసేకరణ జరుగుతోంది. అభివృద్ధిలో భూయజమానుల్ని భాగస్వాములుగా మారుస్తున్నాం. రాజధానికి 33 వేల ఎకరాల భూసమీకరణ ఓ వినూత్న ప్రక్రియ. అనంతపురంలో సుమారు రూ.15వేల కోట్ల పెట్టుబడితో డిఫెన్సు పరిశ్రమ వస్తోంది. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభిస్తుంది. సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీకి, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా రాయల సీమ మారుతుంది. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి జిల్లాలో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. చిత్తూరు జిల్లా కోసల నగరం ప్రాంతం కూడా మరో శ్రీసిటీగా తయారుచేయాలి. చెన్నై నుంచి పెద్ద ఎత్తున పరిశ్రమలు అక్కడికి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో పర్యాటకానికి ఊతం ఇచ్చేలా 50 వేల హోటల్ గదులు నిర్మాణం పూర్తి చేస్తాం. వ్యవసాయం రంగం నుంచి 10 శాతం జీడీపీ కంట్రిబ్యూషన్ ఉంది. త్వరలో అది 15 శాతానికి పెరుగుతుంది. అక్వా, హార్టీ కల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. అరకు కాఫీ లాంటి ఉత్పత్తి ఒక్కటే అల్లూరి జిల్లా ఎకానమీని మారుస్తోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది క్షేత్రస్థాయిలో కనిపించాలి. జిల్లా ప్లానింగ్ బోర్డు చైర్మన్లుగా ఉన్న మంత్రులతో సమన్వయం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు.

## వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో

# అద్భుత సంపద సృష్టి

**- పశ్చిమ గోదావరి 'సర్క్యులర్ ఎకానమీ బ్లూప్రింట్'కు సీఎం ప్రశంస**



అమరావతి (చైతన్య రథం): 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ సి నాగరాణి చేసిన ప్రజెంటేషన్ "సర్క్యులర్ ఎకానమీ బ్లూప్రింట్" అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. వ్యవసాయం, ఆక్వారంగాల ద్వారా వచ్చే వ్యర్థాలను పర్యావరణానికి ముప్పుగా కాకుండా, అత్యంత విలువైన బయో ఉత్పత్తులుగా, సంపదగా ఎలా మార్చవచ్చో ఆమె తన ప్రజంటేషన్‌లో కళ్లకు కట్టినట్టు వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయంపరంగా ఎంతో సంపన్నమైనదని, 2026 నాటికి తలసరి ఆదాయం రూ.3.5లక్షలు దాటబోతోందని, కానీ పారిశ్రామిక రంగం మాత్రం కేవలం 16 శాతం వాటాతో వెనుకబడి ఉందన్న వాస్తవాన్ని ఆమె సభ ముందు ఉంచారు. కేవలం వ్యవసాయం పైనే ఆధారపడకుండా, జిల్లాను పారిశ్రామికంగానూ అభివృద్ధి చేయడానికి ఈ వ్యర్థాలనుంచి సంపద సృష్టించే (వేస్ట్ టు వెల్త్) మోడల్ ఒక గొప్ప పరిష్కారమని కలెక్టర్ స్పష్టం చేశారు.

ముఖ్యంగా వరి, ఆక్వా, పశుసంపద, మరియు కోకో.. ఈ నాలుగు రంగాల్లో వ్యర్థాలను ఎలా వాడుకుంటున్నారో కలెక్టర్ నాగరాణి సవివరంగా వెల్లడించారు. వరిని కేవలం ఆహార పంటగానే కాకుండా పారిశ్రామిక ముడిసరుకుగా భావిస్తున్నామని, వరి పొట్టునుంచి విద్యుత్ మరియు సిలికా జెల్, తవుడునుంచి రైస్ బ్రాన్ ఆయిల్, అలాగే నూకలు మరియు గడ్డినుంచి ఇథనాల్ తయారు చేసేలా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

ఇక ఆక్వా రంగంలో రోజూ దాదాపు 30నుంచి 40టన్నుల వరకు వృథాగాపోతున్న చేపలు, రొయ్యల వ్యర్థాలతో (పొలుసులు, చర్మం తదితర) విలువైన ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా, ప్రస్తుతం ఉన్న 10 కోట్ల రూపాయల ఎగుమతులను ఏకంగా 50 కోట్ల రూపాయలకు (400 శాతం వృద్ధి) పెంచే అవకాశం ఉందన్నారు. పశువుల పేడ ద్వారా బయో గ్యాస్ తయారు చేసి వంటగ్యాస్ కష్టాలు తీర్చడంతో పాటు, నాణ్యమైన సేంద్రియ ఎరువులు అందించేందుకు రాబోయే రెండేళ్లలో జిల్లాలో 40 వేల బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నట్టు కలెక్టర్ ప్రకటించారు. వ్యర్థాల నిర్వహణతోపాటు స్థానికంగా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని చెబుతూ, కోకో పంట ద్వారా డ్వాక్రా మహిళలు సొంతంగా తయారు చేస్తున్న చాక్లెట్ బ్రాండ్లను కలెక్టర్ సభకు పరిచయం చేశారు.

తాడేపల్లిగూడెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో తయారవుతున్న "చోకో టేల్స్", ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో తయారవుతున్న "ది స్లో బీన్" చాక్లెట్లు ఎంతో నాణ్యతతో ఏడాదికి లక్షల్లో టర్నోవర్ సాధిస్తున్నాయని, ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా వీటినే వాడాలని ఆమె సూచించారు. ఈ సర్క్యులర్ ఎకానమీ విధానాలకు క్షేత్రస్థాయిలో అద్భుతమైన స్పందన వస్తోందని, ఇటీవల భీమవరంలో నిర్వహించిన సదస్సులో 500మందికి పైగా మిల్లర్లు,స్థానిక ప్రతినిధులు ముందుకు వచ్చి దాదాపు రూ.60కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమయ్యారని ఆమె వివరించారు.

పారిశ్రామిక అభివృద్ధి కోసం కేవలం ఒకేచోట కాకుండా వికేంద్రీకరణ పద్ధతిలో తణుకు, తాడేపల్లి గూడెం, భీమవరం నియోజకవర్గాల్లో భూసమీకరణ ద్వారా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. కేవలం వ్యవసాయ ఉత్పత్తులను పండించే జిల్లాగా మిగిలిపోకుండా, వ్యర్థాల్లేని (జీరో–వేస్ట్) పారిశ్రామిక కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లా మారుతోందని, ఈ అద్భుతమైన బ్లూప్రింట్ భవిష్యత్తులో దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తుందని నాగరాణి తెలిపారు.

# విశ్వకవికి సీఎం నివాళి



అమరావతి (చైతన్య రథం): దేశభక్తునిగా, సాహితీవేత్తగా, విద్యావేత్తగా, చిత్రకారుడిగా, సంగీతకారుడిగా, గాయకుడిగా, నవలాకారుడిగా, నాటక రచయితగా,తత్వవేత్తగా రవీంద్రనాథ్ ఠాగూర్ భారతీయ సంస్కృతిని, సామాజిక ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకుంటూ నివాళి అర్పించారు. "దేశానికి జాతీయ గీతాన్ని అందించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ గురుదేవుని స్మృతికి నివాళి" అని సీఎం చంద్రబాబు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## పౌరుషాగ్ని అల్లూరికి సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): గిరిజన హక్కుల పరిరక్షణకు మన్యం ప్రజల గుండెల్లో పౌరుషాగ్ని రగిలించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజుకి సీఎం చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. "తెల్లవారిని గడగడలాడించిన తెలుగువీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా ఆ దేశభక్తుని చరిత్రను స్మరించుకుంటూ నివాళి అర్పిద్దాం" అని ఎక్స్ ట్వీట్‌లో సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

**విప్లవ యోధుడు అల్లూరి: లోకేష్**

"భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన యోధుడు అల్లూరి సీతారామరాజు. ఆయన జీవితం, త్యాగం, స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం దేశచరిత్రలో చిర స్థాయిగా నిలిచాయి. మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నా"అని ఎక్స్ ట్వీట్‌లో విద్యా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ శుభపరిణామం

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు ఇన్‌ఛార్జి అమూల్య**

మామిడికుదురు (చైతన్యరథం): విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న దక్షిణకొస్తా రైల్వే జోన్‌కు కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం శుభ పరిణామమని, కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య వ్యాఖ్యానించారు. గురువారం అమూల్య మామిడికుదురులో మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారిక కార్యకలాపాలు జూన్ 1నుండి ప్రారంభమవుతాయని.. దీంతో నాలుగు దశాబ్దాల ఈ ప్రాంతవాసుల కల సాకారమైనట్టేనని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిందేమీ లేదని.. కనీసం భూసేకరణ కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యం చేశారని అమూల్య విమర్శించారు. వైసీపీ పాలనలో ఏ ఒక్క రైల్వే ప్రాజెక్టును మంజూరు చేయించలేని జగన్ సైకో ముఠా నేడు చంద్రబాబు కృషి ఫలితంగా వచ్చిన విశాఖ రైల్వే జోన్‌పై ఆదాయం వచ్చే లైన్లు ఇవ్వలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ప్రధాన పోర్టులన్నీ నూతన రైల్వే జోన్‌లోకి రావడం ద్వారా అధిక ఆదాయం వస్తుందని వివరించారు. కోల్, స్టీల్, ఫెర్టిలైజర్ రవాణాలో విశాఖ జోన్ కింగ్ మేకర్ కాబోతుందని, ఇది తెలియకుండా వైసీపీ నాయకులు ఆదాయం లేదు అంటూ విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అమూల్య అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉండి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైల్వే జోన్ సాధించలేని వైసీపీ వాళ్లు చంద్రబాబును విమర్శించడం వాళ్ల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అమూల్య విమర్శించారు. నేడు భారత ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని అమూల్య పేర్కొన్నారు.



# అమరావతిపై అపనిందలు ఆపండి!



రాజ్యకాంక్షతో అమరావతి ద్రోహులు అమరావతిలో అవినీతి అంటూ విషప్రచారం చేస్తున్నారు. ఉనికే ప్రశ్నార్థకమైందన్న ఆక్రోశంతో అమరావతి నిర్మాణ వ్యయంపై అపనిందలు వేస్తున్నారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా రాజధాని అమరావతి నిర్మాణం జరిగితే.. అది భారతదేశానికే తలమానికం అవుతుందని, అటువంటి గొప్ప నగరాన్ని నిర్మించిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్న అక్కసుతో రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కూడా వెనకాడని విష సంస్కృతి నెలకొన్నది వైసీపీలో. స్వార్థ రాజకీయం కోసం నిర్మాణ వ్యయంపై అడ్డగోలు అంకెలు చెబుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం దుర్మార్గం. అమరావతి నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.12 వేలనుంచి రూ.14 వేల ఖర్చు చేస్తున్నారన్న ప్రచారం కేవలం అసత్యం మాత్రమే కాదు, అది అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అది నిజమవుతుందనే 'గోబెల్స్' సిద్ధాంతాన్ని నమ్ముకొని కొందరు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ ప్రతీక అయిన అమరావతి నిర్మాణంపై విషం చిమ్ముతున్నారు. ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే రాజధాని నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని అసత్యాలను ఆయుధాలుగా మార్చడం మాత్రం అత్యంత ప్రమాదకరం. అమరావతి విషయంలో అదే జరుగుతోంది. లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారని, అప్పులు చేస్తున్నారు, రాష్ట్రం దివాళా అంటూ భయాందోళనలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. గ్రీన్‌ఫీల్డ్ క్యాపిటల్ అంటే భారీ పెట్టుబడి సహజం. అమరావతి మీద అసత్యాలు చెప్పేవారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. అభివృద్ధి కోసం పెట్టే ఖర్చును "భారం"గా చూపించడం, రాష్ట్ర భవిష్యత్తును అడ్డుకోవడమే. మొత్తం రూ.60,000 కోట్ల అంచనాతో రోడ్లు, డ్రైనేజీ, ఐకానిక్ బిల్డింగ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమరావతి ఇప్పుడు అనిశ్చితినుంచి బయటపడింది. ఏపీ ప్రభుత్వం 2028కల్లా దీనిని ఒక మెరుగైన నగరంగా చూపించాలని పట్టుదలతో ఉంది. ఇది పూర్తిస్థాయిలో ప్రపంచ స్థాయి నగరంగా మారడానికి మరికొంత సమయం పట్టొచ్చు.

**అమరావతిలో జరుగుతున్న నిర్మాణ ఖర్చు పారదర్శకం!**

అభివృద్ధి అనే మాట వినగానే కొందరు భయపడి రాజకీయాలు చెయ్యడం కొత్త కాదు. అమరావతి నిర్మాణం వ్యయంపై అసత్యాలు ప్రచారం చేస్తూ వాస్తవాలను వక్రీకరించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించాలని చూడటం అనైతికం.. అమరావతిపై నిలువెల్లా విషం నింపుకొని అక్కడేవో ఘోరాలు జరిగిపోతున్నట్టు చెప్పేందుకు పడరానిపాట్లు పడుతున్నారు . అందుకే తప్పుడు లెక్కలతో పదేపదే అమరావతిపై విషం కక్కితే జనం నమ్మేస్తారనేది వారి నమ్మకం. అమరావతి నిర్మాణం వ్యయం కాదు, అది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు పెట్టుబడి. ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని కేవలం ఇటుకలు, సిమెంట్ కట్టడంగా మాత్రమే కాకుండా, భావితరాల భవిష్యత్తుగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సాధారణంగా ప్రభుత్వ భవనాల నిర్మాణ వ్యయం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ లేదా స్టేట్ లెక్కల ప్రకారం ఉంటుంది. అమరావతిలో నిర్మించే ఐకానిక్ భవనాలు హైకోర్టు- అసెంబ్లీ ప్రపంచస్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక సాంకేతికతతో నిర్మించబడుతున్నాయి. కానీ కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నంత అసాధారణ ధరలు కావు. హైదరాబాద్, బెంగళూరు, ముంబైవంటి నగరాల్లో ఐకానిక్ కమర్షియల్ ప్రాజెక్టుల వ్యయంతో పోలిస్తే అమరావతిలో జరుగుతున్న నిర్మాణ ఖర్చు పారదర్శకంగా ఉంది. అమరావతి అభివృద్ధి చెందితే, ఆ ఘనత నిర్మించిన వారికే దక్కుతుందనే అసూయతోనే ఇలాంటి భారీ అంకెలు సృష్టిస్తున్నారు. అమరావతి కేవలం ఒక ప్రాంతం కాదు, అది ఆంధ్రుల సంకల్పం. టెండర్ల ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో, పారదర్శకంగా జరిగింది. గ్రీన్ సిటీ కాన్సెప్ట్, స్మార్ట్ గవర్నెన్స్ కోసం చేసే ఖర్చు పెట్టుబడే కానీ వృధా ఖర్చు కాదు. ఐదేళ్ల కాలయాపనవల్ల పెరిగిన నిర్మాణ వ్యయానికి బాధ్యులు ఎవరు? నిర్మాణ వ్యయం పెరగడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వం కాదా? గతంలోనే పూర్తికావాల్సిన పనులను అడ్డుకోవడం వల్ల ప్రాజెక్ట్ ఎస్కలేషన్ పెరిగి భారం పడింది. దీనికి బాధ్యత వహించాల్సింది పోయి, తిరిగి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. వైసీపీ నాయకులు కేవలం ఖర్చు గురించి మాట్లాడుతున్నారు తప్ప, దానివల్ల రాష్ట్రానికి వచ్చే 'ఆదాయం' మరియు 'సంపద సృష్టి' గురించి ఎందుకు మాట్లాడరు? తన కోసం ప్రభుత్వ ఖర్చుతో జగన్‌రెడ్డి రుషికొండలో నిర్మించిన ప్యాలెస్ చదరపు అడుగుకు చేసిన వ్యయం ఎంతో వైసీపీ నాయకులు చెప్పగలరా? అక్కడ వైసీపీ ప్రభుత్వం వాడిన మార్బుల్స్, ఇంటీరియర్ ఖర్చుతో పోలిస్తే అమరావతి ప్రజా భవనాల వ్యయం చాలా తక్కువని తెలుసుకోవాలి.

**భారీ భవనాలకు లోతైన పైల్ ఫౌండేషన్, భారీ రాఫ్ట్ ఫౌండేషన్**

అమరావతిలో నిర్మించే భవనాలు వందేళ్లపాటు నిలిచి ఉండేలా, అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేసినవి. సెక్రటేరియట్ 5 టవర్ల నిర్మాణానికి దాదాపు రూ.4,688 కోట్లు కేటాయించారు. 5 టవర్లలో ఒకటి హెచ్‌ఓడీల కోసం 45 అంతస్థులతో, మిగిలిన నాలుగు సచివాలయ టవర్లు 40 అంతస్థులతో నిర్మిస్తున్నారు. వీటి మొత్తం విస్తీర్ణం సుమారు 68.88 లక్షల చదరపు అడుగులు. అంటే చదరపు అడుగుకు అయ్యే ఖర్చు సుమారు రూ.6,800. అసెంబ్లీ భవనం దీని విస్తీర్ణం 11.22 లక్షల చ.అడుగులు. అంచనా వ్యయం రూ.765 కోట్లు. అంటే చదరపు అడుగుకు సుమారు రూ.6,818, హైకోర్టు భవనం 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణం. వ్యయం రూ 1,049 కోట్లు. అంటే చదరపు అడుగుకు దాదాపు రూ5,162 మాత్రమే. వైసీపీ ప్రచారం చేస్తున్నట్టు చదరపు అడుగుకు రూ.12,000 - రూ.14,000 అనేది కేవలం అసత్య ప్రచారమే. వ్యయం పెరగడానికి కారణాలు.. అమరావతిలో నల్ల రేగడి మట్టి ఉన్నందున, పునాదులు చాలా లోతుగా వేయాల్సి ఉంటుంది. దీనివల్ల సాధారణ ప్రాంతాలకంటే ఖర్చు 20-30శాతం పెరుగుతుంది. 2017-18లో ఉన్న రేట్లతో పోలిస్తే ప్రస్తుతం సిమెంట్, స్టీల్ ధరలు 40-50శాతం పెరిగాయి. గత ఐదేళ్లు పనులు ఆగిపోవడంవల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. భారీ భవనాల బరువును తట్టుకునే విధంగా లోతైన పైల్ ఫౌండేషన్ మరియు భారీ రాఫ్ట్ ఫౌండేషన్ వేయడం వలన సాధారణ భవనాలకంటే 20నుంచి 30శాతం అదనపు ఖర్చు అవుతున్నతున్నట్టు సమాచారం. కృష్ణా నది సమీపంలో ఉండటం వల్ల తేమను తట్టుకునే ప్రత్యేక రసాయనాలు, స్టీల్ వినియోగించాల్సి ఉంటుంది. ఒక సాధారణ ఇల్లు కట్టుకునే ధరతో, ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణాన్ని పోల్చడం వైసీపీ అజ్ఞానానికి, కుట్రపూరిత ఆలోచనలకు నిదర్శనం. ఇప్పటికైనా అమరావతిపై విద్వేషం మాని విజ్ఞత ప్రదర్శించండి. రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ అపనిందలు మానుకోవాలి.

**- నీరుకొండ ప్రసాద్**

# రైతుల చేతికే భూముల డిజిటల్ లాకింగ్

- భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం
- రెండేళ్లకే అసైన్డ్ ఇళ్ల పట్టాలపై సర్వహక్కులు
- సింగపూర్ పాలనా విధానాల అనుసరణ
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వం విధ్వంస పాలన నుంచి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సచివాల యంలో ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. సూపర్‌సిక్స్‌కు మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. రెవెన్యూ వ్యవస్థలోనూ ఈ రెండేళ్ల లో సమూల సంస్కరణలు తెచ్చామని వివరించారు. భూ రికార్డులు తారుమారు చేయడానికి ఎటువంటి అస్కారం లేకుండా ప్రతి దశలోనూ భూ యజమానికి ఈకేవైసీ సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. పట్టా భూముల 1బీ, అడంగల్‌ను ఆన్‌లైన్‌లో భూ



యజమానులే స్వంతంగా లాక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. భూయజమానుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు చేసే అవకాశం ఉండదని తెలిపారు. కొత్త పాస్ బుక్ కూడా ఈకేవైసీ చేసి డ్రాఫ్ట్ పాస్ పుస్తకాన్ని రైతులకు చూపించి వారు సంతృప్తి చెందిన తర్వాతే ముద్రణకు పంపిస్తున్నామని వెల్లడించారు. పేదలకు అసైన్ చేసిన ఇళ్ల పట్టాల కు గతంలో పదేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### స్థలాల క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

పట్టణ గరిష్ఠ భూ పరిమితి చట్టం కింద నిషేధ జాబితాలో ఉన్న స్థలాల క్రమబద్ధీకరణ గడువు తేదీని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగిస్తున్నాం. విలేజ్ సర్వీసు ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ 1.36 లక్షల ఎకరా లకు విముక్తి కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 33,440 ఎకరాల షరతుల గల పట్టా భూములు ఉండగా 33,012 ఎకరాల భూములపై కూడా రైతులకు పూర్తి హక్కులు కల్పించినట్లు తెలిపారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన భూములను రద్దు పరిచే అధికారాన్ని కలెక్టర్లు సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్లను అనుసం ధానించి బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూమి రికార్డులకు అత్యు న్నత భద్రత కల్పిస్తున్నామని వెల్లడించారు.

### సింగపూర్ పర్యటనలో ఎంతో నేర్చుకున్నాం

వారంరోజుల పాటు సాగిన సింగపూర్ పర్యటనలో పాలనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణ గ్రామ, వార్డుల రూపంలో భారీ వ్యవస్థ ఉండగా.. సింగపూర్ తన పనులను ఖచ్చితత్వంతో సమన్వ యంతో చేయడంలో మేటి అన్నారు. మనం 500 రకాల సేవ లు అందిస్తున్నా సింగపూర్‌లాగా వాటిని ఒకేచోట సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇక్కడ ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి ఉండగా వాటికి సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించి పనిచేయించాలన్నా రు. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌళికవసతులను సిద్ధం చేసి ఉంచేలా చూడా ల్సిన అవసరం ఉందన్నారు. సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసేలా చూసుకోవాలి. సింగపూర్ విధానాలను మేళవింపు చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మారుతుందని పేర్కొన్నారు.

# సింగపూర్ మోడల్‌తో అత్యుత్తమ పౌరసేవలు

- 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- జిల్లాల సమగ్రపాలన, రియల్‌టైమ్ మానిటరింగ్,
- ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం
- కలెక్టర్ల సదస్సులో మంత్రి సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): సింగపూర్ పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సంస్కరణలకు వేగం పెంచేందుకు 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గురువారం సచివాల యంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సింగపూర్ పర్యటనపై సమగ్ర నివేదికను సమర్పించారు. సింగ పూర్ పర్యటన ద్వారా విలువైన సమాచారాన్ని తెలుసుకోగలిగా మని, దీన్ని ఏపీలో అమలు చేసే దిశగా ముఖ్యమంత్రికి తమ అనుభవాల్ని నివేదించామని మంత్రి తెలిపారు. సింగపూర్ పర్యటన... పరిపాలన, డిజిటల్ గవర్నెన్స్, శాఖల మధ్య సమన్వ యం, ప్రజాకేంద్రీకృత సేవలపై విలువైన అవగాహన కల్పించిం దని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆరుగురు సభ్యుల మంత్రివర్గ ప్రతినిధి బృందం ఏడురోజుల పాటు సింగపూ ర్‌లో విస్తృత స్థాయి అధ్యయనం నిర్వహించినట్లు వివరించారు. నిపుణుల నేతృత్వంలోని సమావేశాలు, మంత్రులతో చర్చలు, కేస్ స్టడీలు, సిమ్యులేషన్ వ్యాయామాలు, మౌలిక సదుపాయాల క్షేత్ర పర్యటనల ద్వారా పాలనా వ్యవస్థల అమలు తీరు ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు. "దార్శనికతకు క్రమశిక్షణతో కూడిన కాలపరిమితి అమలు జతకట్టినప్పుడే పాలన ఫలిస్తుంది. ఆంధ్రప్ర దేశ్‌లో నాయకత్వం, విజన్ ఉన్నాయి. ఇప్పుడు అమలు యంత్రాం గాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### 'హోల్ ఆఫ్ గవర్నమెంట్' మోడల్ అధ్యయనం

సింగపూర్‌లో శాఖల మధ్య నిరంతర సమన్వయం, డేటా సమీకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రజాసేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి తెలిపారు. అక్కడి "హోల్-ఆఫ్-గవర్న మెంట్" విధానం ఆధారంగా రాష్ట్రంలో కూడా సమగ్ర జిల్లా పాలన వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడిం చారు. ప్రభుత్వ గృహ నిర్మాణ కాలనీల్లో ఆరోగ్య సేవలు, క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, ఆహార కేంద్రాలు, పౌర సేవలను ఏకీకృతం చేసిన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల నమూనా ప్రతినిధి బృందాన్ని ఆకట్టుకుందని పేర్కొన్నారు.

### జురాంగ్ పోర్టు, ఆటోమేటెడ్ వ్యవస్థల పరిశీలన

సింగపూర్‌లోని జురాంగ్ పారిశ్రామిక ప్రాంతం, ప్రపంచం లోనే అతిపెద్ద స్వయంచాలిత ఓడరేవులలో ఒకదాన్ని సందర్శించి నట్లు మంత్రి తెలిపారు. అక్కడ కంటైనర్ రవాణా, లాజిస్టిక్స్ కార్యకలాపాలు స్వయం ప్రతిపత్తి వ్యవస్థలు, కేంద్రీకృత కమాండ్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న తీరు అధ్యయనం చేసినట్లు చెప్పారు.

### వాతావరణ మార్పులు, విపత్తు నిర్వహణపై దృష్టి

వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణ ప్రణాళిక, నీటి నిర్వహణ, వరద నియంత్రణ, పచ్చదనం వంటి కార్యక్రమాలు సింగపూర్ ప్రత్యేకతగా నిలిచాయని పేర్కొన్నారు. మహమ్మారి వంటి విపత్తులు వచ్చినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, అత్యవసర సన్నద్ధత, సాంకేతికత ఆధారిత పాలనపై అక్కడి అను భవాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. కొవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ అభివృద్ధి, భారీ టీకా కార్యక్రమాలు, ఇతర దేశాల కు వైద్య సహాయం అందించిన భారత అనుభవాన్ని కూడా ప్రతి నిధి బృందం సింగపూర్ అధికారులతో పంచుకున్నట్లు చెప్పారు.

### 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రధానాంశాలు

సమగ్ర జిల్లా పాలన, రియల్‌టైమ్ పర్యవేక్షణ వ్యవస్థలు, పౌర అభిప్రాయ సేకరణ యంత్రాంగాలు, ఏకీకృత ఫిర్యాదు పరిష్కార వేదికలు, శాఖల మధ్య సమన్వయం, డిజిటల్ ఆరోగ్య సేవలు, విపత్తు నిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ, సహజ వ్యవసాయ ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగపూర్ ఉత్తమ పాలనా విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అనుసరిస్తే రాష్ట్రంలో ప్రజాసేవల సామర్థ్యం గణనీ యంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## వైద్యసేవలే కాదు..
# సామాజిక సేవలోనూ ఆదర్శం

*అనాథలకు, వృద్ధులకు 108 చేయూత - పోషకాహారం, మజ్జిగ, రొట్టెల పంపిణీ*




అమరావతి(చైతన్యరథం): ప్రమాదాల్లో, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటమే కాదు.. సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలవడంలో 108 భవ్య హెల్త్ సర్వీసెస్ తమ ప్రత్యేకత ను చాటుకుంటోంది. కేవలం అత్యవసర వైద్యసేవలకు మాత్ర మే పరిమితం కాకుండా మానవీయ విలువలకు ప్రాధాన్యత నిస్తూ నిరుపేదలకు ఆపన్నహస్తం అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోంది. ఇందులో భాగంగా గుంటూరు, ఒంగోలు జిల్లాల్లో నిరాశ్రయులైన వృద్ధులు, అనాథల కోసం ప్రత్యేక సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఒంగోలు, గుంటూరు నగరాల్లోని ప్రధాన వీధుల్లో నివసిస్తున్న అనాథలకు, వృద్ధులకు 108 యాజమాన్యం బ్రెడ్, మజ్జిగ పంపిణీ చేసింది. వడదెబ్బ నివారణ ఎండ వేడికి డీహైడ్రేషన్ బారిన పడకుండా మజ్జిగను అందజేసి నిస్సహాయు ల ఆకలిని, దాహం తీర్చి తమ ఉదారతను చాటుకున్నారు. ఆహార పంపిణీతో పాటు, వీధుల్లో నివసించే వృద్ధుల ఆరోగ్య స్థితి గతులను 108 సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. 108 సిబ్బంది స్వయంగా వీధుల్లో తిరుగుతూ ఆదరణ లేని వృద్ధులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. 108 భవ్య హెల్త్ సర్వీసెస్ అంటే కేవలం అంబులెన్స్ వాహనం మాత్రమే కాదని, అది ఒక భరోసా అని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టమైంది. బాధితులకు వైద్యం అందించడమే కాకుండా ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటడం ద్వారా సంస్థ యాజమాన్యం, సిబ్బంది సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారు.

# అమరావతిలో కొత్త విద్యాశకం

- వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- ఆదిత్యతో ఏపీ సీఆర్డీఏ కీలక ఒప్పందం
- నిడమర్రులో లీజు ప్రాతిపదికన భూమి



అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభు త్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీ య స్థాయి వైద్య విద్య, నైపుణ్యాధారిత శిక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీతో ఏపీ సీఆర్డీఏ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాజధానిలో మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు అంశంపై గురువారం లీజు ఒప్పంద ప్రక్రియ అధికారికంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం మంగళ గిరి మండలం నిడమర్రు గ్రామ పరిధిలో సుమారు 23 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన సీఆర్డీఏ కేటాయించింది. ఈ ఒప్పంద కార్యక్రమం సీఆర్డీఏ కార్యాల యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఆర్డీఏ డైరెక్టర్ చిరాన్ రాయ్, ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఆద్విక్ బొల్లినేని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం ఆదిత్య ఎడ్యుకేషన్ ప్రతినిధులు తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా.. మారుతున్న కాలానికి అనుగు ణంగా నైపుణ్యాధారిత ఉన్నత విద్యను అందించ డమే తమ ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు విస్తృ తమైన పరిశోధనలకు అవకాశం కల్పిస్తూ.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ సంస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

# పెట్టుబడుల ఆకర్షణలో అభివృద్ధి బాటలు

- 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర విజన్ సాకారం
- సానుకూల దృక్పథంతో ముందుకుసాగాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎస్ సాయిప్రసాద్



*అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎస్ సాయిప్రసాద్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను రీ-ఫోకస్ చేసేందుకు కలెక్టర్ల కాన్సరెన్స్ ఉపకరిస్తోందని తెలిపారు. సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్-సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశం. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారమవుతుంది. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమని తెలిపారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్ర మాలను సమర్థవంతంగా ప్రజల చెంతకు తీసుకువెళ్లాలని సూచిం చారు. సానుకూల దృక్పథంతో ముందుకువెళుతూ నిర్ణ యాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదని స్పష్టం చేశారు.*





# ప్రజలకు మెరుగైన జీవనం..
# ప్రతి పైసా వారి కోసమే ఖర్చు

- లోపాలు సరిచేసుకుంటూ ఆదాయం పెంచుకోవాలి
- డిజిటల్ ఇన్‌ఫ్రాను సమర్థంగా వినియోగించుకోవాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దిశానిర్దేశం చేశారు. ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఏపీ ముందుకువెళుతోందని, ప్రజలకు ఏం మేలు జరుగుతుందోననే అంశాన్ని ఆలోచించి ప్రతి పైసా ఖర్చు చేస్తున్నా మని వివరించారు. ప్రజలకు మెరుగైన జీవితం కల్పించేలా ప్రాధా న్యతలను మార్చుకుంటూ వెళుతున్నామని వివరించారు. వ్యవస్థలో లోపాలను సవరించుకుంటూ ఆదాయాలను పెంచుకోవాలి. రాష్ట్రంలోని డిజిటల్ ఇన్‌ఫ్రాను సమర్థంగా వినియోగించుకోవాలి. వృథా ఖర్చులను తగ్గించుకుని అభివృద్ధి కోసం వ్యయాలను పెంచా ల్సి ఉంది. ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు పెట్టాలి. ప్రజలకు ఫలితాలను చూపించేలా పనిచేయాలి. బడ్జెట్‌ను దాటి ప్రతిపాదనలు చేయటం సరికాదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులు అవసరమో దానిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జీఎస్‌డీపీ 15.53% వృద్ధి లక్ష్యం

### స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలి: ప్లానింగ్ చీఫ్ సెక్రటరీ పీయూష్‌కుమార్



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)పై రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి పీయూష్‌కుమార్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, జిల్లా స్థాయి పురోగతి, డేటా ఆధారిత పరిపా లన, స్వర్ణాంధ్ర 2047 దార్శనికత అమలుపై వివరించారు. 2047-48 నాటికి రాష్ట్ర జీఎస్డీపీని రూ.308 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలనే లక్ష్యంతో ప్రభు త్వం సమగ్ర ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా "పది సూత్రాలు" మిషన్ ఫ్రేమ్‌వర్కును అమలు లోకి తీసుకువచ్చారు. అభివృద్ధి పురోగతిని నిరంతరం కొలిచేందు కు 651 కీలక పనితీరు సూచికలతో కూడిన సమగ్ర డ్యాష్ బోర్డును రూపొందించారు. సదస్సులో 2025-26 ఆర్థిక సంవత్స రపు పనితీరును సమీక్షిస్తూ రాష్ట్రం రూ.17.62 లక్షల కోట్ల జీఎస్డీపీతో 10.75% వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించారు. దేశ సగటుతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతిగా పేర్కొన్నారు. వ్యవసాయం అనుబంధ రంగం 7.83% వృద్ధి, చేపల పెంపకం రంగం 19.07% వృద్ధితో అత్యుత్తమ పనితీరు కనబరిచింది. నిర్మాణ రంగం 13.05%, కమ్యూనికేషన్స్ రంగం 17.05%, బ్యాంకింగ్ భీమా రంగం 15.45% వృద్ధిని సాధించాయి. పరిశ్ర మల రంగం మొత్తం మీద 9.53%, సేవల రంగం 12.94% వృద్ధిని నమోదు చేశాయి. ఈ పురోగతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని సూచిస్తున్నదని అధికారులు వివరించారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే బాపట్ల జిల్లా 19.19% వృద్ధితో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. విశాఖ పట్నం జిల్లా రూ.1,61,009 కోట్ల జీడీడీపీతో రాష్ట్ర ఆర్థిక కేంద్రం గా నిలవగా తలసరి ఆదాయంలో కూడా రూ.6.58 లక్షలతో మొదటిస్థానం దక్కించుకుంది. ఎన్టీఆర్, కృష్ణా, తిరుపతి, ఏలూరు జిల్లాలు కూడా ఉన్నత ఆర్థిక పనితీరును నమోదు చేశాయి. 2026-27 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించింది. జీఎస్డీపీని రూ.20.36 లక్షల కోట్లకు పెంచి 15.53% వృద్ధి సాధించాలన్నది ప్రధాన లక్ష్యం. వ్యవసా యం అనుబంధ రంగం 14.04%, పరిశ్రమల రంగం 17. 47%, సేవల రంగం 15.80% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఉపరంగాల వారీగా చూస్తే చేపల పెంపకం రంగానికి 20.66%, నిర్మాణ రంగానికి 20.5%, మైనింగ్‌కు 18%, తయారీ రంగానికి 15.5%, వాణిజ్యం-హోటళ్లు-రెస్టారెంట్లకు 16.5%, బ్యాంకింగ్ భీమాకు 16% వృద్ధి లక్ష్యాలను నిర్ణయించారు. తలసరి ఆదా యాన్ని రూ.2,94,507 నుంచి రూ.3,39, 404కు పెంచి 15.24% వృద్ధిని సాధించాలన్నది మరో కీలక లక్ష్యంగా పేర్కొన్నారు.

### స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు శిక్షణ

స్వర్ణ ఆంధ్ర లక్ష్యాల సాధనలో కెపాసిటీ బిల్డింగ్ కార్యక్ర మాలను కీలక భాగంగా గుర్తించారు. జాతీయ ఆదాయ లెక్కింపు పద్ధతులు, జీవీఏ-జీడీడీపీ అంచనాలు, హై-ఫ్రీక్వెన్సీ డేటా విశ్లేష ణ, ఇతర రాష్ట్రాలు, దేశాల ఉత్తమ పద్ధతులపై మూడునెలల పాటు రాష్ట్ర, జిల్లాల స్థాయిల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 200 మంది మాస్టర్ ట్రైనర్లను తయారు చేసి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల అమలులో వారిని భాగస్వాములుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నెల 15న ప్రారంభించి ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు.

# రైతులకు వ్యవ'సాయం'

- విజయనగరానికి యంత్ర పరికరాలు
- రూ.4.54 కోట్ల నిధుల కేటాయింపు
- రూ.1.96 కోట్ల వరకూ రైతన్నకు రాయితీ
- అన్నదాతకు కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం
- వైసీపీ పాలనలో నిలిచిన పథకాల పునరుద్ధరణ




విజయనగరం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటోంది. గత వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన పథకాలను, రాయితీలను పునరుద్ధరిస్తోంది. ఖరీఫ్ ప్రారంభంలోనే వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించేం దుకు నిర్ణయించింది. రూ.4.54 కోట్ల విలువైన యంత్రాలు అం దజేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రాంతాల వారీగా అందుబా టులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 40 హెచ్‌పీ ట్రాక్టర్లకు రూ.1.11 కోట్లు, ట్రాక్టర్‌తో ఉపయోగించే పరికరాలకు రూ.50. 89 లక్షలు, విత్తునాటే యంత్రాలు రూ.3.31 లక్షలు, పవర్ టిల్లర్లు రూ.71.45 లక్షలు, కోత నూర్పిడి యంత్రాలు రూ. 19.93 లక్షలు, ఇతర పరికరాలకు రూ.1.95 కోట్లు కేటాయించింది. తద్వారా రైతులకు రాయితీ కింద రూ.1.96 కోట్లు దక్కనున్నాయి. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 867 మంది రైతులకు రూ.4.53 కోట్ల విలువైన యంత్రాలు, పరికరాలు అందించింది. వాటి ద్వారా రైతులకు రూ.1.96 కోట్లు రాయితీ దక్కింది. సాగు యంత్రాల వల్ల వ్యవసాయంలో కూలీల కొరత అధిగమించడంతో పాటు పెట్టుబడి కూడా ఆదా కానుంది. ముఖ్యంగా ఈ పథకంలో భాగంగా రైతులకు మినీ ట్రాక్టర్లు, దమ్ము నాగళ్లు, దుక్కిసెట్లు, స్ప్రేయర్లు, కట్టర్లు, పవర్ టిల్లర్స్, వీడర్స్, రోటోవేటర్స్ వంటివి అందనున్నాయి.

### అర్హులైన రైతుల ఎంపిక

గత ఏడాది ఆయా నియోజకవర్గాల పరిస్థితులను అనుసరించి రైతులను ఎంపిక చేశారు. గజపతినగరం నియోజకవర్గంలో అత్యధికంగా 251 మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. రూ.1.37 కోట్లతో యంత్ర పరికరాలు అందించారు. బొబ్బిలిలో 183 మంది రైతులకు రూ.95 లక్షల యంత్ర పరికరా లు, రాజాంలో 178 మంది రైతులకు రూ.74 లక్షల విలువ చేసే యంత్ర పరికరాలు, ఎస్.కోటలో 84 మంది రైతులకు రూ.45 లక్షలు విలువ చేసే పరికరాలు, నెల్లిమర్లలో 81 మంది రైతులకు రూ.55 లక్షలు విలువచేసే పరికరాలు, చీపురుపల్లిలో 70 మంది రైతులకు రూ.36 లక్షలు విలువచేసే పరికరాలు, విజయనగరం నియోజకవర్గంలో 20 మంది రైతులకు రూ.10.25 లక్షలు విలువ చేసే యంత్రాలు అందించారు.




# మహానాడు సమన్వయ కన్వీనర్‌గా లోకేష్

## విజయవంతానికి 19 కమిటీల నియామకం

అమరావతి (చైతన్యరథం): శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు–2026ను నిర్వహించనున్నారు. ఈ మహానా డు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమిం చింది. మొత్తం 19 కమిటీలను నియమించింది. సమన్వయ కమి టీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్‌ను నియమించింది. పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో ఆహ్వాన కమిటీని, యనమల రామకృష్ణుడు నేతృత్వంలో తీర్మానాల కమిటీ, పయ్యావుల కేశవ్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో సభా నిర్వహణ కమిటీ, అచ్చెన్నాయుడు నేతృత్వంలో వసతి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మహానాడు మే 27న ప్రారంభమై 29వ తేదీతో ముగియనుంది. ఈ మహానాడు నిర్వ హణ కోసం మే 6న ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమిపూజ నిర్వహిం చారు. మొదటి రెండురోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని అంచనా వేస్తున్నారు. మూడోరోజు బహి రంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలివస్తారని అంచనా వేస్తున్నారు.

### సమన్వయ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | నారా లోకేష్ | నేషనల్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | పల్లా శ్రీనివాసరావు | రాష్ట్ర పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | ఎన్ఎండి ఫరూఖ్ | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | అనగాని సత్య ప్రసాద్ | పొలిట్ బ్యూరో సభ్యులు, మంత్రివర్యులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | బిసి జనార్ధన్ రెడ్డి | పొలిట్ బ్యూరో సభ్యులు, మంత్రివర్యులు | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | కింజరాపు అచ్చెన్నాయుడు | పొలిట్ బ్యూరో సభ్యులు, మంత్రివర్యులు | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | పార్లమెంట్ సభ్యులు | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | రాజేష్ కిలారు | జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | బీద రవిచంద్ర | ఎమ్మెల్సీ, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | మంతెన సత్యనారాయణ రాజు | జోనల్ కోఆర్డినేటర్, ముఖ్యమంత్రి గారి టూర్ కోఆర్డినేటర్ | సభ్యులు |

### ఆహ్వాన కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | పల్లా శ్రీనివాసరావు | రాష్ట్ర పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్యే | కన్వీనర్ |
| 2 | తెలంగాణ | బక్కని నరసింహులు | పొలిట్‌బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 3 | అండమాన్ | మాణిక్యం యాదవ్ | రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, అండమాన్ నికోబార్ దీవులు | కన్వీనర్ |

### తీర్మానాలు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | యనమల రామకృష్ణుడు | పొలిట్‌బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి | ఎమ్మెల్యే, జాతీయ అధికార ప్రతినిధి | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | కాలవ శ్రీనివాసులు | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | గురజాల మాల్యాద్రి | నాలెడ్జ్ కమిటీ ఛైర్మన్ | కో కన్వీనర్ |
| 5 | ఆంధ్రప్రదేశ్ | ఎస్ సవిత | మంత్రివర్యులు | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | ఎంఎ షరీఫ్ | పొలిట్‌బ్యూరో సభ్యులు, మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఏపీ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | నక్కా ఆనంద బాబు | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | కూన రవి కుమార్ | ఎమ్మెల్యే & రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | వర్ల రామయ్య | పొలిట్‌బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | కిమిడి కళా వెంకటరావు | ఎమ్మెల్యే & రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | పి. అశోక్ బాబు | మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | పంచుమర్తి అనురాధ | ఎమ్మెల్సీ, చీఫ్ విప్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | పి. కృష్ణయ్య | ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు ఛైర్మన్ | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | నీలాయపాలెం విజయ్ కుమార్ | రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ఛైర్మన్, జాతీయ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 15 | తెలంగాణ | చిలువేరు కాశీనాథ్ | మాజీ కేంద్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 16 | తెలంగాణ | సామా భూపాల్ రెడ్డి | మాజీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 17 | తెలంగాణ | నెల్లూరి దుర్గా ప్రసాద్ | మాజీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |

### వసతి ఏర్పాట్లు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | కింజరాపు అచ్చెన్నాయుడు | పొలిట్ బ్యూరో సభ్యులు, మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | బీద రవిచంద్ర | ఎమ్మెల్సీ, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | వీరంకి వెంకట గురుమూర్తి | పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ | కో కన్వీనర్ |
| 5 | ఆంధ్రప్రదేశ్ | పాశం సునీల్ కుమార్ | ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | డా. నూకసాని బాలాజీ | రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ & జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | తెనాలి శ్రావణ్ కుమార్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు , ఎమ్మెల్యే | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి | జోనల్ కోఆర్డినేటర్, మినిమం వేజెస్ బోర్డు ఛైర్మన్ | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | ఇంటూరి నాగేశ్వర రావు | ఎమ్మెల్యే | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | పేరాబత్తుల రాజశేఖరం | ఎమ్మెల్సీ | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | జి.నరసింహ యాదవ్ | యాదవ కార్పొరేషన్ ఛైర్మన్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | మన్నె సుబ్బారెడ్డి | రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | కెకె చౌదరి | ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | గంగోడు నాగేశ్వర రావు | డి.సి.యం.ఎస్. ఛైర్మన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |
| 15 | ఆంధ్రప్రదేశ్ | చేజర్ల వెంకటేశ్వర రెడ్డి | పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 16 | ఆంధ్రప్రదేశ్ | శిష్ట్లా లోహిత్ | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 17 | ఆంధ్రప్రదేశ్ | వేనాటి సతీష్ రెడ్డి | మాజీ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 18 | ఆంధ్రప్రదేశ్ | బొమ్మి సురేంద్ర | మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |

# మహానాడు నిర్వహణకు 18 కమిటీలు

## వసతి ఏర్పాట్లు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 19 | ఆంధ్రప్రదేశ్ | రంగినేని చెంచయ్య నాయుడు | మార్కెట్ కమిటీ చైర్మన్, పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 20 | తెలంగాణ | బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ | మాజీ కేంద్ర పార్టీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు | సభ్యులు |
| 21 | తెలంగాణ | షేక్ ఆరిఫ్ | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 22 | తెలంగాణ | కేతినేని హరీష్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |

## సభా నిర్వహణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | పయ్యావుల కేశవ్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | కింజరాపు రామ్మోహన్ నాయుడు | కేంద్ర మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 3 | ఆంధ్రప్రదేశ్ | ఎం.ఎస్. రాజు | ఎమ్మెల్యే, పార్లమెంట్ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు | సభ్యులు |
| 4 | తెలంగాణ | నన్నూరి నర్సి రెడ్డి | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 5 | తెలంగాణ | తిరునగరి జ్యోత్స్న | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 6 | తెలంగాణ | నందమూరి సుహాసిని | మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు | సభ్యులు |

## భోజనాల ఏర్పాట్లు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | బిసి జనార్ధన్ రెడ్డి | మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | ఆనం రామనారాయణ రెడ్డి | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | అనగాని సత్య ప్రసాద్ | మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | దామచర్ల సత్యనారాయణ | జోనల్ కో-ఆర్డినేటర్, మారిటైం బోర్డు చైర్మన్ | కో కన్వీనర్ |
| 5 | ఆంధ్రప్రదేశ్ | జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) | పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే & టీటీడీ బోర్డు సభ్యులు | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | బొల్లినేని రామారావు | మాజీ ఎమ్మెల్యే, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | ఎండీ నజీర్ | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి | జోనల్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | చింతమనేని ప్రభాకర్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | కావ్య కృష్ణ రెడ్డి | ఎమ్మెల్యే | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | కాకర్ల సురేష్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | కురుగొండ్ల రామకృష్ణ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | పనబాక లక్ష్మి | పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | వైకుంఠం జ్యోతి | నియోజకవర్గ ఇంచార్జి | సభ్యులు |
| 15 | ఆంధ్రప్రదేశ్ | మెట్టుకూరు ధనుంజయ రెడ్డి | డిసిసిబి చైర్మన్ | సభ్యులు |
| 16 | ఆంధ్రప్రదేశ్ | కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి | రాష్ట్ర అధికార ప్రతినిధి | సభ్యులు |
| 17 | ఆంధ్రప్రదేశ్ | రూప్ కుమార్ యాదవ్ | నెల్లూరు మాజీ డిప్యూటీ మేయర్ | సభ్యులు |
| 18 | ఆంధ్రప్రదేశ్ | వేమిరెడ్డి పట్టాభిరామి రెడ్డి | సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ | సభ్యులు |
| 19 | ఆంధ్రప్రదేశ్ | వేములకొండ శ్రీనివాస్ | గుంటూరు పార్లమెంట్ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు | సభ్యులు |
| 20 | ఆంధ్రప్రదేశ్ | కొల్ల నాగేశ్వరరావు | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 21 | ఆంధ్రప్రదేశ్ | బొమ్మన శ్రీధర్ | రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ | సభ్యులు |
| 22 | ఆంధ్రప్రదేశ్ | జెట్టి రాజగోపాల్ రెడ్డి | పెన్నా - డెల్టా ప్రాజెక్టు చైర్మన్ | సభ్యులు |
| 23 | ఆంధ్రప్రదేశ్ | జంగాల వెంకటేష్ | గుంటూరు పార్లమెంట్ మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 24 | తెలంగాణ | బండి పుల్లయ్య | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే | సభ్యులు |
| 25 | తెలంగాణ | అజ్మీరా రాజు నాయక్ | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 26 | తెలంగాణ | నల్లెల కిషోర్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |
| 27 | తెలంగాణ | జనగం నర్సింగ్ రావు | మాజీ రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 28 | అండమాన్ | సి.హెచ్. వి.వి. సత్య నారాయణ | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |

## మీడియా కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | వంగలపూడి అనిత | మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | కొలుసు పార్థసారథి | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | కంభంపాటి రామ్మోహన్ రావు | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | బుద్దా వెంకన్న | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | బైరెడ్డి శబరి | జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | గుణపాటి దీపక్ రెడ్డి | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, సీడాప్ చైర్మన్ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | ఆనం వెంకట రమణ రెడ్డి | జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, ఆక్వా కల్చర్ చైర్మన్ | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | కావలి గ్రీష్మ | ఎమ్మెల్సీ & రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | బి.వి. వెంకట రాముడు | రాష్ట్ర మీడియా సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | దారపనేని నరేంద్ర | రాష్ట్ర మీడియా సమన్వయకర్త | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | డూండి రాకేష్ | ఏపీ ఆర్య వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర అధికార ప్రతినిధి | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | బి. శ్రీధర్ వర్మ | మాజీ జోన్ 4 మీడియా కోఆర్డినేటర్ | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | కాసరనేని జస్వంత్ | యువత నాయకులు | సభ్యులు |
| 15 | ఆంధ్రప్రదేశ్ | యడవల్లి రామకృష్ణ | సోషల్ మీడియా సభ్యులు | సభ్యులు |
| 16 | తెలంగాణ | కాట్రగడ్డ ప్రసూన | మాజీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే | సభ్యులు |
| 17 | తెలంగాణ | టీడీపీ ప్రకాష్ రెడ్డి | మాజీ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ | సభ్యులు |
| 18 | తెలంగాణ | బత్తుల వేణుగోపాల్ బాబు | మాజీ మీడియా కమిటీ సభ్యులు | సభ్యులు |

## ఆర్థిక వనరుల కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | అనగాని సత్య ప్రసాద్ | పొలిట్ బ్యూరో సభ్యులు, మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | పయ్యావుల కేశవ్ | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | పొంగూరు నారాయణ | మంత్రివర్యులు | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | ఆనం రామ నారాయణ రెడ్డి | మంత్రివర్యులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | టిజి భరత్ | మంత్రివర్యులు | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | ఎంపీ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | బీద మస్తాన్ రావు | రాజ్యసభ, ఎంపీ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | లావు శ్రీ కృష్ణ దేవ రాయలు | పార్లమెంటరీ పార్టీ నాయకులు, ఎంపీ | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | మాగుంట శ్రీనివాసుల రెడ్డి | ఎంపీ | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | కేశినేని చిన్ని | ఎంపీ | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | మతుకుమిల్లి శ్రీ భరత్ | ఎంపీ | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | సానా సతీష్ బాబు | రాజ్యసభ ఎంపీ, జాతీయ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | దగ్గుమళ్ళ ప్రసాద్ రావు | ఎంపీ, పొలిట్ బ్యూరో సభ్యులు | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | భాష్యం రామకృష్ణ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 15 | తెలంగాణ | గద్దె పద్మావతి | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 16 | తెలంగాణ | కురపాటి వెంకటేశ్వర్లు | మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 17 | తెలంగాణ | ముత్తినేని సాయిదేశ్వర రావు | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |

## జనసమీకరణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | గొట్టిపాటి రవి కుమార్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | ఎన్ అమర్‌నాథ్ రెడ్డి | ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | జి.వి.ఆంజనేయులు | ఎమ్మెల్యే, చీఫ్ విప్ | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | బి రామ్ గోపాల్ రెడ్డి | ఎమ్మెల్సీ, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | కో కన్వీనర్ |

# మహానాడు నిర్వహణకు 19 కమిటీలు

## సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | గుమ్మడి సంధ్యా రాణి | మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | పంతగాని నరసింహ ప్రసాద్ | మాజీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | పీతల సుజాత | జాతీయ ఉపాధ్యక్షులు, మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | గుమ్మడి గోపాల కృష్ణ | నాటక అకాడమీ చైర్మన్ | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | పొడపాటి తేజస్వి | ఏపీ సాంస్కృతిక కమిషన్ చైర్మన్ | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | జివిఎన్ శేఖర్ రెడ్డి | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | దోర్నాల హరిబాబు | మాజీ నెల్లూరు పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | సుధీర్ కట్టా | | సభ్యులు |
| 9 | తెలంగాణ | సూర్య దేవర లత | మాజీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 10 | తెలంగాణ | వై వెంకట గాంధీ | మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ | సభ్యులు |
| 11 | తెలంగాణ | రాము (సీనియర్ ఎన్టీఆర్ వేషధారి) | ఉప్పల్ నియోజకవర్గ నాయకులు | సభ్యులు |
| 12 | అండమాన్ | పి. కూర్మారావు | రాష్ట్ర కమిటీ సభ్యులు | సభ్యులు |

## ఫోటో ప్రదర్శన కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | టి డి జనార్ధన్ | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | కన్వీనర్ |
| 2 | తెలంగాణ | శ్రీపతి సతీష్ | మాజీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | దువ్వారపు రామారావు | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | బి.టి.నాయుడు | ఎమ్మెల్సీ, జోనల్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | నెలవల విజయశ్రీ | ఎమ్మెల్యే | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | టి. రమేష్ రెడ్డి | మాజీ ఎమ్మెల్యే | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | కలపట్టపు బుచ్చి రాంప్రసాద్ | రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | శాంత కుమారి | జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్‌పర్సన్ | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | తడకపల్లి సుధ | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | వడ్డెల్లి సాంబశివరావు | ఎన్టీఆర్ అభిమానుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 11 | తెలంగాణ | బత్తిని మురహరి గౌడ్ | మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 12 | తెలంగాణ | కోట సోమలింగం | మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 13 | తెలంగాణ | బొప్పన ప్రవీణ్ | ఎల్.బి. నగర్ నియోజకవర్గ నాయకులు | సభ్యులు |
| 14 | తెలంగాణ | ఎం బి రాజు | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |
| 15 | తెలంగాణ | కనూరి జయశ్రీ | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 16 | తెలంగాణ | శ్రీపతి సాయి సంప్రీత్ | సనత్‌నగర్ నియోజకవర్గ నాయకులు | సభ్యులు |
| 17 | అండమాన్ | బి. కాంతా రావు | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |

## ప్రతినిధుల నమోదు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | చింతకాయల విజయ్ | రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | చిరుమామిళ్ళ ప్రసాద్ | ఐటి | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | ఎస్ రాజశేఖర్ | APEWIDC చైర్మన్ | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | ఏవీ రమణ | మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి & శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | SMD ముస్తాఖ్ అహ్మద్ | మాజీ రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | కనకమేడల వీరాంజనేయులు | మాజీ తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర ఐటిడిపి టెక్నికల్ కన్వీనర్ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | దమ్మలపాటి కౌశిక్ | ఐటీడీపీ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | సోంపల్లి శ్రీకాంత్ | మాజీ ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | కొండయ్య చౌదరి కరుటూరి | మాజీ TPW ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | బగ్గు అర్చన | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | పనబాక భూలక్ష్మి | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 12 | తెలంగాణ | తాలికోట హరికృష్ణ (ITDP) | మాజీ రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు | సభ్యులు |
| 13 | తెలంగాణ | గౌండ్ల బాల కృష్ణ గౌడ్ | మాజీ ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు | సభ్యులు |
| 14 | తెలంగాణ | పరిమి శ్రీనాథ్ | మాజీ రాష్ట్ర ఐటీడీపీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 15 | తెలంగాణ | నిమ్మగడ్డ అరూప్ | మాజీ రాష్ట్ర ఐటీడీపీ జనరల్ సెక్రటరీ | సభ్యులు |
| 16 | అండమాన్ | జి.జె. ప్రసాద్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |

## సభ ప్రాంగణ పర్యవేక్షణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | నిమ్మల రామానాయుడు | మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | కొండపల్లి శ్రీనివాస్ | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి | ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | గౌతు శిరీష | ఎమ్మెల్యే & రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | ఆర్వీ సుజయ్ కృష్ణ రంగారావు | జోనల్ కోఆర్డినేటర్ & ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | పెందుర్తి వెంకటేష్ | ముఖ్యమంత్రి గారి టూర్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | పరుచూరి కృష్ణ | మాజీ రాష్ట్ర కార్యాలయ అహ్వాన కమిటీ సభ్యులు | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | బండారు హనుమంతురావు | జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ | సభ్యులు |
| 9 | తెలంగాణ | కుందరపు కృష్ణమాచారి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 10 | తెలంగాణ | పోగాకు జయరామ్‌చందర్ | రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షులు | సభ్యులు |
| 11 | తెలంగాణ | సాయి నాగార్జున | మాజీ పార్లమెంట్ యువత అధ్యక్షులు | సభ్యులు |

## అలంకరణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని) | ఎమ్మెల్యే | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | పుత్తా చైతన్య రెడ్డి | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | ముళ్లపూడి బాపిరాజు | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | ఆకెపోగు ప్రభాకర్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | వి.ఎస్. ముక్తియార్ | రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | షేక్ అబ్దుల్ అజీజ్ | వక్ బోర్డు చైర్మన్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | పొన్నెబోయిన చెంచు కిషోర్ | పార్లమెంట్ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | భీమనేని చిట్టిబాబు | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | మలిశెట్టి వెంకటేశ్వర్లు | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 10 | తెలంగాణ | కందికంటి అశోక్ కుమార్ గౌడ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 11 | తెలంగాణ | గుల్లపల్లి ఆనంద్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 12 | తెలంగాణ | కొండపల్లి రామ్ చందర్ రావు | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |



# మహానాడు నిర్వహణకు 19 కమిటీలు

## రవాణా కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | పొంగూరు నారాయణ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి | మంత్రివర్యులు | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | కొనకళ్ళ నారాయణ | ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్, జాతీయ పార్టీ కోశాధికారి | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | మద్దిపాటి వెంకట రాజు | ఎమ్మెల్యే & జోనల్ కోఆర్డినేటర్ | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | పి.ఎస్. మునిరత్నం | ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | పూల నాగరాజు | ఏపీఎస్ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, పీపీపీ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | చల్లా లక్ష్మీ ప్రసాద్ | ఏపీఐఐసి డైరెక్టర్ | సభ్యులు |
| 8 | తెలంగాణ | కపా కృష్ణ మోహన్ | మాజీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు | సభ్యులు |
| 9 | తెలంగాణ | యాదా గౌడ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 10 | తెలంగాణ | సంజయ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |

## వాహన పార్కింగ్ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | మంతెన రామరాజు | పొలిట్‌బ్యూరో సభ్యులు, ఏపీఐఐసీ ఛైర్మన్ | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | కావ్య కృష్ణ రెడ్డి | ఎమ్మెల్యే | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి | పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | గొట్టుముక్కల రఘురామరాజు | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | కుడుపూడి సత్తిబాబు | ఎ.పి. శెట్టి బలిజ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ (బుజ్జి) | మాజీ కార్పొరేటర్, గుంటూరు | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | గంజాం రాఘవేంద్ర | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | చెముకుల కృష్ణ చైతన్య | మాజీ రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | దాసిని చంద్ర శేఖర్ | | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | మామిడాల మధు | మాజీ నగర అధ్యక్షులు | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | జలదంకి సుధాకర్ | మాజీ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్, క్లస్టర్ ఇంఛార్జి | సభ్యులు |
| 12 | తెలంగాణ | ఇల్లందుల రమేష్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 13 | తెలంగాణ | పోలంపల్లి అశోక్ | మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు | సభ్యులు |
| 14 | తెలంగాణ | కట్టా వెంకటేష్ గౌడ్ | పార్లమెంట్ కన్వీనర్ | సభ్యులు |
| 15 | తెలంగాణ | సురేందర్ సింగ్ | హైదరాబాద్ పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |

## పరిశుభ్రత & సుందరీకరణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | వాసంశెట్టి సుభాష్ | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | కొమ్మారెడ్డి పట్టాభి రామ్ | స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ఛైర్మన్, కేంద్ర అధికార ప్రతినిధి | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి | నుడా ఛైర్మన్ | సభ్యులు |
| 4 | ఆంధ్రప్రదేశ్ | జెన్ని రమణయ్య | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | కాకర్ల తిరుమల నాయుడు | మాజీ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | పఠాన్ షబీర్ ఖాన్ | పార్లమెంట్ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | కేతు వెంకటరమణ రెడ్డి | క్లస్టర్ - కో కన్వీనర్ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | కొండ ప్రవీణ్ | డివిజన్ పార్టీ అధ్యక్షులు | సభ్యులు |
| 9 | తెలంగాణ | కాసిరెడ్డి శేఖర్ రెడ్డి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 10 | తెలంగాణ | వాంచా శ్రీనివాస్ రెడ్డి | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 11 | తెలంగాణ | ఒరగంటి ప్రభాకర్ | మాజీ రాష్ట్ర పార్టీ కోశాధికారి | సభ్యులు |
| 12 | తెలంగాణ | కనగాల సాంబశివరావు | మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |

## రక్తదానం & మెడికల్ క్యాంపు కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి | మంత్రివర్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ | మాజీ డాక్టర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఏ.పి. అంతర్గత జలమార్గాల అథారిటీ బోర్డు ఛైర్మన్ | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | రెడ్డి సుబ్రహ్మణ్యం | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 4 | అండమాన్ | మాధవ నాయుడు | జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు | సభ్యులు |
| 5 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ సంజీవ్ కుమార్ | రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ | సభ్యులు |
| 6 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ | మాజీ రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | డా. గొట్టిపాటి లక్ష్మి | నియోజకవర్గం ఇంచార్జ్ | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్. కోడూరు బాలసుబ్రమణ్యం | మాజీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ | 2019 ఎమ్మెల్యే అభ్యర్థి | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ పత్తి హిమబిందు | రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ రవి కృష్ణ | డాక్టర్ | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | డాక్టర్ గరిమెళ్ల వెంకట శ్రీ తేజ | TPW పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 13 | తెలంగాణ | డాక్టర్ వాసిరెడ్డి రామనాథం | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ | సభ్యులు |
| 14 | తెలంగాణ | పార్లపల్లి రవీందర్ | మాజీ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు | సభ్యులు |
| 15 | తెలంగాణ | శ్రీరామోజు శివ కుమార్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |
| 16 | అండమాన్ | పి. దుష్యంథం | రాష్ట్ర కమిటీ సభ్యులు | సభ్యులు |

## వాలంటీరుల నిర్వహణ కమిటీ

| S.no | రాష్ట్రం | పేరు | హోదా | కమిటీ హోదా |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | కొల్లు రవీంద్ర | మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు | కన్వీనర్ |
| 2 | ఆంధ్రప్రదేశ్ | అనిమిని రవి నాయుడు | శాప్ ఛైర్మన్, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి | కో కన్వీనర్ |
| 3 | ఆంధ్రప్రదేశ్ | నాదెండ్ల బ్రహ్మం చౌదరి | స్టేట్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ | కో కన్వీనర్ |
| 4 | ఆంధ్రప్రదేశ్ | ఎం.వి ప్రణవ్ గోపాల్ | VMRDA ఛైర్మన్ & రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ | కో కన్వీనర్ |
| 5 | ఆంధ్రప్రదేశ్ | మద్దిపట్ల సూర్య ప్రకాష్ | రాష్ట్ర అధికార ప్రతినిధి | కో కన్వీనర్ |
| 6 | ఆంధ్రప్రదేశ్ | పోలంరెడ్డి దినేష్ రెడ్డి | ఏపీ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ | సభ్యులు |
| 7 | ఆంధ్రప్రదేశ్ | చెరుకూరి సాయిరామ్ | రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి | సభ్యులు |
| 8 | ఆంధ్రప్రదేశ్ | ఆశిష్ అమృత్ లాల్ కొత్తపల్లి | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 9 | ఆంధ్రప్రదేశ్ | జయ ప్రకాష్ | డిసిఎంఎస్ ఛైర్మన్ | సభ్యులు |
| 10 | ఆంధ్రప్రదేశ్ | డాలర్ దివాకర్ రెడ్డి | తుడా ఛైర్మన్, పార్లమెంట్ జనరల్ సెక్రటరీ | సభ్యులు |
| 11 | ఆంధ్రప్రదేశ్ | బండారు అప్పల నాయుడు | మాజీ రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |
| 12 | ఆంధ్రప్రదేశ్ | చంద్రదండు ప్రకాష్ నాయుడు | ఏపీ మాంసాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ | సభ్యులు |
| 13 | ఆంధ్రప్రదేశ్ | కిమిడి రామ్ మల్లిక్ నాయుడు | రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి | సభ్యులు |
| 14 | ఆంధ్రప్రదేశ్ | మట్టం శ్రావణి రెడ్డి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి | సభ్యులు |
| 15 | ఆంధ్రప్రదేశ్ | దేవినేని చందు | మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 16 | ఆంధ్రప్రదేశ్ | బత్తుల హరికృష్ణా | మాజీ పార్లమెంట్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి | సభ్యులు |
| 17 | తెలంగాణ | నాగు నగేశ్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |
| 18 | తెలంగాణ | అన్వర్ | పార్లమెంట్ తాత్కాలిక కమిటీ సభ్యులు | సభ్యులు |
| 19 | తెలంగాణ | రామిని హరీష్ | మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ | సభ్యులు |
| 20 | అండమాన్ | కె.వి. కృష్ణ రావు | రాష్ట్ర కార్యదర్శి | సభ్యులు |

#MAHANADU2026

# అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- క్యారియర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ రాక ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తల నమ్మకానికి నిదర్శనం
- పెట్టుబడులకు స్వర్గధామంగా రాయలసీమ
- ఈ ప్రాంత అభివృద్ధిపై బహిరంగ చర్చకు నేను సిద్ధం! వైసీపీ నేతలు సిద్ధమా?
- టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతోందని టీడీపీ జోనల్ కో–ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్ కృషితో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారని, రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని వారికి సవాల్ విసిరారు. గురువారం ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నానికి గూగుల్ డేటా సెంటర్ రావడం రాష్ట్ర ఐటీ రంగంలో కీలక మలుపుగా నిలిచిందని, నారా లోకేష్ చొరవతోనే ఇది సాధ్యమైందన్నారు.అదే సమయంలో రాయలసీమను పారిశ్రామిక, ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా భావించిన రాయలసీమ నేడు అభివృద్ధికి చిరునామాగా మారుతోందన్నారు.

**కూటమి రాకతో పెట్టుబడులకు స్వర్గధామంగా రాయలసీమ**

"గత 23 నెలల్లో రాయలసీమ ప్రాంతానికి రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు 2.4 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయి. కర్నూలులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోంది. దీనిద్వారా 40వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా 25వేల మందికి శిక్షణ, అవసరమైన వసతులు అందించనున్నాం. సత్యసాయి–తిరుపతి జిల్లాల సరిహద్దులో తొలిసారిగా స్పేస్ సిటీ ఏర్పాటు కానుంది, రూ.25వేల కోట్ల పెట్టుబడులతో ఈ నెల 23వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికీ ఒక ఇండస్ట్రియల్ పార్కు, ప్రతి జిల్లాకు ఒక పారిశ్రామిక పార్కు, ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక హబ్‌ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్ల సహకారం అందిస్తోంది. తద్వారా దాదాపు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆ ప్రాంతాలకు రాబోతున్నాయి. తిరుపతి శ్రీసిటీలో అమెరికాకు చెందిన క్యారియర్ ఏసీ సంస్థ రూ.1000 కోట్ల పెట్టుబడితో మూడువేల మందికి ఉపాధి కల్పించనుండడం రాష్ట్రానికి గర్వకారణం. రూ.2,805 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్‌ఫీల్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ తిరుపతికి రావడం పెట్టుబడిదారుల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం" అన్నారు.

**రాష్ట్రానికి ఆదాయ వనరుగా 'కియా'**

"2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన కియా పరిశ్రమ వల్ల అనంతపురం ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా రాష్ట్రానికి పన్నుల రూపంలో ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించాయి. కియా రాకతో పరిసర 60 కి.మీ. మేర భూమి ధరలు అమాంతం పెరిగాయి. రాయలసీమలో ఉద్యానవన పంటల అభివృద్ధితో రైతులు ఆర్థికంగా బలపడుతున్నారు. గతంలో ఎకరాకు రూ.3–4 లక్షలు మాత్రమే ఉన్న భూమి ధరలు అభివృద్ధి కారణంగా నేడు రూ.50లక్షలకు పైగా పలుకుతున్నాయి. దీంతో ఆస్తుల విలువ పెరిగి రైతులు సుభిక్షంగా జీవిస్తున్నార"న్నారు.

**చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి**

"కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. రాయలసీమను దేశంలోనే నెం.1 సోలార్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాబోయే మూడు సంవత్సరాల్లో 50వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ పవర్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పులివెందులలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రైల్వేలు, జాతీయ రహదారులు, నాలుగు జిల్లాల అనుసంధానం వంటి కీలక ప్రాజెక్టులు వేగంగా అమలవుతున్నాయి. ఈ స్థాయి అభివృద్ధి చంద్రబాబునాయుడు ఫేస్‌వాల్యూ, పరిపాలనా అనుభవం, లోకేష్ నిరంతర కృషి ఫలితమే.' అన్నారు.

**యువతకు బంగారు భవిష్యత్ అందించడమే కూటమి లక్ష్యం**

"జగన్ పాలనలో పారిశ్రామికవేత్తలను బెదిరింపులకు గురిచేయడం, కక్ష రాజకీయాలు చేయడం వల్ల అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచిపెట్టాయి. అమర్‌రాజా వంటి సంస్థలను తెలంగాణకు తరిమేశారు. దీనివల్ల వైసీపీ ప్రభుత్వం పరిశ్రమల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందో అర్థమవుతోంది. 2019–24 మధ్య కాలంలో రాష్ట్రాన్ని దేశంలోనే నిరుద్యోగంలో మొదటి స్థానానికి తీసుకెళ్లారు. సుమారు 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. యువతను గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వైపు మళ్లించి వారి భవిష్యత్తును నాశనం చేశారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుకు బంగారు బాట వేస్తోంది. డీఎస్సీ, పోలీసు ఉద్యోగాలు, ఏపీపీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. 16వేల డీఎస్సీ ఉద్యోగ నియామక పత్రాలు ఇప్పటికే అందజేశాం. ఉద్యోగ నియామకాలతో పాటు స్కూళ్లలో నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

**పెద్ద ఎత్తున పెట్టుబడులు రాకకు కారణం చంద్రబాబు, లోకేష్**

"రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యం. ఆయన ఫేస్‌వాల్యూ, లోకేష్ కృషి ఫలితంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 22 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. పెట్టుబడుల ప్రతిపాదనలు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారు. అనుమతుల్లో ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పరిపాలన సాగుతోంది. ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు ఆమోదాలు ఇస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌కు అర్థం తెలిపారు" అన్నారు.

**రాయలసీమ అభివృద్ధిపై చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?**

రాయలసీమను కేవలం పారిశ్రామికంగానే కాకుండా ఉద్యానవన పంటల హబ్‌గా, విద్యుత్ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కరవు అనే మాట వినిపించకుండా చేసే స్థాయిలో అభివృద్ధి జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం ముందుకు సాగుతోంది. అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అబద్ధాలతో ప్రజలను మళ్లీ మోసం చేసి అధికారంలోకి రావాలని జగన్ ప్రయత్నిస్తున్నాడు. ఆయన నోటి నుంచి ఒక్క మాట కూడా నిజం రాదు. వైసీపీ నాయకులు ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే పది సంవత్సరాల్లో గుజరాత్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెం.1 పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కానీ రాయలసీమను నిర్లక్ష్యం చేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. కడప, చిత్తూరు, కర్నూలు, అనంతపురం... ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధిపై చర్చకు నేను సిద్ధం. రాయలసీమలో ఏ జిల్లాకైనా మేము వస్తాం.. ఎవరు ఎంత ఖర్చు చేశారో, ఎంత అభివృద్ధి చేశారో లెక్కలతో సహా నిరూపిస్తాం" అని స్పష్టం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి అనే రెండు కళ్లతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో ఎక్కడా అమలుకాని సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందిజ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చి, సంపద సృష్టిలో దేశంలోనే నెం.వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

# కల్తీ నెయ్యిపై చర్యలకు సిద్ధం

## ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ



అమరావతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్య యనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

# ఏపీకి వర్ష సూచన

## రానున్న రెండు రోజులు జాగ్రత్త



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ దిగువ ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

శుక్రవారం అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

శనివారం అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

మరోవైపు అల్లూరి జిల్లా జికె వీధి మండలంలో తీవ్ర వడగాల్పులు, అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలు, తూర్పు గోదావరి జిల్లా గోకవరం, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఎండ ప్రభావం చూపొచ్చు.

గురువారం పోలవరం జిల్లా వీఆర్ పురంలో 41.7, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 41.3, కర్నూలు జిల్లా నగరడోనలో 41.2, కడపలో 41.2, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 41.1, పశ్చిమ గోదావరి జిల్లా పోడూరులో 41, అనంతపురం జిల్లా తెరన్నపల్లి, ఏలూరు జిల్లా ధర్మాజీగూడెం, పల్నాడు జిల్లా బెల్లంకొండల్లో 40.8, ఎన్టీఆర్ జిల్లా చిలకల్లులో 40.3, తిరుపతి జిల్లా ఏర్పేడులో 40.1, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 40 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

సాయంత్రం ఐదు గంటల నాటికి అల్లూరి జిల్లా గంపరైలో 21.5 మి.మీ., గుంటూరు జిల్లా మంగళగిరిలో 15.2 మి.మీ., తూర్పు గోదావరి జిల్లా కోరుమామిడిలో 13.2 మి.మీ., గుంటూరు జిల్లా పశ్చిమ నల్లపాడులో 12 మి.మీ. వర్షపాతం రికార్డు అయ్యింది.

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వంతోనే యువత భవితకు బంగారు రెక్కలు

- నాడు ఉద్యోగం కోసం పక్క రాష్ట్రాలకు పయనం
- నేడు సొంత రాష్ట్రంలోనే ఉపాధి మార్గాలు
- మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు



అమరావతి (చైతన్యరథం): 'ఒకప్పుడు ఉద్యోగం అంటే యువత పక్క రాష్ట్రాలవైపు చూసేవారు. నేడు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఎన్నికల హామీ ప్రకారం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోంది.' అని మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. అందులో భాగంగానే నూతన పెట్టుబడుల పాలసీలు తీసుకొచ్చి సుమారు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించామని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, రీన్యూ ఎనర్జీ, టాటా, రిలయన్స్, టీసీఎస్ వంటి బహుళ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయని, మరికొన్ని కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయని ఆయన చెప్పారు.

'గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంది. నేడు నారా లోకేష్ కృషితో ఉగాది రోజున 10,060 ఖాళీలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువగళంలో ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంది. గత వైసీపీ ప్రభుత్వం కానిస్టేబుల్, డీఎస్సీ అభ్యర్థులతో ఎంతలా ఆటలాడు కుందని విషయం అందరికీ తెలిసిందే. అందుకే యువత గుద్దిన ఓట్ల దెబ్బకు ఫ్యాన్ రెక్కలు విరిగిపడ్డాయి. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 6,100 పోలీసు కానిస్టేబుల్స్, 16వేలపైగా టీచర్స్ పోస్టులు, గ్రూప్-2 నోటిఫికేషన్ పూర్తి చేసి యువత భవితకు బంగారు రెక్కలు తొడిగాం. నైపుణ్య పోర్టల్ ద్వారా వేల మంది యువతకు ఉద్యోగాలకు కావాల్సిన శిక్షణ ఇప్పించి వారికి మన రాష్ట్రంలోనే ఉపాధి మార్గం చూపిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గానికి ఓ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే కుట్టు మిషన్లు ద్వారా శిక్షణ ఇచ్చాం. రాయితీలపై మహిళలకు డ్రోన్లు ఇస్తున్నాం.' అని చెప్పారు.

## 500 పడకలతో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి

- అమరావతిలో కిమ్స్‌కు లీజుకు భూమి
- ఏపీ సీఆర్‌డీఏ అధికారులతో ఒప్పందం



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి వైద్యరంగంలో మరో మైలురాయిని అధిగమించింది. ప్రజా రాజధానిలో అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ప్రము ఖ వైద్య సంస్థ కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) తన శాఖను ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ఏపీ సీఆర్ డీఏ అధికారులతో కిమ్స్ యాజమాన్యం గురువారం అధికారికం గా లీజు ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలోని మంగళగిరి మండలం, నిడమర్రు రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ ఆసుపత్రి నిర్మాణానికి ఏపీ సీఆర్‌డీఏ 2 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ ఒప్పంద పత్రాలపై సీఆర్‌డీఏ తరపున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ చిరాన్ రాయ్ సంతకం చేసి, కిమ్స్ ప్రతినిధులకు పత్రాలను అందజేశారు. మొత్తం 500 పడకలతో ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించనున్నారు. గుండె సంబంధిత వ్యాధులు, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ వంటి అన్ని రకాల కీలక విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలు ఇక్కడ అందు బాటులోకి రానున్నాయి. ఈ ఆసుపత్రి ఏర్పాటుతో అమరావతి రాజధాని ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల ప్రజలకు కూడా అత్యున్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ వైద్యం చేరువ కానుంది.

# మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ప్రోద్బలంతో భూకబ్జాకు యత్నం

- గ్రీవెన్స్‌లో కర్నూలు జిల్లా మహిళ ఫిర్యాదు
- వైసీపీ నేత భూదౌర్జన్యం... తప్పుడు పాస్ పుస్తకంతో వారసత్వ భూమి ఆక్రమణ
- వైసీపీ సానుభూతిపరులకు కొమ్ముకాస్తున్న సర్వేయర్... చర్యలు తీసుకోవాలని వినతి
- నకిలీ పత్రాలతో వైసీపీ నాయకుల బరితెగింపు.. న్యాయం చేయాలని విజ్ఞప్తి
- అర్జీలు స్వీకరించిన టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

కర్నూలుకు చెందిన టి.కుమారి అర్జీ... సర్వే నెం.781/ఎ2, అయ్యప్పస్వామి దేవాలయం వెనుక, కేసీ కెనాల్ గట్టు సమీపంలో సుమారు 22 మంది పేద కుటుంబాలం నివాస స్థలాలు కలిగి ఉన్నాము. మా వద్ద సదరు స్థలాలకు సంబంధించిన అన్ని రకాల పట్టాలు, ఆధారాలు ఉన్నాయి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కూడా ఎటువంటి అభ్యంతరం లేదని ధ్రువీకరించింది. అక్కడ మా సొంత ఖర్చులతో కాళికామాత దేవాలయాన్ని నిర్మించి పూజలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాము. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ప్రోద్బలంతో స్థానిక వైసీపీ నాయకులు, కొంతమంది రౌడీషీటర్లు, సంఘ విద్రోహశక్తులు మా స్థలాలపై కన్నేసి మమ్మల్ని ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం అర్ధరాత్రి వేళల్లో తప్పతాగి వచ్చి అసభ్య పదజాలంతో మమ్మల్ని దూషిస్తున్నారు. నన్ను, నా భర్తను, కోడలిని మారణాయుధాలతో బెదిరించి విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారు. ప్రాణాలు తీస్తామని నిత్యం హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మొరపెట్టుకున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం ఆలవాల గ్రామానికి చెందిన రమేష్ విన్నపం... మా గ్రామంలో సర్వే నెం.54/1ఎ, 54/1ఈలో మాకు పూర్వీకుల నుంచి వచ్చిన భూమి ఉంది. అందులో సుమారు 4 ఎకరాలను వైసీపీ నాయకుడు గ్రంథం వెంకటరావు... పురిమేట్ల బేబీ అనే ఆవిడ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించాడు. అంతే కాకుండా సదరు నాయకుడు అతడి పాస్ పుస్తకంలో 5.15 ఎకరాల భూమిని అదనంగా ఎక్కించుకుని మొత్తం ఖాతా నంబరు 471తో తప్పుడు రికార్డులు సృష్టించాడు. భూమిని ఆక్రమించడమే కాకుండా మాపైనే కోర్టులో తప్పుడు కేసులు వేసి మమ్మల్ని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ భూమి రిజిస్ట్రేషన్, రికార్డులను వివాదంలో పెట్టి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం కొయ్యగూరపాడుకు చెందిన పార్థసారధి అర్జీ... మండల సర్వేయర్ బండ్లపల్లి జ్యోతి రాజకీయ కారణాలతో ప్రతిపక్ష వైసీపీ సానుభూతిపరులకు కొమ్ముకాస్తున్నారు. సర్వే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, చీకటి పడిన తర్వాత కొలతలు వేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మాజీ వాలంటీర్లు సర్వే ప్రక్రియను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. సదరు సర్వేయర్‌ను వివాదాస్పద స్థలానికి వెళ్లవద్దని గుడివాడ ఆర్డీవో ఆదేశించినప్పటికీ ఆమె సర్వే రోజున అక్కడే ఉండి అధికారులను ప్రభావితం చేసింది. సర్వే నిర్వహించడానికి వెళ్లిన గన్నవరం సర్వేయర్‌ను స్థానిక ఆక్రమణదారులు అడ్డుకోవడమే కాకుండా భూమిని కొలవనివ్వకుండా దౌర్జన్యానికి దిగుతున్నారు.

పల్నాడు జిల్లా ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామానికి చెందిన బీసపోగు రాంబాబు వినతి... గత ప్రభుత్వ హయాంలో వైసీపీకి చెందిన సాధుపాటి నాగశ్రీను, నాగరాజు మా పొలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారు. వారు మాపై తప్పుడు కేసులు, పిటిషన్లు వేసి వేధించారు. సదరు వ్యక్తులు ఒక నకిలీ డి.కె. పట్టా సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించారు. అప్పట్లో సర్వేయర్ చండీరాణి, ఇతర రెవెన్యూ, పోలీస్ అధికారులు మమ్మల్ని బెదిరించి మానసిక క్షోభకు గురిచేశారు. అధికారుల వేధింపులు తట్టుకోలేక మా తండ్రి తీవ్ర ఒత్తిడితో మరణించారు. గత ఏడాది జరిగిన రీ సర్వేలో ఆ వ్యక్తులు చూపించిన డాక్యుమెంట్లన్నీ నకిలీవని తేలింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులూ నిర్ధారించారు. మా భూమికి నిజం నిరూపితమైనా ఇంతవరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కాలేదు. పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్నా అధికారులు జాప్యం చేస్తున్నారు.

తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాలకు చెందిన గద్దె వెంకట కృష్ణారావు వినతి... వెంకటాయపాలెం గ్రామంలో సర్వే నెం.15/4లో నాకు 3.63 ఎకరాల పూర్వార్జిత భూమి ఉంది. నేను సుమారు 26 ఏళ్ల క్రితమే భార్య నుంచి విడాకులు తీసుకుని ఆమెకు మనోవర్తి ఇచ్చి విడిగా ఉంటున్నాను. ఈ క్రమంలో నా అనుమతి లేకుండా, ఎటువంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నా భార్య గద్దె విజయ, గద్దె గాయత్రి సుమన్ పేర్ల మీద రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా నమోదు చేయించుకున్నారు. గత ఏడాది కాలంగా గోపాలపురం తహసీల్దారు ఆఫీసు చుట్టూ తిరుగుతూ అనేక అర్జీలు ఇచ్చాను. కానీ రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదు.

అనంతపురం జిల్లా శింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన రవీంద్ర విజ్ఞప్తి... సలకంచెరువు పొలం సర్వే నెం.334లో నాకు 9.19 ఎకరాల భూమి ఉంది. ఇందులో 50 సెంట్ల భూమి ఆక్రమణకు గురైంది. దీనిపై రీ సర్వే చేసి హద్దులు నిర్ణయించమని కోరగా శింగనమల మండల తహసీల్దారు, గ్రామ సర్వేయర్ కలిసి 'నకిలీ మ్యాపులు' సృష్టించి మాకు రావలసిన భూమి దక్కకుండా అక్రమ సర్వే చేశారు. న్యాయం చేయమని కోరితే తహసీల్దారు మమ్మల్ని మానసికంగా వేధించడమే కాకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ముక్కంటి లక్ష్మమ్మ వినతి... మా గ్రామంలో సర్వే నెం.34లో మాకు 0.95 సెంట్ల రిజిస్టర్ భూమి ఉంది. నేను నిర్మించాలనుకుంటున్న దేవుని గర్భగుడికి లోను ఇప్పిస్తానని నమ్మించి ప్రకాశం జిల్లా వేములపాడుకు చెందిన కర్నాటి బలరామిరెడ్డి నా సంతకాలను అక్రమంగా వాడుకుని నకిలీ పత్రాలు సృష్టించాడు. నాకు తెలియకుండానే ఆ భూమిని వేరే వ్యక్తికి రూ.24 లక్షలకు అడ్వాన్స్ కు అమ్ముకున్నాడు. ఈ విషయం అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడు. నా ఇంటికి వెళ్లే దారిలో కంపలు, ఇటుకలు వేసి అడ్డుకుంటున్నాడు. అసభ్య పదజాలంతో తిడుతూ నాపై దాడికి ప్రయత్నిస్తున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు.

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం రెడ్డిపాళెం గ్రామానికి చెందిన ఎన్.నారాయణరెడ్డి అర్జీ... 1995వ సంవత్సరంలో సైనిక కోటా కింద భూమి కోసం దరఖాస్తు చేసుకున్నాను. అప్పటి అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్పందిస్తూ.. తాడిపత్రి మండలం ఆలూరు గ్రామంలోని సర్వే నెం.1261-సి1లో 5.88 ఎకరాల భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ గత 30 ఏళ్లుగా ఆ భూమి నా పేరిట రిజిస్ట్రేషన్ కాలేదు. తాజా ఫిర్యాదు (ATP202601192759)పై తాడిపత్రి తహసీల్దారు కార్యాలయం స్పందిస్తూ.. సదరు సర్వే నెంబర్లో ప్రస్తుతం ఖాళీ భూమి లేదని, అందువల్ల భూమి కేటాయించడం సాధ్యం కాదని సమాధానం ఇచ్చారు. కలెక్టర్ స్వయంగా భూమిని కేటాయించి ఉత్తర్వులు ఇచ్చినా క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నాకు కేటాయించిన పాత భూమినైనా అప్పగించాలి. లేదా ప్రత్యామ్నాయంగా తాడిపత్రి సమీపంలో ఎక్కడైనా అంతే విస్తీర్ణంలో భూమి కేటాయించాలి.

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోనుగుంట్ల పూర్ణచంద్రరావు విజ్ఞప్తి... మా ముత్తాత ఆరికట్ల అప్పయ్య 1951లో (దస్తావేజు నెం.3507) మా తండ్రి వెంకటేశ్వర్లు, బాబాయ్ పేరయ్య పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. అందులో సర్వే నెం.245/(ఎ)లో 0.76 సెంట్లు, 245/ (డి)లో 1.16 సెంట్లు ఉన్నాయి. గతంలో మా తండ్రికి ఇచ్చిన పాస్ పుస్తకాల్లో సర్వే నెం.245/(బి)లో 0.38 సెంట్లు ఉన్నట్టు రికార్డు అయి ఉంది. మాకున్న వాటా ప్రకారం నా పాస్ పుస్తకంలో కూడా సర్వే నెం.245/1(బి)లో 0.38 సెంట్లు నమోదై ఉంది. ప్రస్తుతం ఈ భూమికి సరిహద్దులు స్పష్టంగా లేవు. మా తమ్ముడికి రావాల్సిన భాగం కూడా విడదీశారు. కానీ క్షేత్రస్థాయిలో హద్దులు కచ్చితంగా తెలియకపోవడంతో ఇబ్బంది ఎదురవుతోంది.

పైవాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

చైతన్యరథం

# టీటీడీ ఉద్యోగులకు వరాల జల్లు

- దర్శనం, లడ్డూ కార్డ్ జారీకి నిర్ణయం
- తాత్కాలిక సిబ్బందికి గుర్తింపు కార్డులు
- హెల్త్‌స్కీమ్ పెండింగ్ క్లియర్‌కు తీర్మానం
- ఇళ్ల స్థలాల్లో సౌకర్యాలకు కమిటీ ఏర్పాటు




తిరుమల (చైతన్యరథం): టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగులకు టీటీడీ ధర్మకర్తల మండలి వరాలజల్లు కురిపించింది. తిరుమల లోని అన్నమయ్య భవనంలో బుధవారం జరిగిన బోర్డు సమావేశం లో చైర్మన్ బీఆర్ నాయుడు, సభ్యులు టీటీడీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అనుకూలంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీటీడీలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులందరికీ గుర్తింపుకార్డులు జారీ చేసి శ్రీవారి దర్శనంతో పాటు లడ్డూ కార్డులు జారీ చేయాలని బోర్డు నిర్ణయించారు. అలాగే టీటీడీ ఉద్యోగులకు హెల్త్ స్కీంలో భాగంగా ప్రస్తుతమున్న రూ.3 లక్షలకు అదనంగా మరో రూ.2 లక్షలను రీయింబర్స్‌మెంట్ చేసేందుకు ఆమోదం తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న రూ.13 కోట్ల రీయింబర్స్‌మెంట్‌ను క్లియర్ చేయాలని తీర్మానించారు. అలాగే గతంలో శాశ్వత ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను రెండుమూడేళ్లుగా పట్టించుకోకపోవడంతో తాజా బోర్డు సమావేశంలో చర్చించారు. ఆ స్థలాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం బోర్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా పనులు ప్రారంభిస్తామని చైర్మన్ ప్రకటించారు. అలాగే స్విమ్స్ కార్మికులు, శ్రీవారిమెట్టు వ్యాపారుల సమస్యలను కూడా పరిష్కరి స్తామని ఓ ప్రశ్నకు బదులిచ్చారు. స్విమ్స్‌లోని మెడికల్ దుకాణా లన్నీ టెండర్ ప్రాదిపదికన కేటాయిస్తామని చెప్పారు. ఇక టీటీడీ శ్రవణం ప్రాజెక్ట్‌లో శిక్షణ పొందుతున్న వినికిడి లోపం ఉన్న 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు ఇవ్వాలని నిర్ణయిం చినట్టు తెలిపారు.

# వైసీపీది 'స్టిక్కర్ల' రాజకీయం



- ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడే
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంఎస్ బేగ్

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలన కేవలం రంగులు మార్చడం, స్టిక్కర్లు అంటించడానికే పరిమితమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంఎస్ బేగ్ విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ సాధనతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని గురువారం ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

**రైల్వే జోన్ సాధన-చంద్రబాబు ఘనతే**

కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి విశాఖ రైల్వే జోన్ సాధించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని బేగ్ స్పష్టం చేశారు. కేవలం 22 నెలల కాలంలోనే సుమారు రూ.19వేల కోట్ల రైల్వే బడ్జెట్ నిధులను రాష్ట్రానికి తీసుకురావడం చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. రైల్వే డివిజన్ల పునర్వ్యవస్థీకరణ అనేది పరిపాలనను వేగవంతం చేసే ప్రక్రియ మాత్రమేనని, దీనివల్ల రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదన్నారు. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ప్రధాన పోర్టులన్నీ కొత్త జోన్ పరిధిలోకి వస్తాయని, దీనివల్ల దేశంలోనే అత్యధిక ఆదాయం వచ్చే జోన్‌గా ఇది అవతరిస్తుందని తెలిపారు. కొత్త జోన్ వల్ల వేల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు.

**ఉత్తరాంధ్రను దోచుకున్న వైసీపీ**

గత ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధిని విస్మరించి కేవలం భూములను పంచుకోవడానికి, దోచుకోవడానికే ప్రాధాన్యమిచ్చారని బేగ్ మండిపడ్డారు. 22 మంది ఎంపీలు ఉండి కూడా ఒక్క ప్రాజెక్టును, నిధులను సాధించడంలో వైసీపీ విఫలమైందని ఎద్దేవా చేశారు. కనీసం భూసేకరణ కూడా చేయలేకపోయిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

**కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి**

చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో నడుస్తోందని బేగ్ అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు 70 శాతం పూర్తి కావడమే కాకుండా ట్రయల్ రన్ కూడా పూర్తి చేసుకుందన్నారు. విశాఖలో లక్షల కోట్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. శ్రీకాకుళం యూనివర్సిటీ ఏర్పాటు, అరకు కాఫీ సాగు విస్తరణ, గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ హైవే వంటి ప్రాజెక్టులతో వెనుకబడిన ఉత్తరాంధ్రకు కొత్త గుర్తింపు వస్తోందని ఆయన తెలిపారు. సత్యదూరమైన ప్రచారాలు మాని ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని వైసీపీ నేతలకు బేగ్ హితవు పలికారు.

## మద్యం కుంభకోణం కేసులో

# కిరణ్‌కుమార్‌రెడ్డికి హైకోర్టు షాక్

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని ఆదేశం




అమరావతి(చైతన్యరథం): జగన్ పాలనలో జరిగిన మూడున్న ర వేల కోట్ల మద్యం కుంభకోణంలో ఏ9 నిందితుడుగా ఉన్న ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డికి హైకోర్టు షాక్ ఇచ్చింది. ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. మద్యం రవాణా కేసు దర్యాప్తుకు సహకరించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు జరిగాయని సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరాం వాదనలు వినిపించారు. వ్యాపార అవసరాల నిమిత్తం ఆయన విదేశాల్లో ఉన్నారని, దర్యాప్తునకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోర్టును అభ్యర్థించారు. అయితే ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు కేసు నమోదు అయిన తర్వాతే నిందితుడు విదేశాలకు వెళ్లినట్లు, ప్రస్తు తం దుబాయ్‌లో ఉన్నాడని సమాచారం ఉందని కోర్టు దృష్టికి తీసు కువచ్చారు. అలాగే ఈ కేసులో ఇతర నిందితులకు కూడా విదేశాల్లో ఆశ్రయం లభిస్తున్నట్లు ఆరోపించారు. మరోవైపు, ఈ కేసులో అతడిని 'ప్రకటిత నేరస్థుడు'గా ప్రకటించాలన్న పిటిషన్ ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు, ముంద స్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అదే సమయంలో ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## పిఠాపురం టీడీపీ నూతన కమిటీకి చర్యలు

అమరావతి (చైతన్యరథం): పిఠాపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీలో కీలక మార్పులకు అధిష్ఠానం చర్యలు చేపట్టింది. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది.

**పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నా: వర్మ**

ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలు రకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. ఫైనల్‌గా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ తనతో మాట్లాడిన తర్వాతే పిఠాపురం టీడీపీలో నూతన కమిటీ ఏర్పాటును నిర్ణయించారని తెలిపారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి పూర్తిగా సహకరిస్తానని వర్మ స్పష్టం చేశారు.

# వీక్లీ ఎక్స్‌ప్రెస్, వేసవి ప్రత్యేక రైళ్ల ఏర్పాటు



తిరుపతి(చైతన్యరథం): పలు రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ నెలలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే వేసవి ప్రత్యేక రైళ్లు కూడా ఏర్పాటు చేశారు.

విశాఖపట్టణం-కొల్లాయం వీక్లీ ఎక్స్‌ప్రెస్: ఈ రైలు(18501) ప్రతి మంగళవారం ఉదయం 8.20 గంటలకు విశాఖలో బయల్దేరుతుంది. అదే రోజు రాత్రి 9.25 గంటలకు రేణిగుంటకు చేరుకొని తమిళనాడు మీదుగా బుధవారం మధ్యాహ్నం 2.50 గంటలకు కేరళలోని కొల్లాయం చేరుకుంటుంది. అదేరోజున సాయంత్రం 5.20 గంటలకు ఈ రైలు(18502)కొల్లాయం నుంచి బయలుదేరి తమిళనాడు మీదుగా గురువారం ఉదయం 10.15 గంటలకు రేణిగుంటకు చేరుకుంటుంది.అదే రాత్రి 11గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఇప్పటి వరకు రద్దీకి అనుగుణంగా నడిచే ఈ రైలు ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా 12 నుంచి నడవనుంది.

తిరుపతి-చాప్ర ప్రత్యేక రైలు: 07443 నెంబర్‌తో గురువారం అర్ధరాత్రి 11.55గంటలకు తిరుపతి నుంచి బయల్దేరుతుంది. కర్నూలుమీదుగా నిజామాబాద్, నాందేడ్, అకోల, భోపాల్, కాన్పూర్, లక్నో, అయోధ్య మీదుగా 10న ఉదయం 7.45 గంటలకు చాప్ర చేరుకుంటుంది. 07444 నెంబర్‌తో 12న ఉదయం 5గంటలకు చాప్ర నుంచి బయల్దేరి వెళ్లిన మార్గంలోనే ప్రయాణిస్తూ 14న ఉదయం 12.30గంటలకు తిరుపతికి చేరుకుంటుంది.

తిరుపతి-పండరాపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్: ఈ రైలు (17437) ప్రతి శనివారం సాయంత్రం 4 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి కర్నూలు,సికింద్రాబాదు, బీదర్, లాతూర్ మీదుగా పండరాపూర్‌కు ఆదివారం సాయంత్రం 7గంటలకు చేరుకు టుంది. అదే రోజు రాత్రి 8గంటలకు ఈ రైలు (17438) పండరాపూర్ నుంచి బయల్దేరి వెళ్లిన మార్గంలో ప్రయాణిస్తూ సోమవారం రాత్రి 11.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఇప్పటి వరకు రద్దీకి అనుగుణంగా నడిచే ఈ రైలు ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్?గా 16నుంచి నడవనుంది.

తిరుచానూరు-నాందేడ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్: ఈ రైలు (17633) ప్రతి శనివారం సాయంత్రం 4.45గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి నిజామాబాద్, వరంగల్, విజయవాడ మీదుగా ఆది వారం మధ్యాహ్నం 12.20 గంటలకు తిరుచానూరు చేరుకు టుంది. అదే రోజు రాత్రి 7.45 గంటకు ఈ రైలు (17634) తిరుచానూరు నుంచి బయల్దేరి వచ్చిన మార్గంలోనే ప్రయాణిస్తూ సోమవారం సాయంత్రం 6.20గంటలకు తిరుచానూరుకు చేరుకుంటుంది. ఇప్పటి వరకు రద్దీకి అనుగుణంగా నడిచే ఈ రైలు ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా 9 నుంచి నడవనుంది.

తిరుచానూరు-జాల్నా వీక్లీ ఎక్స్‌ప్రెస్: ఈ రైలు (7637)ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు జాల్నా నుంచి బయల్దేరి లాతూరు, బీదర్, లింగంపల్లి, నల్గొండ, గుంటూరు, నెల్లూరు మీదుగా మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. ఇదే రోజున మధ్యాహ్నం 3.15గంటలకు తిరుచానూరు నుంచి బయల్దేరి వచ్చిన మార్గంలోనే ప్రయాణిస్తూ బుధవారం రాత్రి 9గంటలకు జాల్నాకు చేరుకుంటుంది. ఇప్పటి వరకు రద్దీకి అనుగుణంగా నడిచే ఈ రైలు ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా 11నుంచి నడవనుంది.



# ఉత్తరాంధ్రకు రిలయన్స్ రయ్ రయ్!

ఒకప్పుడు వెనకబడిన ఉత్తరాంధ్ర ఇప్పుడు డేటా సెంటర్ హబ్‌గా మారుతుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్‌కు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 28న శంకుస్థాపన చేశారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా గూగుల్ ముందుకు వచ్చింది. ఇప్పుడు తాజాగా మరో డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. సీఎం అధ్యక్షతన జరిగిన 17 ఎస్ఐపీబీ సమావేశంలో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రిలయన్స్ కంపెనీ మొత్తం రూ.1.08 లక్షల కోట్లతో భారీ పెట్టుబడి పెట్టనుంది.

**డేటా సెంటర్ హబ్‌గా ఉత్తరాంధ్ర:**

ఉత్తరాంధ్రలో అన్ని సౌకర్యాలు కలిగిన నగరం విశాఖపట్నం. గత వైసీపీ హయంలో భూకబ్జాలకు, గంజాయికి కేంద్రంగా మారిన ఈ నగరం నేడు కూటమి ప్రభుత్వ చర్యలతో డేటా, ఏఐ సెంటర్‌గా మారుతుంది. గూగుల్ డేటా సెంటర్‌కు ఇప్పటికే శంకుస్థాపన చేయగా... ఇప్పుడు తాజాగా రిలయన్స్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలానే చిన్న చిన్న కంపెనీలు సైతం డేటా సెంటర్లు ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ 2028 నాటికి తమ కార్యకలాపాలు మొదలుపెడతాయి. గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన రోజే ప్రారంభోత్సవ తేదీని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధికంగా డేటా సెంటర్లు వర్జీనియా, చైనా, సింగపూర్, జపాన్, జర్మనీ, ఇంగ్లాండ్ దేశాల్లో ఉన్నాయి. ఇప్పుడు విశాఖ డేటా సెంటర్లు ప్రాజెక్టులు మొదలైతే వాటి సరసన మన దేశం సగర్వంగా నిలబడుతుంది. అందుకు మన ఉత్తరాంధ్ర కారణమవుతుంది. మన దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఇంత భారీ స్థాయిలో డేటా సెంటర్లు లేకపోవడం గమనార్హం.

విశాఖలో స్థాపించిన గూగుల్ డేటా సెంటర్ సామర్థ్యం గిగావాట్. భవిష్యత్‌లో 5 గిగావాట్స్ వరకు విస్తరించే అవకాశం ఉంది. అలానే ఇప్పుడు ఏర్పాటయ్యే రిలయన్స్ కూడా గిగావాట్ సామర్థ్యం వరకు ఉంటుంది. అలానే చిన్న చిన్న కంపెనీలు కలిసి సుమారు 3 గిగావాట్స్ సామర్థ్యంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 2028 నాటికి ఉత్తరాంధ్రలో 8 గిగావాట్స్ వరకు డేటా సెంటర్స్ సామర్థ్యం పెరుగుతుంది.

**డేటా సెంటర్‌పై వైసీపీ ఆరోపణలు.. వాస్తవాలు:**

విశాఖలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్లు పర్యావరణహితమైనవి. వీటి వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లదు. ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన పాలసీలకు పెట్టుబడిదారులు ఆకర్షితులై పెట్టుబడులతో ముందుకు వస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుతున్నారు. డేటా సెంటర్ ఏర్పడితే విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయని.. ఎక్కువ నీరు ఖర్చు అవుతుందని అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు. సువిశాల సముద్ర తీరం విశాఖ సొంతం. ఇక్కడ డేటా సెంటర్‌కు అవసరమైన నీరు సముద్రం నీరు మాత్రమే ఉపయోగిస్తారు. అలానే డేటా సెంటర్ల ఏర్పాటుతో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అనడంలో ఎటువంటి ఆధారాలు లేవు. సముద్రంలో కేబుల్స్ వేయడానికి అనువైన ప్రాంతంతో ఇక్కడ ఉన్న ఎకోసిస్టమ్ తోడ్పాటుతో ఈ తీరంలో డేటా సెంటర్లు వెలుస్తున్నాయి.

**పెట్టుబడుల వెల్లువ:**

ఒకప్పుడు వలసలకు చిరునామాగా నిలిచే ఈ ప్రాంతం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, నారా లోకేష్ ప్రత్యేక చొరవతో లక్షలమందికి ఉపాధిని ఇచ్చే గనిగా మారుతుంది. ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన పాలసీలు పెట్టుబడిదారులకు స్వర్గధామంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా డేటా సెంటర్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రీ న్యూ కంపెనీ అనకాపల్లిలో రూ.5,400 కోట్లతో సోలార్ ఇంగాట్వేఫర్ పరిశ్రమకు శంకుస్థాపన చేసింది. అలానే ఈ మధ్య ఆర్సెల్లార్ మిత్తల్ భారీ గ్రీన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసింది. తాజాగా రిలయన్స్ రూ.1.06 కోట్లతో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది.

**ఉత్తరాంధ్రలో వెలిసిన పరిశ్రమలు:**

| క్ర.సం. | సంస్థ | పెట్టుబడి | ఉపాధి / ప్రత్యేకత |
|---|---|---|---|
| 1 | గూగుల్ డేటా సెంటర్ | రూ. 1.25లక్షల కోట్లు | 2 లక్షల ఉద్యోగాలు |
| 2 | రిలయన్స్ డేటా సెంటర్ | రూ.1.06 లక్షల కోట్లు (ప్రతిపాదన) | సుమారు లక్ష పైనా ఉద్యోగాలు |
| 3 | ఆర్సెల్లార్ మిత్తల్ | రూ. 1.35 లక్షల కోట్లు | లక్ష ఉద్యోగాలు |
| 4 | ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ | రూ.1.85 లక్షల కోట్లు | 25వేల ఉద్యోగాలు |
| 5 | బ్రూక్ ఫీల్డ్ | రూ. 50,000+ కోట్లు | రిన్యూవబుల్ ఎనర్జీ |
| 6 | విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ | రూ. 28,000 కోట్లు | సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి పెట్టుబడులు |
| 7 | Sattva, Sify, ANSR, BVM, Quarks | రూ. 20,000+ కోట్లు | 50,000+ ఉద్యోగాల లక్ష్యం |
| 8 | కాంగ్నిజెంట్ | రూ. 1,583 కోట్లు | 8,000+ ఉద్యోగ అవకాశాలు |
| 9 | టీసీఎస్ | 20 ఎకరాలు కేటాయింపు | విశాఖలో ఐటీ క్యాంపస్ స్థాపన |
| 10 | రీ న్యూ ఎనర్జీ | రూ.5400 కోట్లు | పునరుత్పాదక ఇంధనం |
| 11 | భోగాపురం ఎయిర్‌పోర్ట్ | జగన్ హయంలో భూమి తగ్గింపు | పనులు పూర్తి.. త్వరలో ప్రారంభం |
| 12 | మూలపేట పోర్టు | జగన్ హయంలో 20శాతం పనులు | కూటమి ప్రభుత్వంలో 75 శాతం పనులు పూర్తి |

**ఒకటే రాజధాని .. అభివృద్ధి వికేంద్రీకరణ:**

గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీసి యువతకు ఉపాధిని దూరం చేసింది. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అభివృద్ధి వికేంద్రీకరణపై దృష్టి పెట్టింది. పార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధ హోదా తీసుకొచ్చి సుమారు రూ.58 కోట్లతో రాజధాని నిర్మాణ పనులు వేగవంతం చేసింది. రాయలసీమను ఉద్యానవనంగా మార్చేందుకు బడ్జెట్‌లో రూ.40 వేల కోట్లు ప్రతిపాదించారు. లక్షల కోట్లతో అక్కడ గ్రీన్ అమోనియా, హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజీ, సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు పనులు పూర్తి అవుతున్నాయి. ఉత్తరాంధ్రలో ఉన్న మౌలిక సదుపాయాలకు అనుగుణంగా డేటా సెంటర్లు, స్టీల్ ప్లాంట్స్, ఐటీ కంపెనీలు వస్తున్నాయి. అలానే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట పోర్టు పనులు దాదాపుగా పూర్తి అవ్వగా త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఇలా అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

**- ఎన్ నీలం నాయుడు,**
**అనలిస్టు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**






# మహిళా సాధికారత:

# ప్రచారంనుంచి ఉత్పాదకత వైపు..

ఒక రాష్ట్ర అభివృద్ధిని కొలవాలంటే రోడ్లు, భవనాలు, బటన్లు కాదు. ఆ రాష్ట్ర మహిళ ఎంత ఆర్థికంగా బలపడిందో చూడాలి. మహిళ చేతిలో ఆదాయం పెరిగితే కుటుంబం నిలబడుతుంది. గ్రామ ఆర్థిక వ్యవస్థ కదులుతుంది. సమాజంలో స్థిరత్వం వస్తుంది. ఈ నిజాన్ని అర్థం చేసుకున్న నాయకత్వమే మహిళా సాధికారతను సంక్షేమ పథకాల పరిమితి నుంచి బయటకు తీసుకొచ్చి, ఉత్పాదక ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యంగా మార్చే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే దిశగా అడుగులు వేస్తోంది. సముద్ర నాచు (సీవీడ్) కల్టివేషన్ నుంచి గ్రామీణ మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ వరకు.. మహిళను "సహాయం తీసుకునే వ్యక్తి"గా కాదు, "సంపాదించే శక్తి"గా చూడాలన్న దృక్పథం చంద్రబాబు పాలనలో కనిపిస్తోంది. దీనికి విరుద్ధంగా గత ఐదేళ్ల జగన్ పాలనలో మహిళా సాధికారత అనే మాట మాటల్లో వినిపించినా.. వ్యవస్థలో పారదర్శకత, ఉత్పాదకత, స్థిరమైన ఆర్థిక దిశపరంగా కనిపించనేలేదు.





### బటన్ రాజకీయాల నుంచి.. బిజినెస్ రాజకీయాల వైపు

గత ప్రభుత్వ పాలనలో మహిళా సంక్షేమం అంటే ప్రధానంగా "బటన్ నొక్కడం", సభలు, ప్రచారం, ఫోటో సెషన్లకే పరిమితమైందన్న అభిప్రాయం ప్రజల్లో బలపడింది. స్వయం సహాయక సంఘాల పేరుతో భారీగా అప్పులు, నిధుల పంపిణీ జరిగినా.. ఆ డబ్బు ఎంతమంది మహిళలను నిజంగా ఆర్థికంగా నిలబెట్టింది? ఎంతమంది స్వయం ఉపాధి దిశగా వెళ్లారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం కనిపించలేదు. అందుకే ఇప్పుడు కూటమి ప్రభుత్వం "డబ్బు పంచడం"కంటే "ఆదాయం వచ్చే మార్గం" సృష్టించే దిశగా ముందుకు వెళ్తోంది.

### బోగస్ గ్రూపులు.. గత పాలనలో బయటపడ్డ గందరగోళం

ఒకప్పుడు మహిళల ఆర్థిక బలానికి అండగా నిలిచిన స్వయం సహాయక సంఘాల వ్యవస్థ.. గత ఐదేళ్లలో రాజకీయ ప్రయోజనాల సాధనంగా మారిపోయిందన్న విమర్శలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పరిశీలనలో రాష్ట్రవ్యాప్తంగా 17,613 బోగస్ గ్రూపులు 4.96 లక్షల నకిలీ సభ్యులను గుర్తించి తొలగించడం పరిస్థితి ఎంత దారుణంగా మారిందో చూపించింది. ఇది కేవలం ఓ లెక్క మాత్రమే కాదు. వ్యవస్థపై జరిగిన నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు, రాజకీయ జోక్యానికి నిదర్శనం. ఇన్నాళ్లు ఎవరి పేర్లతో లావాదేవీలు జరిగాయి? ఎవరి కోసం నిధులు మళ్లించబడ్డాయి? అనే ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి.




### 1.5 లక్షల మహిళా నెట్‌వర్క్‌తో గ్రామస్థాయి ఆర్థిక మ్యాపింగ్

మహిళ బలపడాలంటే కేవలం రుణం ఇవ్వడం సరిపోదు. వ్యాపార నైపుణ్యం కావాలి, మార్కెట్ కావాలి, టెక్నాలజీ కావాలి, నాణ్యత ప్రమాణాలు కావాలి, ముఖ్యంగా స్థిరమైన ఆదాయం రావాలి. ఈ వాస్తవాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం మహిళలను ఉత్పాదక రంగాలవైపు మళ్లించే ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ-నారీ, సీఆర్‌పీ, వీవోఏలతో కూడిన 1.5 లక్షల మహిళా నెట్‌వర్క్‌ను ఉపయోగించి గ్రామాల్లో మహిళల ఆదాయం- ఖర్చులపై అధ్యయనం చేయడం కీలక నిర్ణయంగా మారింది. ఎవరు ఏ వ్యాపారం చేయగలరు? ఎక్కడ మార్కెట్ ఉంది? ఏ రంగంలో శిక్షణ అవసరం? వంటి అంశాలను డేటా ఆధారంగా సూచిస్తోంది. ఇప్పటికే 4 లక్షల మహిళా వ్యాపారవేత్తలను గుర్తించడం కూడా ఈ దిశలో పెద్ద అడుగుగా భావిస్తున్నారు.




### రూ.32,000 కోట్ల ప్రణాళిక.. సంక్షేమం కాదు, ఆర్థిక పెట్టుబడి

బ్యాంక్ లింకేజీలు, స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్‌వంటి సాధనాల ద్వారా మహిళలను స్వయం ఉపాధివైపు తీసుకెళ్లే రూ.32,000 కోట్ల ఆర్థిక ప్రణాళికను కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఇది ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం కాదు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మహిళల ఆధారంగా బలోపేతం చేసే ఆలోచనగా కనిపిస్తోంది. ప్రతి రూపాయి ఉత్పాదక రంగాల్లోకి వెళ్లేలా ప్రణాళికలు రూపొందించడం చంద్రబాబు విజన్‌ని స్పష్టంగా తెలియజేస్తోంది.

### స్వయం ఏపీ: గ్రామీణ మహిళ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్

గ్రామాల్లో తయారవుతున్న ఉత్పత్తులు స్థానిక సంతలకు మాత్రమే పరిమితం కాకూడదన్న ఆలోచనతో "స్వయం ఏపీ" బ్రాండ్‌ను తీసుకురావడం చంద్రబాబు కీలక నిర్ణయం. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఓఎన్డీసీ వంటి ఈ-కామర్స్ వేదికలతో గ్రామీణ మహిళలను అనుసంధానం చేయడం ద్వారా మార్కెట్‌ను నేరుగా మహిళ చేతిలో పెట్టే ప్రయత్నం జరుగుతోంది.

### సీవీడీ కల్టివేషన్: మహిళలకు కొత్త ఆదాయ విప్లవం

సముద్ర నాచు (సీవీడ్) కల్టివేషన్‌ను ఫార్మా, న్యూట్రాస్యూటికల్ రంగాలకు అనుసంధానం చేయాలన్న చంద్రబాబు ఆలోచన సముద్రతీర ప్రాంత మహిళలకు కొత్త అవకాశాలు తెరుస్తోంది. అమృతా విశ్వవిద్యాలయం సహకారంతో శాస్త్రీయ నివేదిక సిద్ధం చేయించడం ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను కేవలం ప్రకటనస్థాయిలో కాకుండా ఆచరణాత్మకంగా తీసుకెళ్లాలన్న సంకల్పం కనిపిస్తోంది. మత్స్యకార కుటుంబాల మహిళలకు అదనపు ఆదాయం, శిక్షణ, ఎగుమతి అవకాశాలు, మార్కెట్ లింకేజీలు కల్పించే ఈ కార్యక్రమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొత్త అధ్యాయంగా మారే అవకాశం ఉంది. గతంలో ప్రచార సభలు, బటన్లు, ఫోటోలు, రాజకీయ ప్రచారం ప్రధానంగా కనిపించాయి. నేడు డేటా, మార్కెట్, టెక్నాలజీ, వ్యాపార అవకాశాలు, గ్లోబల్ కనెక్టివిటీపై దృష్టి పడుతోంది. ఇదే జగన్ పాలనకు, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనకు మధ్య ప్రజలు చూస్తున్న ప్రధాన తేడా అని చెప్పవచ్చు. గతంలో "సహాయం తీసుకునే మహిళ" మోడల్ కనిపిస్తే.. ఇప్పుడు "సంపాదించే మహిళ" మోడల్‌వైపు రాష్ట్రం అడుగులు వేస్తోంది. మహిళా సాధికారత అంటే కేవలం పథకాల జాబితా కాదు. ఆమె చేతిలో స్థిరమైన ఆదాయం ఉండాలి. ఆమె నిర్ణయాలు తీసుకునే స్థాయికి రావాలి. కుటుంబానికి ఆర్థిక ఆధారంగా నిలవాలి. అదే నిజమైన సాధికారత. కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే దిశగా ప్రయత్నిస్తోంది. గ్రామాల్లో ఇప్పుడు వినిపిస్తున్న మాట కూడా ఇదే.. "సహాయం ఇచ్చిన ప్రభుత్వాలు చాలానేచూశాం.. సొంతంగా నిలబడే దారి చూపిస్తున్న ప్రభుత్వం కూటమే."

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ...

**● ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గణబాబు**



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నిరూపిస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ సభ్యుని కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు గురువారం ప్రమాద భీమా చెక్కును అందజేశారు. 52వ వార్డు పరిధిలోని పార్టీ కార్యకర్త సూర్యారామ కృష్ణ కాత్రేనికోన గతంలో పార్టీకి మరియు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొంటూ, వారి కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు ఎమ్మెల్యే నేరుగా వారి నివాసానికి వెళ్లారు. అనంతరం భీమా మొత్తం రూ.5 లక్షలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం ఈ భీమా పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రమాదవశాత్తు కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదనే ఉద్దేశంతో ఈ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. "కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటాం. నందిని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై తిరుమల రావు, వెంకుమహంతి చంద్ర శేఖర్, స్థానిక పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. నరసన్నపేట పట్టణంలో ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పట్టణ క్యాడర్‌తో ఎమ్మెల్యే సమీక్షించారు. సీఎం పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతీ వార్డులో అధికారులతో సమన్వయం చేస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఒక్కొక్క వార్డుకు ప్రత్యేకాధికారులను నియమించడం జరిగిందన్నారు. స్వచ్ఛ నరసన్నపేట సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం (చైతన్యరథం): పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గంలోని పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పి. గన్నవరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను శాలువాలతో సత్కరించి, బ్యాగులు అందజేశారు. భవిష్యత్లో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో రాష్ట్రానికి రాయల్ ఎన్‌ఫీల్డ్

**●మానికొండ - తరిగొప్పల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): గత ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందనీ ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం మానికొండ - తరిగొప్పల మధ్య అత్యంత అధ్వానంగా ఉన్న రహదారిని రూ. 2.5 కోట్ల వ్యయంతో పునర్నిర్మించే పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రంలోని రహదారులు గుంతలమయంగా మారాయని ఆయన విమర్శించారు. కేవలం సంక్షేమ పథకాల ద్వారా నగదు బదిలీ చేస్తే సరిపోదని, మౌలిక సదుపాయాలు కల్పిస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెరిగిందని, తద్వారా రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మానికొండ గ్రామ అభివృద్ధి కోసం మొత్తం రూ. 4.25 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా మానికొండ - తరిగొప్పల రోడ్డుతో పాటు, గుడివాడ వెళ్లే రహదారి మరమ్మతులకు రూ. 95 లక్షలు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనానికి రూ.5 లక్షలు వెచ్చించనున్నట్లు వివరించారు. సోషల్ మీడియాలో ఈ రహదారి దుస్థితిపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, కాంట్రాక్టర్ నిర్ణీత 20 రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్య తనకు తెలుసని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రాధాన్యత క్రమంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తున్నానని యార్లగడ్డ తెలిపారు. రానున్న ఒకటి రెండు నెలల్లో ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో సిమెంట్ రోడ్ల పనులు కూడా చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## రెవెన్యూ అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆనందపురం (చైతన్యరథం): గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో తీసుకువచ్చిన వన్ మంత్, వన్ విలేజ్, ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమిలి టీడీపీ ఇన్‌ఛార్జ్ చిక్కాల విజయబాబు అన్నారు. గురువారం విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని గంభీరం గ్రామంలో వన్ మంత్, వన్ విలేజ్, ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. నాలుగు వారాలపాటు ఇక్కడే ఉండి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వ రాజ ముద్రతో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు.



## పిడుగుపాటుకు మృత్యువాత పడ్డ బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కలిశెట్టి



రాజాం (చైతన్యరథం): మంగళవారం సాయంత్రం రాజాం నియోజకవర్గం, రాజాం మండలం, ముద్దాడ జోగవలస పంచాయతీ, గెడ్డవలసలో ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు మృత్యువాత పడ్డ పైలా రాము, మజ్జి అప్పల నరసమ్మ, మజ్జి సత్తెమ్మ కుటుంబ సభ్యులను రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే సోదరులు కోండ్రు జగదీష్, ముఖ్య నాయకులుతో కలిసి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజం నియోజకవర్గం AMC చైర్మన్ గురువాన నారాయణరావు, విజయనగరం పార్లమెంటరీ అధికార ప్రతినిధి వంగ వెంకట్రావు, AMC డైరెక్టర్ పొన్నాడ భీమేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత సెక్రటరీ మాడుగుల జయరాం, బొమ్మినాయుడువలస మాజీ సర్పంచ్ రమేష్, బొద్దాం మాజీ సర్పంచ్ మడ్డు హరి, బాసర మాజీ సర్పంచ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజం నియోజకవర్గం గురువాన నారాయణరావు, విజయనగరం పార్లమెంటరీ అధికార ప్రతినిధి వంగ వెంకట్రావు, పొన్నాడ భీమేశ్వరరావు, రాష్ట్ర తెలుగుయువత సెక్రటరీ మాడుగుల జయరాం, బొమ్మినాయుడువలస మాజీ సర్పంచ్ రమేష్, బొద్దాం మాజీ సర్పంచ్ మడ్డు హరి, బాసర మాజీ సర్పంచ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టీడీపీ : ఎమ్మెల్యే



రామభద్రాపురం (చైతన్యరథం): కార్యకర్తలకు టీడీపీ అండగా నిలుస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన అన్నారు. రామభద్రపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మైనాపు తారయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వం తీసుకున్న వారు ఎలాంటి ప్రమాదంలో మరణించినా ప్రమాద బీమా కింద రూ.5 లక్షల చెక్కును పార్టీ అందించి అండగా నిలస్తుందని చెప్పారు. ఆయన వెంట టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ, నాయకులు ఉన్నారు.

## ఎండాకాలంలో వానలు... మూడు రోజుల పాటు వర్షాలు

అమరావతి (చైతన్యరథం): నైరుతి రుతుపవనాల రాకకు ముందు రాష్ట్రంలో వాతావరణం వేగంగా మారుతోంది. ఉత్తర అంతర కర్ణాటక నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న గాలుల అంతరాయం (ద్రోణి) కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురియగా, గురువారం ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉండటం వాతావరణ మార్పులకు సంకేతంగా కనిపిస్తోంది.

ప్రస్తుతం కోత దశలో ఉన్న వరి, కల్లాల్లో ఉన్న మిరప పంటల విషయంలో రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. కల్లాల్లో ఆరబోసిన మిరప కాయలు తడవకుండా టార్పాలిన్ పట్టాలను సిద్ధంగా ఉంచుకోవాలి. తేమ తగిలితే పంట రంగు మారి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. కోసిన ధాన్యం కుప్పలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ధాన్యం బస్తాలను సురక్షిత ప్రాంతాలకు లేదా గోదాములకు తరలించడం ఉత్తమం. పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షం పడే సమయంలో చెట్ల కింద గానీ, విద్యుత్ స్తంభాల దగ్గర గానీ ఉండవద్దని విజ్ఞప్తి.

ప్రాంతాల వారీగా అంచనా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం పరిసరాల్లో రాగల మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే వీలుంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈరోజు ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు, అయితే నేడు, రేపు వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**వేడి.. ఉక్కపోత.. వడగాలులు!**

ఒకవైపు వర్ష సూచన ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ఉక్కపోత ఏమాత్రం తగ్గడం లేదు. బుధవారం కర్నూలు జిల్లా తోవిలో 41.6 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 41.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లోని కొన్ని మండలాల్లో గురువారం వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు దాదాపు 18 జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# ప్రజల ముంగిటకే రెవెన్యూ సేవలు

●ఒక గ్రామం" కార్యక్రమాన్ని ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

●పెదవేగి మండలం విజయరాయి గ్రామ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



దెందులూరు (చైతన్యరథం): ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "ఒక నెల - ఒక గ్రామం - నాలుగుసార్లు సందర్శించుట" అనే కార్యక్రమం దెందులూరు నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. గురువారం ఉదయం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. "ఒక నెలలో ఒక గ్రామాన్ని అధికారులు నాలుగుసార్లు సందర్శించడం ద్వారా స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, పరిష్కరించే అవకాశం ఉంటుందని" వివరించారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందే సేవలు అత్యంత పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని స్పష్టం చేశారు. ముఖ్యంగా భూ రికార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు మరియు ఇతర వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొదటి గురువారంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిష్కరించేలా కృషి చేయాలని, తదుపరి గురువారాల్లో జరిగే కార్యక్రమాల్లో ఆయా అర్జీల యొక్క స్థితిగతులను పరిష్కార దిశగా తీసుకున్న చర్యలను గ్రామస్తులకు వివరించాలని, అదేవిధంగా నాలుగవ వారంలో పూర్తయిన అర్జీల స్థితిని ప్రజలకు వివరించి నెలరోజుల తర్వాత ఆ గ్రామంలో సమస్యలనేవి లేకుండా ఉండేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు చొరవ చూపి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని హితవు పలికారు.

# గుడివాడలో అంబేద్కర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

●భారత జాతి గర్వించదగ్గ మహానేత బీఆర్.అంబేద్కర్

●అన్ని వర్గాల సమానత్వం కోసం అంబేద్కర్ అలుపెరగని కృషి:ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): భారత జాతి గర్వించదగ్గ మహానేత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ఇండియన్ గ్యాస్ కంపెనీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే రాము బుధవారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే కాదు, యావత్ భారత జాతికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. అంటరానితనం, సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి దేశంలోని అన్ని వర్గాల సమానత్వం కోసం ఆయన శ్రమించారని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని, ఆయన చూపిన బాటలో నడిచి సామాజిక న్యాయం సాధించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

# ఛేజ్ చేసి బస్సు ఆపిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంపై స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కంకిపాడు వైపు నుంచి పెనమలూరు వెళ్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్.. కంకిపాడు కూడలిలో బస్సు ఆపకపోవడాన్ని గమనించారు. వెంటనే బస్సును ఫాలో చేసిన ఆయన హైవేపై బస్సు ఆపి అందులోని డ్రైవర్, కండక్టర్లను నిలదీశారు. ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ సిబ్బంది వైఖరి బాగోలేదని వారిని మందలించారు. ప్రయాణికులు ఉన్నచోట బస్సు ఆపాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని సిబ్బందిని హెచ్చరించారు. గోసాల కూడలి వరకు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే.. ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళా ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ

●ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

●వర్షాకాల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

●ఎంపీ దగ్గుబాటి... ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలో వర్షాకాలంలో తరచూ ఎదురవుతున్న వర్షపు నీటి నిల్వల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక అడుగు పడింది. రూ.1,95,00,000 వ్యయంతో 38వ డివిజన్ కృష్ణా నగర్ వినాయకుడి గుడి సమీపంలోని సీతంపేట పబ్లిక్ టాయిలెట్స్ ప్రాంతం నుండి ప్రగతి ఫర్నిచర్ షోరూమ్ వరకు చేపట్టనున్న ఆర్‌సీసీ స్టారం వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... రాజమండ్రి నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. "రాజమండ్రిలో కొద్దిపాటి వర్షం పడినా గంటల తరబడి నీరు నిలిచిపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో నగరం భౌగోళిక పరిస్థితుల కారణంగా... అలాగే గత వైకాపా నేతల అనాలోచిత పనులు వల్ల నీరు వేగంగా బయటకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆధునిక ఆర్‌సీసీ స్టారం వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని తెలిపారు. ఈ డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే భారీ వర్షాలు కురిసినా 20 నుండి 25 నిమిషాల్లో నీరు పూర్తిగా డ్రైన్ అయ్యే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం 400 మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని, భవిష్యత్‌లో మరో విస్తరణ చేపడితే కేవలం 10 నిమిషాల్లోనే నీటి నిల్వల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే అవకాశముందని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువస్తున్నామని, రాజమండ్రి అభివృద్ధి కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే రాజమండ్రి అభివృద్ధి వేగవంతమవుతుందని ప్రజలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు పనులు చేయడం జరుగుతోందన్నారు. ప్రజలు తమను విశ్వసించి భారీ విజయాన్ని అందించారని, ఇప్పుడు ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునే బాధ్యతతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

# చిన్నారుల కోసం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన ఎమ్మెల్యే బండారు





కొత్తపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని పిలుపునిస్తూ, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆలమూరు మండలంలోని నాన్ భవిత పాఠశాలలో చదువుతున్న శారీరక, మానసిక వైకల్యాలతో బాధపడుతున్న చిన్నారుల సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారు. కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాన్ భవిత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చదువుతున్న ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సరైన మరుగుదొడ్ల సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. చిన్నారుల అవసరాన్ని అత్యవసరంగా పరిగణించిన ఎమ్మెల్యే, పనులు ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సూచనలతో వేగంగా పనులు కొనసాగించి, తక్కువ సమయంలోనే మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి చిన్నారుల సమస్యను స్వయంగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ... "జన్మదిన వేడుకలు కేక్ కట్ చేయడానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తేనే అసలు అర్థం ఉంటుంది" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేపట్టిన ఈ కార్యక్రమం అదే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. "జన్మదిన వేడుకలకంటే సేవే గొప్పది" అనే భావనను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# కుక్కునూరులో టీడీపీలో భారీ చేరికలు

●పసుపు కండువాలు కప్పుకున్న 40 గిరిజన కుటుంబాలు



కుక్కునూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని బూత్ నెం.4, 6, 8, 16, 28లకు చెందిన 40 గిరిజన కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పోలవరం ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసులు ఆదేశాల మేరకు గాడిద రాంబాబు, ముబార్, బాదం శ్రీను, కుంజా భద్రం ఆధ్వర్యంలో మడకం చుక్కయ్య, రమేష్, నంద, మంగ కన్నారావు, జనని, శూల, రాజు, సోమ, జోగ, చిన్న జోగ, రాకేష్, ఆదిమ, పద్మ, వెట్టి రాకేష్, మడకం ముఖేష్, అడిమి, బుజ్జి, లక్ష్మి, గంగ, మందే చుక్క మంగమ్మ, అనిత, మడివి భద్రు తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ములిశెట్టి నాగు, ఉపాధ్యక్షుడు మధుర వెంకటరమణ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన గిరిజన నాయకులు మాట్లాడుతూ 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నిర్వాసితులకు మొదటిసారి పరిహారం అందించిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 8 గ్రామాల నిర్వాసితులకు న్యాయం జరిగిందని, తమ జీవితాలు టీడీపీతోనే బాగుపడతాయనే నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. టీడీపీ నేతలు నాగు, వెంకటరమణ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన గిరిజనులకు కష్టనష్టాల్లో తోడుగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫోకస్ బూత్ అబ్జర్వర్లు రాపూరి కృష్ణ, పటానల వెంకటేశు, సాయిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# అవినీతి.. దోపిడీ తప్ప వైసీపీ ఐదేళ్లు ప్రజలకు ఏం చేసింది

**●రాజకీయ ఉనికి కోసమే కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేస్తుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): గెలిపించిన ప్రజల్ని తమ దోపిడీ వనరులుగా మార్చుకొని, ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసిన వారు నిస్సిగ్గుగా, కూటమిప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారని, గత పాలకుల పాపాల్ని ప్రజలు అంత తేలిగ్గా మరువరని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. గురువారం ఆయన పట్టణంలోని బ్యాంకు కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ఐదేళ్లు నువ్వేం చేశావని ప్రజలు మాజీ అవినీతి మంత్రిని కడిగి పారేస్తున్నారు**

అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని పట్టించుకోని వారు.. నేడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, నియోజకవర్గాన్ని ఐదేళ్లపాటు గాలికొదిలేసిన వారు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వచ్చి మాట్లాడతున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కమీషన్ల బేరం కుదరలేదనే టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన బైపాస్ నిర్మాణాన్ని మాజీ అవినీతి మంత్రి రెండేళ్లు వాయిదా వేశారన్నారు. ఐదేళ్లు వైసీపీ చేసిన పాపాల్ని ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోరని, ఆ పార్టీని ఎప్పటికీ క్షమించరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు నువ్వేం వెలగబెట్టావమ్మా అని నియోజకవర్గ ప్రజలు మాజీ అవినీతిమంత్రిని కడిగిపారేస్తున్నారని, ఆ అవమానభారం, అక్కసుతోనే వారు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి మంజూరైన నిధుల్ని దారిమళ్లించారని, నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల సమస్యల్ని పూర్తిగా విస్మరించారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బైపాస్ నిర్మాణాన్ని ఆలస్యం చేసినందుకు అమాయకులు బలైపోయారన్నారు. చివరకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కూడా ప్రతిరోజూ అందించలేకపోయారన్నారు. అలాంటి వారు తమ ఉనికికోసం పనిచేసే ప్రభుత్వంపై, ప్రజా రాజధానిపై, అభివృద్ధి పనులపై విమర్శలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, వారికి ప్రజలే సరైన సమాధానం చెబుతారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప, గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.

**రూ. 7 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం.. త్వరలో మరో 5 కోట్ల పనులు ప్రారంభిస్తాం**

పట్టణంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఎక్కడా రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రూ.7కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలోనే మరో రూ.5కోట్ల పనులకు టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. పట్టణంలో కొత్త చేపల మార్కెట్ నిర్మిస్తున్నామని, పాత ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించి ప్రజా వైద్యశాలగా మార్చినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేసి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరైన ముస్లిం బాలికల పాఠశాల నిర్మాణాన్ని కూడా గతపాలకులు రాజకీయ ప్రయోజనాలకోసం నిలిపివేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పనిచేసే నాయకులుంటే ప్రజలు ఎప్పుడూ సంతోషంగానే ఉంటారన్నారు. పట్టణంలో కొన్నిచోట్ల ఆకతాయిలు వీధిలైట్లు పగలగొడుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ప్రజలు కోరిన పనులు చేయడంలో కూటమిప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తోందన్నారు. నిధుల కొరత వల్ల ప్రజల అవసరాలు తీర్చడంలో కొంత జాప్యం జరుగుతోంది కానీ, ప్రభుత్వ స్పందనలో ఎలాంటి తాత్సారం లేదని ప్రత్తిపాటి తెలిపారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



పెడన (చైతన్యరథం): పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో "మీ భూమి- మీ హక్కు" పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ... రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసి ఈ పట్టాదారు పుస్తకాల ద్వారా రైతన్నలకు భూములకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశంలో రెవెన్యూ శాఖలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలకు, రైతులకు అత్యంత పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ హక్కు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసు పుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయన్నారు. ప్రత్యేకంగా అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో సమాజంలో గందరగోళం ఏర్పడిందన్నారు. భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిన కారణంగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ భూ యజమానులకు హక్కులపై సంపూర్ణ భరోసాను కల్పిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తగు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, సోలార్ యూనిట్లు, అన్నదాత సుఖీభవ కింద యేడాదికి రూ.20 వేలు, సకాలంలో ఎరువులు పంపిణీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పన, పాడి రైతులకు గోకులం షెడ్స్, పలు ప్రోత్సాహకాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌పై హర్షం



నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం నాడు నందిగామలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నాయి బ్రాహ్మణుల షాపులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నందుకు నాయి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు కూటమి నేతలతో కలిసి హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణుల జీవనోపాధికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సంఘ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి వర్గానికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎస్సీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలి : ఎంపీ కేశినేని శివనాథ్

**●నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో కీలక అవగాహన ఒప్పందం**

**●ఏడాదిలోనే 2000 మందికి ఉపాధి**

**●పరిశ్రమల స్థాపన మార్కెటింగ్ రంగాలలోనూ పూర్తి సహకారం**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఎస్సీ యువతకు ఎంపీ కేశినేని చిన్ని శుభవార్త చెప్పారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ జరిగిందని ప్రతి ఒక్క ఎస్సి కుటుంబం నుంచి నుండి ఒక నూతన పారిశ్రామికవేత్త రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న నిరుద్యోగ ఎస్సీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు తానెల్లప్పుడు ముందే ఉంటానని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ఎస్సీ యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని ఎంపీ వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆకాంక్ష ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని లక్ష్యంతోనే తాను కూడా నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో చర్చలు జరిపి విజయవాడకు తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం కుదిరిందని స్వయంగా ఎంపీనే స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఎస్సీ యువత వ్యాపారానికి కావలసిన ఆర్థిక సహకారంతో పాటు మార్కెటింగ్ రంగంలో కూడా పూర్తి సహాయం అందిస్తామని ఎంపీ తెలియజేశారు. సుమారు 2000 మంది యువతను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ అంగీకారం తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏ కుటుంబానికి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఎంపీ శివనాథ్ తెలిపారు.

# నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

**●మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ నుంచి అనుమతులు మంజూరు**

**●పీపీపీ విధానంలో ప్రాజెక్ట్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం**

**●ఏడాదికల్లా నిర్మాణం పూర్తి చేస్తాం : కేంద్రమంత్రి పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): నగరంలో దాదాపు మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన బృందావన్ గార్డెన్స్ పరిధిలోని నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి, పూర్తి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేస్తూ జి.ఓ.ఆర్.టి నం.531, తేదీ 07-05-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టను అత్యధిక బిడ్ దాఖలు చేసిన సంస్థకు అప్పగించేందుకు, అలాగే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కన్సెషన్ ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దాదాపు 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కీలక ప్రాజెక్ట్ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చేపట్టిందని తెలిపారు. "సంవత్సరాల తరబడి నిలిచిపోయిన పనులను పూర్తి చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేవలం సంవత్సరంలోపు ఈ ప్రాజెక్టను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం." అని పేర్కొన్నారు. గుంటూరు నగరానికి సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాలకు ఈ ఆడిటోరియం కీలక వేదికగా మారుతుందని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చెందనున్న ఈ ప్రాజెక్ట్ గుంటూరు నగర ప్రతిష్టను మరింత పెంచుతుందని పేర్కొన్నారు.

# ఆర్థిక సాయం కాదు.. ఆత్మ గౌరవానికి భద్రత

**● రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు (చైతన్యరథం): మోతీలాల్ నగర్ వాసులకు అందించింది కేవలం సాయం కాదు.. వారి ఆత్మగౌరవాన్ని కాపాడే భద్రతగా భావిస్తున్నానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీస్ చైర్మన్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు కార్యాలయంలో మోతీలాల్ నగర్‌కు చెందిన 50 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున రూ.2.50 లక్షలు ఎమ్మెల్యే నసీర్ ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న మోతీలాల్ నగర్ వాసులను ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మోతీలాల్ నగర్ నిర్వాసితుల కోసం చౌడవరంలో ముందుగానే నివాసాలు ఏర్పాటు చేశామని చెప్పారు. నిర్వాసితుల్లో అధిక శాతం మంది కూలీలు కావడంతో రవాణా ఖర్చుల భారం అవుతాయనే ఉద్దేశంతో గుంటూరులోనే అద్దెలకు నివాసం ఉంటున్నారని తెలిపారు. దీంతో వారి కుటుంబ సభ్యునిగా ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశంతో నా వంతుగా అన్ని కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున అందిస్తున్నానని చెప్పారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# శ్రీనివాసమంగాపురంలో వసంతోత్సవ వైభవం



శ్రీనివాసమంగాపురం (చైతన్యరథం): సాక్షాత్తు తిరుమల వేంకటేశ్వరుని ప్రతిరూపంగా కొలవబడే శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రకృతి కానుకలతో స్వామివారికి అర్చన వసంత రుతువులో ప్రకృతి ప్రసాదించిన సుగంధ పుష్పాలు, మధుర ఫలాలను స్వామివారికి సమర్పించి కలియుగ వైకుంఠవాసుడైన శ్రీనివాసుని అనుగ్రహం పొందడమే ఈ ఉత్సవాల ప్రధాన అంతరార్థమని అర్చకులు తెలిపారు. భక్తుల హృదయాల్లో భక్తి, ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు ఈ ఉత్సవాలు విశేషంగా దోహదపడతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచేందుకు ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వసంతోత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టం స్వర్ణ రథోత్సవం శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమవుతుంది. శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి స్వర్ణ రథాన్ని అధిష్ఠించి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఈ కమనీయ దృశ్యాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో వచ్చే భక్తుల కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

# రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం

## టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): పెద్దారవీడు మండలం, ఓబులక్కపల్లి గ్రామంలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో నిర్వహించిన "ఒక నెల, ఒక గ్రామం, నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతుల భూ సమస్యలు, ఆన్లైన్ నమోదు సమస్యలు, రెవెన్యూ సంబంధిత ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే స్పందించే విధంగా ఒక నెలలో నాలుగు సార్లు గ్రామాలకి వచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులకు న్యాయం జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# టీడీపీ హయాంలోనే మైనార్టీల సంక్షేమం

## మీడియా సమావేశంలో వైసీపీపై విరుచుకుపడ్డ టీడీపీ నేతలు

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలిం ఏ హునన్ కార్యక్రమం పై తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార పఠాన్ సాబీర్ ఖాన్ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ ఫరూక్ సహకారంతో రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సారధ్యం ముస్లిం పేద బిడ్డల ఉన్నతి కోసం నిర్వహించిన కార్యక్రమం తాలిం ఏ హునన్ అని ముస్లీం నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఈ సమాజంలో ముస్లిం సామాజిక వర్గా లు ఉన్నత స్థాయిలో వెళ్లాలని పేద ముస్లిం బిడ్డలకు ఉన్నత చదువులు చదవాలని రాబోయే రోజుల్లో ముస్లిం సమాజం గౌరవంగా బతకాలని ఒక మంచి మనసుతో నిర్ణయించిన కార్యక్రమం తాలిం ఏ హునన్ కార్యక్రమంలో ముస్లిం సమాజం బాగుపడుతుందన్నారు. కడుపు మంటతో వైసీపీ నాయకులు ఈ తాలిం ఏ హునన్ కార్యక్రమాన్ని నిలిపి వేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ భారత దేశంలో ఇమామ్ మౌజన్ జీతాలు ఇచ్చింది, దుల్హన్ పథకం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్లు, రంజాన్ తోఫా, ముస్లింలకు షాదీ ఖానా కట్టింది తెలుగుదేశం పార్టీ అని వివరించారు. 2019 24 మధ్యలో ముస్లిం మైనార్టీలకు రావాల్సిన అన్ని పథకాలను రద్దు చేసింది వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల ఆదుకుంటున్నది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు సబ్సిడీ ప్రకటించడమే కాకుండా వాళ్లు పూర్తి చేసుకున్న తెలుగు ప్రయాణంలో వారికి సబ్సిడీ వారి అకౌంట్లో జమ చేసే మంచి కార్యక్రమం తీసుకున్నది నారా చంద్రబాబునాయుడు అని అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజల్లో పూర్తిస్థాయిలో ప్రజలు చీకొట్టడమే కాకుండా వారి మనుగడ కోల్పోతున్నారన్నారు. ఆ భయంతో కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. పైగా జోకర్ల చేత మీడియా సమావేశాలు పెట్టి అర్థం పడటం లేని ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. వైసీపీ రాష్ట్ర స్థాయి నేతల నుండి క్షేత్రస్థాయిలో కార్యకర్తల వరకు ఒక ఉన్మాదుల్లాగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదున్నారు. జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అయితే అబద్దాల పుట్టలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలు గోవర్ధన్ రెడ్డి మాట నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి అలాగే జిల్లాలో గోవర్ధన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వక్ఫ్ బోర్డు అనేది స్వయం ప్రతిపత్తి గలిగిన సంస్థ అన్నారు. ఇందులో ప్రజల కోసం ఏమైనా పని చేయాలంటే సొంతం గా చేయవచ్చు అన్నారు. వైసీపీ వాళ్ల కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వక్ఫ్ బోర్డు అడ్డుపెట్టుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారన్నారు. దొంగ పత్రాలు సృష్టించి వక్ఫ్ బోర్డు ఆస్తులను దోచు కున్నారన్నారు. దోచుకున్నవారే నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇకనైనా ఒక వక్ఫ్ బోర్డు గురించి మాట్లాడే ముందు కనీసం 10 వక్ఫ్ యాక్టులు చదువుకొని మాట్లాడాలన్నారను. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హయత్ బాబా పాషా మొహిదిన్ అస్లాం మునీర్ అబ్జల్ మన్సూరి పాల్గొన్నారు.




# గ్రామస్థాయిలో వీవోఏల పాత్ర కీలకం

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలో గురువారం స్మార్ట్ ఫోన్లు, స్వయం ఉపాధి రుణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీ ప్రభుత్వం, పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల లావాదేవీలను మరింత పారదర్శకంగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించేందుకు వీవోఏలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా నెల్లూరు రూరల్ పరిధిలోని 23 మంది వీవోఏలకు గిరిధర్‌రెడ్డి ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆర్థిక లావాదేవీల నిర్వహణలో వీవోఏల పాత్ర కీలకమని, స్మార్ట్ ఫోన్లు వారి పనిని మరింత సులభతరం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుద య యోజన పథకం ద్వారా నెల్లూరు రూరల్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి కోసం రూ.18లక్షలు విలువైన సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు.



# పూర్వీకుల ఆస్తి వారసులకే దక్కాలి

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఓడి చెరువు (చైతన్యరథం): మన పూర్వీకుల ఆస్తి వారి వారసులకే చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 530 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వారసత్వ ఆస్తులపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి ఒక్క పెద్ద పరిశ్రమ కూడా రాలేదని విమర్శించారు. అయితే ప్రతి కుటుంబంపై సుమారు రూ.8 లక్షల అప్పు మోపారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.1 లక్షా 51 వేల 700 కోట్ల భారీ పెట్టుబడులతో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ, రిలయన్స్ సోలార్ భారీ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు భూ పత్రాల పంపిణీ ద్వారా వారి హక్కులను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. అభివృద్ధి, పరిశ్రమలు, ఉపాధి సృష్టి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఎల్ఐసి నరసింహులు, సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం, కంచి సురేష్,గంటా శ్రీనివాసులు, జీవి ఆదినారాయణ, అంజనప్ప ,బోరు రమణ, పీట్లా సుధాకర్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ శివ ప్రసాద్, ఎస్ ఐ మల్లిఖార్జున రెడ్డి, రెవిన్యూ అధికారులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏం చేస్తున్నామో చెప్పండి ఇంకా చేయాలో అడగండి

## పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రాప్తాడు (చైతన్యరథం): గడిచిన 22నెలల కాలంలో ప్రజలకు ఏం చేస్తున్నామో చెప్పడంతో పాటు.. ఇంకా చేయాల్సిన కార్యక్రమాలను గుర్తించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి, పులేటిపల్లి గ్రామాల నాయకులు కార్యకర్తలతో ఆమె రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ రెండు గ్రామాలతో పాటు మండలంలో సమస్యల గురించి చర్చించారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే సునీతకు వివరించారు. గ్రామాల్లో మనం ఇప్పటి వరకు ఎన్ని పనులు చేశాం.. ఎంత మందికి సంక్షేమ పథకాలు అందించామన్నది ప్రతి కార్యకర్తకు తెలియాలన్నారు. దీనిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. గత ఐదేళ్లలో చేయలేని పనులను ఈ 22నెలల కాలంలోనే చేశామన్నారు. గతం కంటే ఎక్కువగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసినట్టు చెప్పారు. ఇవన్నీ ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అలాగే ఇంకా గ్రామాల్లో మనం ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నది గుర్తించాలన్నారు. ప్రజలు ఇబ్బంది పడే వాటి గురించి దృష్టి సారించాలన్నారు. మరోవైపు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పని చేయాలన్నారు. చిన్న చిన్న విబేధాలు ఉంటే పక్కన పెట్టి.. అంతా కలిసి కట్టుగా ముందుకెళ్లాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా.. తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# సీఎం చంద్రబాబు సాయం ఎప్పటికీ మరువలేరు

## 10మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన రాప్తాడు ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సాయాన్ని కొన్ని కుటుంబాలు ఎప్పటికీ మరువలేవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి, కనగానపల్లి మండలానికి చెందిన పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో రామగిరి, కనగానపల్లి మండలాలకు చెందిన 10మంది లబ్ధిదారులకు రూ.4.87లక్షల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అనారోగ్యం సమయంలో మనకు ఎవరైనా సాయం అందిస్తే.. దానిని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని వేల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా ఇప్పటికే చాలా మందికి సాయం అందించామన్నారు. ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా గతం కంటే మెరుగ్గా అందుతున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వాని స్తోంది. శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో చేరేందుకు అర్హులైన విద్యార్థులు కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా, గడువు ముగిసిన తర్వాత వారి మెరిట్ (ప్రతిభ), రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లను తాత్కాలికంగా కేటాయిస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం పంపుతారు. సీటు పొందిన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి (చైతన్యరథం): గాండ్ల పెంట మండలం గొడ్డువెలుగుల పంచాయతీకి సంబంధించి గురువారం 'ప్రజా దర్బార్' జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, కొత్త పింఛన్లు వంటి సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.




# వైభవోపేతంగా పెన్న హోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



ఉరవకొండ (చైతన్యరథం): మండల పరిధిలోని పెన్న హోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అశ్వవాహనంపై విహరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన స్వామి ఉ త్సవ మూర్తులను మేళతాళాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి అ శ్వవాహనంపై కొలువుదీర్చారు. ఆలయం చుట్టూ ఊరేగించారు. భ క్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి అంగదాల నారాయణస్వామి కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించా రు. ఈ కార్యక్రమంలో ఈవో రమేష్‌బాబు, సిబ్బంది అర్చకులు పాల్గొ న్నారు. అలాగే బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ధ్వజా వరో హణం, శయనోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఉగాది సంబరాలు




## 'టాజా' ఆధ్వర్యంలో రేపు జాక్సన్‌విల్లేలో

**జాక్సన్‌విల్లే:** అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ జాక్సన్‌విల్లే ఏరియా (TAJA) ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

టాజా అధ్యక్షుడు సాయిశంకర విశ్వనాధ, కార్యదర్శి అనిల్ యాద నేతృత్వంలో వేడుకల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు డైరెక్టర్లు రాజ్యలక్ష్మి పాలడుగు, శ్రావణి బడ్డం, విష్ణుసుధ సజ్జన, స్నేహ దుర్గ, శిరీష పోకల, జయలక్ష్మి లంకడ, సునీత ముంద్రాతి, విజయశ్రీ బాబు, రాధిక గజుల, వినీల ఐత నిరంతరం శ్రమిస్తున్నారు.

కార్యక్రమానికి విచ్చేసే అతిథుల కోసం సంప్రదాయ ఉగాది విందు భోజనం, స్నాక్స్, రాత్రి భోజన ఏర్పాట్లు చేసినట్టు టాజా కార్యవర్గం తెలిపింది. పిల్లల కోసం బౌన్సీ హౌస్, ఇతర వినోద కార్యక్రమాలను సిద్ధం చేశారు.

తేదీ: మే 9 (శనివారం).

సమయం: ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు.

వేదిక: Ponte Vedra High School, 460 Davis Park Rd, Ponte Vedra Beach, FL 32081.

నిర్వాహకులు: ప్రెసిడెంట్ సాయిశంకర విశ్వనాధ, సెక్రటరీ అనిల్ యాద, ట్రెజరర్ చంద్ర చలపాటి, పిఆర్ సెక్రటరీ హరి గుంటూరు, ఇతర కార్యవర్గ సభ్యులు.

ఈ కార్యక్రమంలో వివిధ వ్యాపార స్టాళ్లు, విక్రేతల ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. తెలుగువారందరూ సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి ఉగాది వేడుకలను జయప్రదం చేయాలని సాయిశంకర విశ్వనాధ, అనిల్ యాద కోరారు.

## 16న కనెక్టికట్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో

**వెర్నాన్:** అమెరికాలోని కనెక్టికట్ తెలుగు సంఘం (TACT) ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు–2026 అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 16వ తేదీ శనివారం వెర్నాన్ సెంటర్ మిడిల్ స్కూల్ వేదికగా వేడుకలు జరగనున్నాయి.

ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ ఆధ్వర్యంలో MLC (మ్యూజిక్, లిటరేచర్, కామెడీ) కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సినీ కళాకారులైన సాయికుమార్, పవన్‌కుమార్, కామాక్షి అంబటిపూడి, రామారావు, సాయి శ్రీచరణ్, అభిజ్ఞ, శివాని పిసుపాటి, నజీరుద్దీన్ తమ గాత్రంతో అలరించనున్నారు. 'అదిరే' అభి, గడ్డం నవీన్, ఐశ్వర్య, శాంతికుమార్ తమ హాస్యంతో నవ్వులు పూయించనున్నారు. కోమలి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు.

సమయం: మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 వరకు సాంస్కృతిక ప్రదర్శనలు: మధ్యాహ్నం 3 నుంచి రాత్రి ఏడు గంటల వరకు కన్సర్ట్ నిర్వహిస్తారు.




ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం రెండు వరకు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా బంతి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.

వేదిక: Vernon Center Middle School, 777 Hartford Turnpike, Vernon, CT 06066.

**నిర్వాహకులు:** ప్రెసిడెంట్ వెంకట్ చింతపల్లి, వైస్ ప్రెసిడెంట్ లిఖిత బండ్ల, సెక్రటరీ ఉష చేరుకూరి, ట్రెజరర్ శ్రవణ్ సూరంపూడి, జాయింట్ సెక్రటరీ అపర్ణ గుంటపల్లి, స్టేట్ కో–ఆర్డినేటర్ రియాజ్ షేక్. ప్రస్తుతం ఈ వేడుకలకు సంబంధించి 'ఎర్లీ బర్డ్' టికెట్ ధరలను పరిమిత కాలం పాటు పొడిగించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు sulekha.com/tactugadi2026 ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఉష చేరుకూరి (+1 732-874-0355) లేదా లిఖిత బండ్ల (+1 443-881-8009) సంప్రదించాలి.





# సింగపూర్‌లో ఆధ్యాత్మిక సుగంధం

## ప్రముఖ ప్రవచనకర్త వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో భాగవత సప్తాహం

**సింగపూర్:** ప్రముఖ ప్రవచనకర్త వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో సింగపూర్‌లో నిర్వహించిన 400వ భాగవత సప్తాహం అత్యంత వైభవంగా ముగిసింది. పరమార్థ, క్రాఫ్ట్ వోయేజస్ సంస్థల ఆహ్వానం మేరకు సింగపూర్ విచ్చేసిన ఆయన భక్తులకు ఆధ్యాత్మిక అమృతాన్ని పంచారు.

వద్దిపర్తి పద్మాకర్ ఇప్పటివరకు భారత్‌తో పాటు వివిధ దేశాల్లో 408సార్లు భాగవత సప్తాహాలు నిర్వహించగా ఈ ప్రతిష్టాత్మకమైన 400వ సప్తాహాన్ని సింగపూర్‌లో నిర్వహించడం విశేషం. ఏడు రోజుల దీక్షలో రుత్వికులు, పండితులు చేసిన భాగవత పారాయణం, వద్దిపర్తి వారి మధుర ప్రవచనాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.

ముఖ్య ఘట్టాలు: సప్తాహంలో భాగంగా నిర్వహించిన రుక్మిణీ కల్యాణం, లక్ష్మీనారాయణ హోమం కనుల పండువగా జరిగాయి.

**పుస్తకావిష్కరణ:** అక్షయ తృతీయ రోజున శ్రీ ప్రణవ పీఠం శిష్య బృందం అష్టాదశ పురాణాల నుంచి సంకలనం చేసిన 'స్తోత్ర పద్మాకరము' (100 స్తోత్రాల గ్రంథం), స్నిగ్ధ ఆకుండి రచించిన Arjun and Abhirami - The Celestial Depth పుస్తకాలను వద్దిపర్తి పద్మాకర్ ఆవిష్కరించారు. ఆయన ప్రవచనాన్ని వినేందుకు



సింగపూర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సప్తాహం విజయవంతం కావడానికి సహకరించిన శ్రావంతి, వల్లి జాహ్నవి, ప్రసన్న, శ్రీదేవి, రామసుధ, అపర్ణ, పావనిలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక క్రతువును వారం పాటు భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించిన పరమార్థ, క్రాఫ్ట్ వోయేజస్ సంస్థల ప్రతినిధులను, పాల్గొన్న భక్తులను శ్రీప్రణవ పీఠాధీశులు ఆశీర్వదించారు.

# 'తెలుగు బడి' పిలుస్తోంది!

## నార్త్ కరోలినాలో 'టాటా' ఆధ్వర్యంలో అడ్మిషన్లు ప్రారంభం... ఈ నెల 16 వరకు ఎర్లీ బర్డ్ ఆఫర్

**ట్రయాంగిల్ ఏరియా:**

అమెరికాలోని ట్రయాంగిల్ ఏరియా తెలుగు అసోసియేషన్ (TATA) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'టాటా తెలుగు బడి'లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ప్రవాసంలో ఉంటున్న తెలుగు పిల్లలకు మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను అందించడమే లక్ష్యంగా గత 12 ఏళ్లకు పైగా ఈ తెలుగు బడి విజయవంతంగా కొనసాగుతోంది.

**శిక్షణ స్థాయిలు**: ప్రారంభం, ప్రవర్తన, ప్రధానం, ప్రవాహం, ప్రవేశం అనే ఐదు స్థాయిల్లో తరగతులు నిర్వహిస్తారు.

**వేదికలు:** కేరీ (Davis Drive Elementary School), హోలీ స్ప్రింగ్స్ (Zebra Robotics) ప్రాంతాల్లో ఆదివారం తరగతులు జరుగుతాయి.

**ఫీజు వివరాలు:** ఈ నెల 16వ తేదీ వరకు




ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 230 డాలర్లు (నగదు రూపంలో మాత్రమే) చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

సదుపాయాలు: ఫీజులోనే పాఠ్య పుస్తకాలు, స్నాక్స్ కూడా.

**నిర్వాహక బృందం:**

తెలుగు బడికి ప్రిన్సిపాల్‌గా ప్రసాద్ కొమ్మరాజు, వైస్ ప్రిన్సిపాల్‌గా అరుణ తల్లూరి, జాయింట్ సెక్రటరీగా సాయిమహేష్ గడ్డంశెట్టి వ్యవహరిస్తున్నారు. వినోద్ కుమార్ కట్రగంట (ప్రెసిడెంట్), నాగ గొంధి (వైస్ ప్రెసిడెంట్), వెంకట్ కోగంటి (సెక్రటరీ), హేమ దాసరి (ట్రెజరర్) నేతృత్వంలోని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**రిజిస్ట్రేషన్ వివరాలు:**

ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను https://tinyurl.com/Telugubadi-26-27-registration లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని టీమ్ కోరింది. మన గుర్తింపు అయిన తెలుగు భాషను పిల్లలకు నేర్పించేందుకు ఇదొక చక్కని వేదిక అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఖాఠ్మండులో తెలుగు కవితా వైభవం

**ఖాఠ్మండు:** తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం చోటుచేసుకుంది. ఐఏఎస్ అధికారి, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ తన మిత్ర బృందం ఆధ్వర్యంలో 135 మంది తెలుగు వారితో చేపట్టిన నేపాల్ యాత్రలో భాగంగా నేపాల్‌లో అరుదైన రీతిలో తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. ఖాఠ్మండులోని క్రిస్టల్ పశుపతి హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో 20 మందికి పైగా ప్రఖ్యాత కవులు కవితా గానం చేశారు. వంద మందికి పైగా తెలుగు వారు హాజరయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ప్రొఫెసర్ ఎస్.రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కవి సమ్మేళనాన్ని ప్రారంభించారు. శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ... 'తెలుగు సాహిత్యం విశ్వజనీనమైనది. యాత్రల వల్ల సాహిత్యకారులకు ప్రపంచ జ్ఞానం విస్తృతమవుతుంది' అన్నారు. కవి సమ్మేళనంలో బుర్ల వెంకటేశ్వర్లు, గాజుల రవీందర్, పల్లి సుజాత, మాడిశెట్టి గోపాల్, రావికంటి శ్రీనివాస్, స్థంబంకాడి గంగాధర్, సీవీ శ్రీనివాస్, డాక్టర్ కూరెళ్ల పద్మాచారి, కృష్ణ గోపాల్, ముత్తినేని శ్రీనివాసరావు, డాక్టర్ దాసోజు జ్ఞానేశ్వర్, సంపత్ అశోక్ జ్యోతి, గోనె శ్రీనివాస్, ప్రేమలత తదితరులు కవితలు వినిపించారు. మాడిశెట్టి గోపాల్ సమన్వయకర్తగా వ్యవహరించగా మల్లికార్జున్ దేవ్, నల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రమూకలకు గుణపాఠం సిందూర్

## ఆపరేషన్ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ




ఉగ్రవాదంపై భారత్ కఠిన వైఖరిని, దేశ భద్రతను పరిరక్షించడంలో మన నిబద్ధతను 'ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ (రాజూవతీఫ్ఱశీఅ ాఱఅఅశీశీ)' కు ఏడాది పూర్తయిన వేళ ప్రధాని 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు దృఢంగా నిలబడతామని ఈ సందర్భంగా మోదీ (ఱావీ వీశీఱ) పునరుద్ఘాటించారు. "సరిగ్గా ఏడాది క్రితం మన సాయుధ దళాలు అసమాన ధైర్యం, అంతులేని సంకల్పం, అత్యంత కచ్చితత్వంతో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాయి. పహల్గాంలో అమాయక భారతీయుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రమూకలకు గట్టిగా గుణపాఠం చెప్పాయి. మన సైన్యం చూపిన శౌర్య పరాక్రమాలకు యావత్ భారతావని గర్విస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన కఠిన వైఖరిని ఈ ఆపరేషన్ ప్రతిబింబించింది. దేశ భద్రతను పరిరక్షించుకోవడంలో మన దళాల నిబద్ధత, సంసిద్ధత, సమర్థత, సంకల్ప బలాన్ని చాటిచెప్పింది. రక్షణరంగంలో స్వావలంబన కోసం మనం చేపట్టిన ప్రయత్నాలు ఫలించి.. జాతి భద్రతకు అదనపు బలాన్ని చేకూర్చాయని 'సిందూర్'తో స్పష్టమైంది. ఉగ్రవాదులు, వారికి మద్దతిచ్చే వారిపై ఉక్కుపాదం మోపుతూనే ఉంటాం" అని మోదీ తన పోస్ట్లో రాసుకొచ్చారు.

### 'సిందూర్'కు కొత్త లోగో..

ఇదిలాఉండగా.. ఆపరేషన్ సిందూర్లో మన విజయానికి గుర్తుగా కేంద్రం కొత్త లోగోను రూపొందించింది. గతేడాది ఆపరేషన్ సమయంలో విడుదల చేసిన 'సిందూర్' లోగో పైన సగర్వంగా రెపరెపలాడుతున్న మన మువ్వన్నెల పతాకాన్ని జోడించింది. ఈ ఫొటోను ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు తమ సోషల్ మీడియా ఖాతాలకు డీపీగా పెట్టుకున్నారు.

# ఆపరేషన్ సిందూర్ అంతులేని ఆరంభం : త్రివిధ దళాలు

పాకిస్థాన్లో ఏ ఉగ్ర స్థావరం సురక్షితం కాదని ఆపరేషన్ సిందూర్తో స్పష్టమైన సందేశం ఇచ్చామని భారత త్రివిధ దళాలు పేర్కొన్నాయి. దేశ ప్రజలను, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని స్పష్టం చేశాయి. ఆపరేషన్ సిందూర్కు ఏడాదైన సందర్భంగా త్రివిధ దళాల ముఖ్య అధికారులు జైపూర్లో మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ ఇంకా ముగియలేదని, ఇది ఆరంభం మాత్రమేనని వెల్లడించారు. ఉగ్రవాదంపై భారత్ పోరు కొనసాగిస్తుందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. వివిధ విభాగాలతో కలిసి తక్కువ సమయంలో, కచ్చితత్వంతో ఆపరేషన్ సిందూరు విజయవంతంగా అమలు చేశామన్నారు. గతేడాది ఆర్మీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఉన్న ఆయన.. పాక్ ఉగ్రస్థావరాలపై చేపట్టిన ఆపరేషన్ కీలక పాత్ర పోషించారు. వైమానిక వ్యవహారాల డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ మాట్లాడుతూ.. గతేడాది ఆపరేషన్ ద్వారా వాయుసేన సామర్థ్యాలను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. జమ్మూ కశ్మీర్ పహల్గామ్ ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ దళాలు గతేడాది మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టాయి. పాకిస్థాన్ తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భీకర దాడులు చేసి అక్కడి కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.



# ఎడతెగని తమిళ పంచాయితీ

## విజయ్ ప్రమాణానికి గవర్నర్ మెలిక



తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్భవన్కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్భవన్ తాజాగా ప్రెస్నోట్ విడుదల చేసింది. "ఇవాళ గవర్నర్ ఆర్లేకర్ విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు" అని లోక భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో నిన్న గవర్నర్ తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు (మెజార్టీ మార్క్) సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# ఈడీ దాడుల భయంతో నోట్లకట్టలు విసిరేసిన నిందితులు


పంజాబ్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో.. రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను కిందకు విసిరేశారు. ఆ తర్వాత ఓ వాహనంలో అక్కడికి వచ్చిన డ్రైవర్ ఆ బ్యాగులు తీసుకుని పరారయ్యాడు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశం అయింది. గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్మెంట్ అథారిటీలో భూవినియోగ అనుమతుల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నితిన్ గోహలకు, పంజాబ్ సీఎం భగవంత్ మాన్కు ఓఎస్డీగా ఉన్న రజబీర్ ఘుమాన్తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా ఈ కేసుకు సంబంధించి పంజాబ్, చండీగఢ్లలోని పలువురు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన భవనాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు గురువారం సోదాలు చేశారు. ఈ క్రమంలోనే మొహాలీలోని ఖరార్లో ఉన్న ఓ అపార్ట్మెంట్కు అధికారులు చేరుకోగానే.. తొమ్మిదో అంతస్తు నుంచి రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను ఎవరో కిందకి విసిరేశారు. అదే సమయంలో ఓ వాహనంపై వచ్చిన డ్రైవర్ వాటిని తీసుకొని అక్కడినుంచి పరారయ్యాడు. నోట్ల కట్టలతో ఉన్న బ్యాగు దృశ్యాలను ఎవరో సోషల్ మీడియాలో షేర్ చేయగా.. తాజాగా అది వైరల్ అవుతోంది. అయితే ఈ ఘటనను ఈడీ అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు.



# మదనపల్లెలో విశ్వకవి నోట

# పల్లవించిన జనగణమన

## రవీంద్రుని పుట్టిన రోజు సందర్భంగా సింహావలోకనం



మదనపల్లెకు వచ్చిన ఠాగూర్కు స్వాగతం పలుకుతున్న జేమ్స్ హెచ్ కజిన్స్, మార్గరేట్ కజిన్స్

దేశ వ్యాప్తంగా ప్రతి నోటా వినపడే గీతం జనగణమన.. భారతీయులందరి హృదయాల్లో చిరస్థానం సంపాదించుకున్న ఆ గీత రచయిత విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెతో విడదీయరాని అనుబంధం ఉంది. గురువారం ఆయన జయంతి సందర్భంగా ఆ మహత్తర క్షణాలు మదనపల్లెను మురిపిస్తుంటాయి. నేషనల్ యూనివర్సిటీ ఉప కులపతి హోదాలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1919 ఫిబ్రవరి 24 నుంచి మార్చి 2 తేదీ వరకు దక్షిణ భారతదేశ యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగానే ఆయన స్నేహితుడు సీఎఫ్ ఆండ్రూస్ రవీంద్రనాథ్ ఠాగూర్ బస చేసేందుకు మదనపల్లె సరైన ప్రాంతంగా భావించి మదనపల్లెకు పంపారు. దీంతో ఆయన మదనపల్లెకు ఫిబ్రవరి 25వ తేదీన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైలు బోగీలో సీటీఎం రైల్వేస్టేషన్లో దిగారు. అప్పటి ఉడ్ నేషనల్ కళాశాల (ప్రస్తుత బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల) ప్రిన్సిపల్ జేమ్స్ హెచ్ కజిన్స్, ఆయన సతీమణి మార్గరేట్ కజిన్స్ ఇద్దరు రైల్వేస్టేషన్కు వెళ్లి ఠాగూర్ను సాదరంగా ఆహ్వానించి గుర్రపు బండిలో మదనపల్లెకు తీసుకువచ్చారు. ఆయన బీటీ కళాశాల ఆవరణలోని కుటీరంలో బస చేశారు. ఫిబ్రవరి 26న ప్రతి బుధవారం లాగే కళాశాలలో సింగ్ ఫర్ సాంగ్ కార్యక్రమాన్ని లండన్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రురాలైన మార్గరేట్ కజిన్స్ నిర్వహిస్తుండగా అప్పటికే బెంగాలీలో ఉన్న జనగణమనను రవీంద్రనాథ్ ఠాగూర్ తన సొంత బాణీలో పాడారు. మరుసటి రోజు విద్యార్థులతో పాడించారు. ఫిబ్రవరి 28న జనగణమనను అదే నిడివి, అదే రాగంతో బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి తర్జుమా చేసి మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియాగా ప్రకటించారు. మదనపల్లె పరిసర ప్రాంతాల ప్రకృతికి ముగ్ధుడైన ఆయన మదనపల్లెను దక్షిణాది శాంతినికేతన్గా కొనియాడారు. అలా ఆ విశ్వకవి గీతాంజలి నేటికీ ఇక్కడ పరిమళాలను వెదజల్లుతోంది.

# తెరుచుకోనున్న హర్మూజ్

## అమెరికా -ఇరాన్ మధ్య కుదిరిన డీల్ - నేవల్ ఎస్కార్ట్‌ను నిలిపేసిన ట్రంప్

ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా–ఇరాన్ ఒక ఒప్పందానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ మేరకు సౌదీ అరేబియా ప్రభుత్వానికి చెందిన అల్ అరేబియా మీడియా కథనం వెల్లడించింది. అమెరికా నౌకాదళ దిగ్బంధనం తొలిగే కొద్దీ.. క్రమంగా హర్మూజ్‌ను తెరవాలని ఇరు దేశాలు అంగీకారానికి వచ్చినట్టు పేర్కొంది. రానున్న కొన్ని గంటల్లో జలసంధిలో చిక్కుకున్న నౌకలను విడుదల చేయనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇరాన్‌తో ఒప్పందం కుదురుతుందని, చర్చలు బాగా జరిగాయని, యుద్ధం త్వరగా ముగుస్తుందని ట్రంప్ ఇప్పటికే ఆశాభావం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మొదలైన తర్వాత హర్మూజ్‌లో నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోన్న సంగతి తెలిసిందే.






**నేవల్ ఎస్కార్ట్‌ను నిలిపేసిన ట్రంప్**

హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న నౌకలను సురక్షితంగా తరలించేందుకు చేపట్టిన నావికాదళ ఆపరేషన్‌ను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు సౌదీఅరేబియా ప్రభుత్వం నిరాకరించడంతోనే అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అమెరికా అధికారులను ఉటంకిస్తూ ఈమేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వాటి ప్రకారం.. నౌకలను సురక్షితంగా తరలించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' ప్రకటించడం సౌదీతో సహా గల్ఫ్ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విషయంపై సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను ఒప్పించేందుకు ట్రంప్ విఫలయత్నం చేశారు. యువరాజుతో ఆయన ఫోన్‌లో మాట్లాడినప్పటికీ.. లాభం లేకుండా పోయింది. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకుండా.. పరిణామాలు చాలా వేగంగా మారిపోతున్న నేపథ్యంలో ఈ విషయం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని సౌదీ వర్గాలు తెలిపాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఒప్పందం కుదిర్చేందుకు పాక్ చేస్తున్న దౌత్య ప్రయత్నాలకు మాత్రం పూర్తి మద్దతిస్తున్నట్టు వెల్లడించాయి. కాగా.. ట్రంప్ ప్రణాళిక గురించి తమ మిత్ర దేశాలకు ముందుగానే సమాచారం ఇచ్చినట్టు వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ప్రకటన తర్వాతే ఈ విషయం తమకు తెలిసిందని పశ్చిమాసియా దౌత్యవేత్త వ్యాఖ్యానించారు.

**అమెరికాకు గణనీయమైన నష్టం!**

ఉద్రిక్తతల సమయంలో పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడులు అమెరికాకు గణనీయమైన నష్టాన్ని కలిగించినట్టు తెలుస్తోంది. ఇరాన్ వర్గాలు విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాల ఆధారంగా ఈ విషయం ధ్రువీకరించినట్టు మీడియాలో కథనాలు వస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాల్లో 217 నిర్మాణాలు, 11 పరికరాలు దెబ్బతి న్నాయి. ఇందులో హ్యాంగర్లు, బ్యారక్‌లు, ఇంధన డిపోలు, విమానాలు, కీలకమైన రాడర్ వ్యవస్థలు ఉన్నాయి. ఇరాన్ దాడులు అత్యంత కచ్చితత్వంతో జరిగినట్టు కన్పిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

### చైనా రక్షణ శాఖ

# మాజీ మంత్రులకు మరణ శిక్ష

అవినీతిపై చైనా ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగా ఇద్దరు రక్షణశాఖ మాజీ మంత్రులకు మిలిటరీ కోర్టు మరణశిక్ష విధించింది. అవినీతి వ్యవహారంలో వీ ఫెంగే, లీ షాంగ్ఫుపై ఈమేరకు చర్యలు తీసుకుంది. లంచాలు స్వీకరించిన కేసులో ఫెంగే.. లంచాలు తీసుకోవడంతోపాటు ఇవ్వజూపిన కేసులో షాంగ్ దోషిగా తేలారు. అయితే.. ఈ శిక్ష అమలును కోర్టు రెండేళ్లపాటు నిలిపివేసినట్టు అధికారిక మీడియా వెల్లడించింది. ఫెంగే.. 2018–23 మధ్యకాలంలో చైనా రక్షణశాఖ మంత్రిగా పనిచేశారు. అంతకుముందు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన అత్యంత కీలకమైన 'రాకెట్ ఫోర్స్'కు అధిపతిగా ఉన్నారు. ఆయన అనంతరం రక్షణశాఖ మంత్రిగా లీ షాంగ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి ఆయనను స్వయంగా జిన్ పింగ్ ఎంపిక చేశారు. కానీ, ఏడాది తిరగకముందే తొలగించారు. అనంతరం షాంగ్ కొన్ని నెలలపాటు కనిపించకుండా పోయారు. 2024లోనే అధికార కమ్యూనిస్టు పార్టీ నుంచి ఈ ఇద్దరినీ బహిష్కరించారు. చైనా అధ్యక్షుడిగా జిన్ పింగ్ అధికారంలోకి వచ్చిన అనంతరం పాలక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా.. భారీ అవినీతి నిరోధక ఉద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు లక్షలాది అధికారులపై చర్యలు తీసుకుంది. ఇందులో ఉన్నతస్థాయి సైనిక అధికారులు కూడా ఉన్నారు.



### పెషావర్‌లోని కాన్సులేట్‌ను

## మూసివేయనున్న అమెరికా

పాకిస్థాన్‌లోని పెషావర్‌లోవున్న కాన్సులేట్‌ను దశలవారీగా మూసివేయనున్నట్టు అమెరికా ప్రకటించింది. తమ దౌత్య సిబ్బంది భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. “పెషావర్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్‌ను దశలవారీగా మూసివేస్తున్నాం. ఖైబర్ పుంఖ్వాతో దౌత్య సంబంధాల బాధ్యతను ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయానికి బదిలీ చేస్తారు” అని మంగళవారం అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

## అమెరికాలో ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ సెంటర్

**- డీప్‌టెక్ స్టార్టప్లకు గ్లోబల్ వేదిక**

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) మద్రాస్.. అమెరికాలోని కాలిఫోర్నియాలో తొలి గ్లోబల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా భారత డీప్‌టెక్ స్టార్టప్‌కు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు విస్తరించనున్నాయి. పరిశోధన, పెట్టుబడులు, భాగస్వామ్యాల ద్వారా స్టార్టప్ల అభివృద్ధికి ఇది కీలకంగా మారనుంది. ఈ కేంద్రం ద్వారా భారత్–అమెరికా టెక్నాలజీ సహకారం మరింత బలోపేతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా తూర్పుతీరంలో మరో కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఐఐటీ మద్రాస్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ తిరుమలై మాధవనారాయణ్ తెలిపారు.

### ఒహియో గవర్నర్ ప్రైమరీ ఎన్నికల్లో

## వివేక్ రామస్వామి విజయం



పారిశ్రామికవేత్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ఇండో అమెరికన్ వివేక్ రామస్వామి మంగళవారం ఒహియో రిపబ్లికన్ గవర్నర్ ప్రైమరీ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయాన్ని సాధించారు. ఒకప్పుడు ఆయన అమెరికా అధ్యక్ష స్థానానికి రిపబ్లికన్ అభ్యర్థిగా పోటీపడతారని అందరూ భావించారు. కాగా ప్రైమరీ ఎన్నికల్లో విజయం సాధించిన రామస్వామి నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో కోవిడ్ సమయంలో తన వైద్య సేవలతో ప్రముఖ నేతగా గుర్తింపు పొందిన డెమోక్రాటిక్ అభ్యర్థి అమీఆక్టన్‌పై సులభంగా విజయం సాధిస్తారని అంచనాలు ఉన్నాయి.

# బెంబేలెత్తిస్తోన్న హంటర్

**విహార నౌకలో క్వారంటైన్‌లో యాత్రికులు**



అంటార్కిటికా ఖండం, అట్లాంటిక్ మహా సముద్రంలోని మారుమూల దీవులను సందర్శించడానికి 'ఎంవీ హోండియస్' క్రూయిజ్ నౌకలో బయల్దేరిన పర్యాటకులను 'హంటర్ వైరస్' బెంబేలెత్తిస్తోంది. నౌకలో 88మంది పర్యాటకులు, 55మంది సిబ్బంది ఉన్నారు. 22 దేశాలకు చెందిన వీరంతా గత నెల 1న దక్షిణ అమెరికాలోని అర్జెంటీనా నుంచి బయల్దేరారు. హంటర్ వైరస్ సోకడంతో ఇప్పటికే ముగ్గురు మరణించారు. మరి కొంతమందికి ఈ వైరస్ సోకిందని అనుమానిస్తున్నారు. ప్రస్తుతం అట్లాంటిక్ మహా సముద్రంలో ప్రయాణిస్తున్న ఈ నౌకలోని వారంతా క్వారంటైన్‌లో ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా రంగంలోకి దిగింది. నౌకలోనే పరీక్షలు నిర్వహిస్తోంది. హంటర్ వైరస్ సోకిందన్న అనుమానంతో బుధవారం ముగ్గురు రోగులను అధికారులు నెదర్లాండ్స్‌కు తరలించారు. ఈ వైరస్‌కు వ్యాక్సిన్లు, మందులు లేవు. త్వరగా గుర్తించకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ.

### ప్రపంచ మీడియా దిగ్గజం..

# టెడ్ టర్నర్ కన్నుమూత

ప్రపంచ ప్రసిద్ధ మీడియా సంస్థ కేబుల్ న్యూస్ నెట్వర్క్ వ్యవస్థాపకుడు టెడ్ టర్నర్ (87) బుధవారం మృతి చెందారని టర్నర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రకటించింది. 1970లో ఆయన చిన్న టెలివిజన్ ఛానల్ కొనుగోలు చేసి దాన్ని తొలి ఉపగ్రహాధారిత సూపర్ స్టేషన్‌గా తీర్చిదిద్దారు. తర్వాత ప్రపంచంలో తొలి 24 గంటల వార్తా ఛానల్ అయిన సీఎన్ఎన్ స్థాపించారు. అనేక క్రీడా జట్లకు యజమాని, యాట్ పడవ పందేల ఛాంపియన్ కూడా. ఆయన ప్రసిద్ధ హాలీవుడ్ నటి జేన్ ఫోండాను 1991లో వివాహం చేసుకున్నారు. పదేళ్ల తిరగకుండానే వారిద్దరూ విడిపోయారు. ఆయన జీవితాంతం అణ్వాయుధ వ్యతిరేక కార్యకర్తగా ఉన్నారు. తాను ల్యూయీ బాడీ డిమెన్షియా అనే మెదడు సంబంధ వ్యాధితో బాధపడుతున్నట్టు 2018లో టర్నర్ ప్రకటించారు.

# బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటన



భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగే ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ-2027కు సంబంధించిన షెడ్యూల్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఐదు మ్యాచ్‌ల ఈ టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా భారత్‌లో పర్యటించనుంది. వచ్చే ఏడాది జనవరి 21న తొలి టెస్ట్ నాగ్‌పూర్ వేదికగా జరుగనుంది. అనంతరం రెండో టెస్టు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నై వేదికగా జరగనుంది. ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు గువహటి వేదికగా మూడో టెస్ట్.. ఫిబ్రవరి 19 నుంచి రాంచీ వేదికగా నాలుగో టెస్ట్ జరగనుంది. ఇక ఐదో టెస్ట్ ఫిబ్రవరి 27 నుంచి అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. కాగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2027 తేదీల ప్రకటనతో పాటు భారత పర్యటనలోని మరిన్ని సిరీస్‌ల వివరాలను కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. బీజీటీ 2027కు ముందు ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత-ఏ జట్టుతో మల్టీ ఫార్మాట్ సిరీస్ ఆడనుంది. భారత అండర్-19 జట్టు స్వదేశంలో ఆస్ట్రేలియా జట్టుతో మూడు వన్డేలు, రెండు మల్టీ డే(నాలుగు రోజులు) మ్యాచ్‌లు కూడా ఆడనుంది.

**ఆస్ట్రేలియా-ఏతో సిరీస్**

**సెప్టెంబర్ 22- ఫస్ట్ ఫోర్ డే మ్యాచ్ (పుదుచ్చేరి)**
**సెప్టెంబర్ 29- సెకండ్ ఫోర్ డే మ్యాచ్ (పుదుచ్చేరి)**
**అక్టోబర్ 6- తొలి వన్డే (పుదుచ్చేరి)**
**అక్టోబర్ 9- రెండో వన్డే (పుదుచ్చేరి)**
**అక్టోబర్ 11- మూడో వన్డే (పుదుచ్చేరి)**

**ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో మ్యాచ్‌లు**

**సెప్టెంబర్ 18- తొలి వన్డే (రాజ్‌కోట్)**
**సెప్టెంబర్ 21- రెండో వన్డే (రాజ్‌కోట్)**
**సెప్టెంబర్ 23- మూడో వన్డే (రాజ్‌కోట్)**
**సెప్టెంబర్ 27- ఫస్ట్ ఫోర్ డే మ్యాచ్ (రాజ్‌కోట్)**
**అక్టోబర్ 5- సెకండ్ ఫోర్ డే మ్యాచ్ (అహ్మదాబాద్)**

## డిప్రెషన్‌లో మాజీ క్రికెటర్ అంకోలా

టీమిండియా మాజీ క్రికెటర్, ఫాస్ట్ బౌలర్ సలీల్ అంకోలా తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడుతున్నాడు. పూణే సమీపంలోని ఒక పునరావాస కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు అతడి భార్య రియా అంకోలా తెలిపింది. తన తల్లి మరణించినప్పటి నుంచి సలీల్ చాలా కలత చెందాడని, ఆమె లేని లోటును జీర్ణించుకోలేక ఇబ్బంది పడుతున్నాడని రియా అంకోలా వెల్లడించింది. 2024 అక్టోబర్‌లో సలీల్ తల్లి మాలా అశోక్ అంకోలా(77) అనుమానా స్పద స్థితిలో కన్నుమూశారు. పుణెలోని తన ఫ్లాట్‌లో గొంతు కోసి ఉన్న స్థితిలో శవమై కనిపించారు. ఓ జాతీయ మీడియాతో సలీల్ భార్య రియా మాట్లాడుతూ సలీల్ డిప్రెషన్‌తో బాధపడుతున్నాడు. అందుకే రెండు వారాల క్రితం పూణే సమీపంలోని ఒక మానసిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో చేరాడు. అక్టోబర్ 2024లో తన తల్లిని కోల్పోయినప్పటి నుంచి సలీల్ మానసింగా చాలా కుంగి పోయాడు. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. అందుకే, ఇటీవల అతను తరచుగా



అనారోగ్యానికి గురవుతుండటంతో ప్రశాంతమైన వాతావరణంలో చికిత్స తీసుకోవాలని నిర్ణయించు కున్నాడు' అని రియా తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం కూడా సలీల్ మద్యపాన వ్యసనం కారణంగా పునరావాసం కేంద్రానికి వెళ్లాడు. సలీల్ అంకోలా అంతర్జాతీయ క్రికెట్‌లో 1989-1997 మధ్య భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒక టెస్టు, 20 వన్డేలు ఆడాడు. 1989 నవంబర్‌లో పాకిస్థాన్‌పై సచిన్ టెండూల్కర్‌తో కలిసి అంతర్జాతీయ అరంగేట్రం చేశారు . ఆ మ్యాచ్‌లో ఆయన రెండు వికెట్లు పడగొట్టారు. జాతీయ స్థాయిలో ఆయన ముంబై, మహారాష్ట్ర తరపున 54 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడి, 181 వికెట్లు పడగొట్టారు. ఈ ఫాస్ట్‌బౌలర్ పలు హిందీ సినిమాలతో పాటు టీవీ షోలలో కూడా నటించాడు.

### పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లపై నిషేధం



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక క్రీడల ఈవెంట్లపై గతేడాది విధించిన నిషేధం కొనసాగుతుందని క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, బహుళక్రీడల పోటీల విషయంలో అభ్యంతరాలు లేవని చెప్పింది. ఈ మేరకు జాతీయ క్రీడా సంఘాలు, భారత్ ఒలింపిక్ సంఘం (ఐవోఏ), సాయ్‌కు మంత్రిత్వ శాఖ సర్క్యులర్ పంపింది. మల్టీ స్పోర్ట్స్ ఈవెంట్ల విషయంలో ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉంటామని పేర్కొంది. పహిల్గాం ఉగ్రదాడుల తర్వాత యూఏఈలో జరిగిన ఆసియా కప్‌లో భారత క్రికెట్ జట్టు పాల్గొనడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పాక్‌తో ఆడే విషయంలో ప్రభుత్వ విధానంపై మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది.

### ఆర్చరీ క్వార్టర్స్‌లో సురేఖ జట్టు అవుట్



షాంఘై: ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-2లో జ్యోతి సురేఖ నేతృత్వంలోని కాంపౌండ్ మహిళల జట్టు ఘోరంగా విఫలమైం ది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జ్యోతి సురేఖ, ప్రగతి, అదితి స్వామిలతో కూడిన భారత్ 227-233తో టర్కీ చేతిలో ఓడి.. పతకం లేకుండా టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, పురుషుల కాంపౌండ్ జట్టు కాంస్య పతక పోరులో చైనా చేతిలో పరాజయం పాలైంది. కాగా ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, యశ్‌దీప్‌లతో కూడిన పురుషుల జట్టు రికర్వ్ టీమ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఇక, మహిళల విభాగంలో అంకిత భకత్, కుంకుం మొహోద్, దీపిక కుమారితో కూడిన భారత జట్టు నాలుగో ర్యాంక్ దక్కించుకొంది. మిక్స్‌డ్ విభాగంలో అంకిత, ధీరజ్ ద్వయం ఆరో ర్యాంక్‌లో నిలిచింది.

### కోచ్‌కు అరుదైన బహుమతి



ముంబై: జెమీమా రోడ్రిగ్స్ అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదగడంలో కోచ్ ప్రశాంత్ శెట్టిది కీలక పాత్ర. జెమీమాకి తొమ్మిది సంవత్సరాల వయస్సు నుంచి అతడు శిక్షణ ఇస్తున్నాడు. అలాంటి కోచ్‌కు జెమీమా ఊహించని బహుమతి అందించింది. ప్రశాంత్‌కు ఎస్‌యూవీని ఆమె అందజేసింది. పృథ్వీ షా, ఆయుష్ మాత్రేకు కూడా శెట్టి కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

## టాప్ లేపిన సన్‌రైజర్స్

**- క్లాసెన్, ఇషాన్ హాఫ్ సెంచరీలు**
**- పేలవ ఫీల్డింగ్‌తో పంజాబ్ కుదేలు**
**- కూపర్ శతకం వృథా**



హైదరాబాద్: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. టాప్‌నకు దూసుకెళ్లింది. క్లాసెన్ (43 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69), ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55) అర్ధ శతకాలతోపాటు బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో ఐపీఎల్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మొత్తం 14 పాయింట్లు సాధించిన సన్‌రైజర్స్ టాప్ లేపగా.. వరుసగా మూడో ఓటమితో పంజాబ్ రెండో స్థానానికి జారింది. తొలుత సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 235/4 స్కోరు చేసింది. నితీశ్ కుమార్ (29 నాటౌట్) రాణించాడు. అర్ష్‌దీప్, చాహల్, ఫెర్గూసన్ తలో వికెట్ దక్కించుకొన్నారు. ఛేదనలో పంజాబ్ ఓవర్లన్నీ ఆడి 202/7 స్కోరు మాత్రమే చేసింది. కూపర్ కనోలీ (107 నాటౌట్) శతకం సాధించాడు. కమిన్స్, శివాంగ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. కమిన్స్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### కీలక పదవికి బీసీసీఐ కార్యదర్శి రాజీనామా



భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి దేవజిత్ సైకియా సంచలన నిర్ణయం తీసుకున్నారు. అస్సాం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఎక్స్ వేదిక గా ఆయన ప్రకటించారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వంలో దాదాపు ఐదేళ్ల పాటు అడ్వకేట్ జనరల్‌గా సైకియా సేవలందించారు. రాజ్యాంగ సంప్రదాయాలను గౌరవి స్తూ అస్సాం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ పదవి నుంచి వైదొలుగు తున్నట్లు దేవజిత్ సైకియా తెలిపారు. ఇటీవలే ప్రభుత్వ పదవీ కాలం ముగి యడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల క్రితం అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ.. తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. క్రికెట్‌తో పాటు న్యాయరంగంలోనూ సైకియా పేరు సంపాదించారు. దేవాజిత్ సైకియా అస్సాంలోని గువహటిలో జన్మించారు. రాష్ట్రం తరపున వికెట్ కీపర్, మిడిల్-ఆర్డర్ బ్యాటర్‌గా రంజీ ట్రోఫీ ఆడాడు. అతను 1991లో ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసి నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. అనంతరం న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టి గువహటి హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2021లో అస్సారం రాష్ట్రంలో అడ్వకేట్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన అత్యంత పిన్న వయస్కుడి(52 ఏళ్ల)గా సైకియా రికార్డు క్రియేట్ చేశారు. అస్సాం క్రికెట్ అసోసియేషన్‌లో వివిధ హోదాల్లో పని చేసి.. 2022లో బీసీసీఐ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. అనంతరం జై షా ఐసీసీ చైర్మన్‌గా వెళ్లడంతో బీసీసీఐ కార్యదర్శి బాధ్యతలు సైకియా చేపట్టారు.

### విమానంలో ఈ-సిగరెట్ తాగుతూ కెమెరాకు చిక్కిన చాహల్!



ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో వేపింగ్ (ఈ-సిగరెట్) చేస్తూ కెమెరాలకు చిక్కిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన బీసీసీఐ నిబంధన లను ఉల్లంఘించినందుకు అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటా యించింది. తాజాగా పంజాబ్ ప్లేయర్ యజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కెమెరాకు చిక్కాడు. అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్‌కు పంజాబ్ కింగ్స్ జట్టుతో ప్రయాణిస్తున్నప్పుడు చాహల్ వేప్ వాడుతున్నాడని కొందరు నెటిజన్లు ఆరోపించారు. అంతేకాక అర్ష్‌దీప్ సింగ్ సోషల్ మీడియా అకౌంట్ నుంచి స్క్రీన్‌షాట్‌లు, క్లిప్‌లను కూడా నెట్టింట షేర్ చేశారు. చాహల్ వేపింగ్ చేస్తున్న భాగాన్ని ఎడిట్ చేసి.. వీడియోను కుదించారని కొందరు నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఈ క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ కావడమే కాకుండా క్రికెట్‌లో పెద్ద చర్చకు దారితీశాయి. ఈ ఆరోపణలపై చాహల్ నుంచి కానీ, పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ నుంచి గానీ ఎటువంటి ప్రకటన రాలేదు.

